# గుంటూరు భిన్నమైన, అబద్ధ బోధకుడు జి.జి. పురుషోత్తం యొక్క వర్తమాన వ్యతిరేక సిద్ధాంతాలకు E.O.D.H సమాధానం-1

## జి.జి. పురుషోత్తం యొక్క Circular No.8, 9 Aug-Sep - 2013 కు - E.O.D.H యొక్క ప్రతిస్పందన

ప్రియమైన పాస్టర్ పురుషోత్తం గారికి, నేను ఇప్పుడు మీ యొక్క ప్రచురణను అనగా మీరు నాకును మరియు పాస్టర్ జాషువా ఎబినేజర్‌నకునూ వ్యతిరేకంగా వ్రాసిన వాటికి సమాధానం ఇస్తున్నాను. నేను ఈ లేఖను మీకు ఎందుకు వ్రాస్తున్నాను అనగా నిన్ను గౌరవించి మరియు సమస్త వర్తమాన సేవకుల పక్షముగా, ఆంధ్ర రాష్ట్రమంతా నా యొక్క ప్రచురణలు అయినటువంటి E.O.D.H పుస్తకాలను చదువుతున్న వాళ్లందరి కోసం వ్రాస్తున్నాను. నేను మీకు చెప్పుచున్న మొట్టమొదటి విషయము ఏమనగా, మేము పరిశుద్ధ గ్రంథముయొక్క లేఖనములన్నియూ మరియు మలాకీ 4:5-6 యొక్క (ఏలియా యొక్క) వర్తమానమును నమ్ముచున్నాము. మరియు వర్తమానమునకు వ్యతిరేకముగా చేయు ప్రతీ వంకరలను ఖండిస్తున్నాము. అందుచేత జాక్సన్ పెద్దగారి యొక్క బోధనలు లేఖనాల వెలుగులో తప్పు అని బయలుపరచబడినవి మరియు **అవి సహో॥ బ్రాన్‌హాం గారి వర్తమానము ద్వారా కూడా తప్పు అని నిరూపించబడినవి.**

మీరు ఒక విషయం తెలుసుకొనండి అదేమనగా జాక్సన్ పెద్దగారి యొక్క ప్రతినిధులు అనగా ప్రపంచ వ్యాప్తంగానున్న <u>అనేకమంది వర్తమాన సేవకులు కూడా జాక్సన్‌ని వధువు కొరకు ఒక ముఖ్య అపొస్తలునిగా అంగీకరించటంలేదు</u>. అయితే ఇటువంటి వ్యతిరేక యుద్ధాలను అనేకమైన వాటిని నీవు ఎదుర్కొనే యుంటావని నేను ఊహిస్తున్నాను అనగా ఆయన యొక్క బోధనలకు వ్యతిరేకముగా నీతోను మరియు నీలాంటి ప్రతినిధులతోను చాలామంది ఇదివరకే అనేక యుద్ధాలు చేసియుండవచ్చు.

మేము జాక్సన్ గారి యొక్క సిద్ధాంతాలను ఇదివరకే తప్పు అని బయలుపరిచిన వాటికి నీవు ఇచ్చిన సమాధానాలలో నేను గమనించినదేమనగా నీవు చాలా ప్రాముఖ్యమైన విషయాలను Quote చెయ్యలేదు. మరియు నీవు దేవుని యొక్క వాక్యము నుండి గానీ లేక కాలవర్తమానమునుండి గానీ నిరూపించలేకపోయావు. అయితే విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారి యొక్క **కొన్ని మాటలను మాత్రము నీవు తీసుకొని వాటిని తప్పుడు స్థానంలో పెట్టి, తప్పుడు భావంతో అనువదించావు.** జాక్సన్ పెద్దగారి యొక్క ఈ సిద్ధాంతాన్ని కొంతమంది ఆయన యొక్క ఏజెంట్స్ కూడా అంగీకరించటం లేదు అని నీవు మొట్టమొదటగా తెలుసుకోవాలి. నీ పత్రికల యొక్క అన్ని వ్రాతలలో నేను గమనించిన మరోవిషయమేమనగా జాక్సన్ గారే అపొస్తలుడు కావున ఆయనను అంగీకరించండి అంటూ, ఇదే సత్యం అంటూ పదే, పదే చెప్పుచూ చెప్పుచూ ఉన్నావు. అయితే నీవు ఇలాగాక దీనిని దైవసంబంధమైన ప్రత్యక్షతకు విడిచిపెట్టవలసియున్నది. ఎందుకనగా ఒకవేళ అది సత్యమైతే దేవుడే దానిని ప్రజలకు బయలుపరుస్తాడు.

జాక్సన్ పెద్దగారు పరిశుద్ధ గ్రంథములో ఒక ప్రత్యేకమైన కార్యాలయమును కలిగి ఉన్నట్లుగా వాక్యమునుండి నీవు చూపించలేకపోయావు. ఎందుకనగా కార్యాలయాలు (Offices) అనేవి ఛాయలు, మాదిరులను బట్టి స్థాపించబడవు గానీ ఆ కార్యాలయమునకు లేఖనములలో నుండి ఒక గొప్ప ఆధారము కావలసియున్నది. ఉదాహరణకు బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి మలాకీ మూడవ అధ్యాయము చెప్పుచున్నది మరియు మలాకీ నాలుగవ అధ్యాయములో కూడా ఉన్నది. వర్తమాన సేవకులుగా మరియు విశ్వాసులుగా మనందరము ఏ యొక్క సరైన లేఖన ఋజువులు లేకుండా ఒక సంఘకాల వర్తమానికుని చేర్చుకోవలసిన బాధ్యత లేదు.

నేను జాక్సన్ పెద్దగారి మీద చాలా దయ కలిగియున్నాను ఎందుచేతననగా ఆయన బోధనలను గూర్చి నేను

వ్యతిరేకించి వ్రాసిన ఉపదేశములను చదవకుండానే ఆయన మరణించాడని నేను భావిస్తున్నాను. నేను నా హృదయములో భావిస్తున్నదేమనగా ఆయన గారు నా యొక్క E.O.D.H పుస్తకాన్ని చదివినచో మారుమనస్సు పొందియుండేవారు. కావున నేను ఆయనను ప్రభువుకే అప్పగించాను ఎందుచేతననగా ఆయనకు తెలిసిన దానికన్నా మరి ఎక్కువగా ఆయనకు తెలియదు మరియు మరి ఎక్కువ దానిని ఎవరూ ఆయనకి చెప్పే అవకాశమూ రాలేదు అంతేగాక నేను బయలుపరిచిన బయలుపాటులను అతనికి చదివే అవకాశం రాలేదు కావున అతడు దీనిముందు నిస్సహాయుడు మరియు అతడు నా పుస్తకాలను చదివి ఉన్నచో నన్ను గౌరవిస్తూ నాకు మంచిగా ప్రతిస్పందించియుండేవాడు **అంతేగానీ నీలా బుద్ధిహీనముగా జాక్సన్ గారు ప్రతిస్పందించి యుండేవాడు కాదు!**

కావున నేను నమ్ముచున్నదేమనగా నా పుస్తకాలకు అతను ఇచ్చే ప్రతిస్పందన చాలా గౌరవముగా, మర్యాదగా ఉండేదని. ఆయన యొక్క సమాధానము నీకులా అనగా వాక్యము లేకుండగా, శూన్యముగా మరియు ప్రవక్త యొక్క మాటలను తప్పుగా ఎత్తిచూపి ఉండేవాడు కాదేమో. జాక్సన్ యొక్క సిద్ధాంతాలను తప్పుగా బయలుపరుస్తున్న వారికి నీవు ఇచ్చే సమాధానం మరియు నీ యొక్క ప్రవర్తనా నియమావళి చూస్తే ఒక క్రొత్తగా చేరిన విశ్వాసి కూడా నీకన్నా ఎంతో నయం అని అనిపిస్తున్నది. నేను నీ పట్ల చాలా దయ చూపిస్తున్నాను. మరియు **జాక్సన్ గారి యొక్క భిన్నమైన, తప్పుడు, అబద్ధ బోధనలు క్రింద ఉన్న నీలాంటి సేవకులు మరియు విశ్వాసులపై జాలి చూపిస్తున్నాను.** నీకు ప్రవక్త వర్తమానము ఏమీ తెలియదని నాకు అర్ధమయినది మరియు నీవు కేవలం దెయ్యపు భ్రమలో ఉన్నావు.

**దేవుడు నిన్ను క్షమించును గాక** మరియు నీకు వర్తమానము యొక్క వాక్య ప్రత్యక్షతను అనుగ్రహించును గాక. ఇప్పుడు నేను నిన్ను మరియు జాక్సన్ గారిని గౌరవిస్తూ నీ యొక్క వాదనకు మరియు సవాలుకు సమాధానాలు చెప్పుచున్నాను మరియు నా ప్రతిస్పందన యొక్క ముఖ్య ఉద్దేశమేమనగా నీవు జాక్సన్ పెద్దగారి యొక్క తప్పుడు సిద్ధాంతముల ద్వారా మోసగించబడియున్నావని విశ్వాసులందరు తెలుసుకొనుటకు నేను సమాధానమిస్తున్నాను. నీకు ధన్యవాదములు. **ఇట్లు: పాస్టర్: డాల్టన్ బ్రూన్.**

## జి.జి. పురుషోత్తం గారి Circuler No:11, August& September 2013 పత్రిక కొరకు E.O.D.H యొక్క ప్రతిస్పందన (సమాధానం)

**1) జి.జి. పురుషోత్తం గారి మాట:** ప్రియ సోదరుడు, జాషువా ఎబినేజర్ గారికి జి.జి. పురుషోత్తం వ్రాయుట. ప్రియ సోదరుడా! నీవు తెలుగులో అనువాదం చేసిన, అబద్ధపు అపొస్తలుడు కొనసాగింపు వర్తమానికుడైన జూనియర్ జాక్సన్ యొక్క అబద్ధ బోధనలను గూర్చి మోసపోకుడి అను పత్రిక నాకు 1/8/2013న అందినది. డాల్టన్ బ్రూన్ (Devilton Brute) రచించిన దానిని అతని ఏజెంట్‌వయిన నీవు దానిని తెలుగులోకి అనువాదం చేసి, జూనియర్ జాక్సన్ గారిని, ఆయన సత్యబోధను పెడత్రోవ పట్టించడానికి ప్రయత్నములో భాగమే ఈ అబద్ధ పత్రిక అని గ్రహించితిని.

✶ **E.O.D.H జవాబు: మిస్టర్: పురుషోత్తం గారికి,** నేను చెప్పుచున్నదేమనగా జాక్సన్ పెద్దగారికి వ్యతిరేకముగా వ్రాసిన నా బయలుపాటు బోధనలను **పాస్టర్ జాషువా ఎబినేజర్** తర్జుమా చేయటం మంచి విషయం. ఎందుకనగా అతడు సత్యము కొరకు వాటిని అనువదించాడు. నీవు మాట్లాడుచున్నది ఎలా ఉన్నదనగా సత్యము కొరకు పిలువబడి దేవుని ప్రజలను విడిపించుటకు పూనుకొన్న ఒక పాస్టర్ గారిని అలా చేయవద్దు అని బలవంతము చేస్తున్నావు మరియు వర్తమానము యొక్క అనేకమంది సేవకులు అనగా ఎవరైతే అట్టి భిన్నమైన బోధనలకు వ్యతిరేకముగా ఉన్నారో వారందరినీ బలవంతము చేసి వారిమీద ఒత్తిడి తీసుకొస్తున్నట్లుగా ఉంది. అయితే పాస్టర్ గారూ, చూడండి ఈ మా పుస్తకములు వ్రాయుటకు గల ముఖ్య ఉద్దేశమేమనగా లేఖనములకు మరియు వర్తమానమునకు విరుద్ధముగా వ్రాయబడిన జాక్సన్ గారి తప్పుడు సిద్ధాంతములను వెంబడిస్తున్న **అనేకమంది ప్రజలకు ఆత్మీయముగా సహాయము చేయుటకొరకు మాత్రమే వ్రాస్తున్నాము.**

**2) జి.జి. పురు॥ మాట:** నీవు అనువదించిన Devilton Brute రచించిన E.O.D.H అనగా End Time Devil Heresies గా నున్నది. జిత్తులమారియైన సాతాను డాల్టన్ బ్రూన్‌ను తన ఏజెంట్‌గా ఎన్నుకొని జాక్సన్ గారిపైన, ఆయన కొనసాగింపు బోధపైన పోరాడువానిగా నియమించుకున్నాడు అని నీవు తప్పక గ్రహించాలి.

★ **E.O.D.H జవాబు:** ఇతరులు నిన్ను మెచ్చుకుంటారు అనే గొప్ప కొరకు నన్ను ఎగతాళిగా దెయ్యపు నామముతో పిలవటం అనేది మరియు నా యొక్క ప్రచురణలను దెయ్యపు సిద్ధాంతాలుగా పిలువటం అనేది స్పష్టముగా చూపిస్తున్నదేమనగా నీలోనున్నటువంటి ద్వేషపూరితమైన, గర్విష్టి, డంబపు ప్రవర్తన మరియు **నిన్ను నియంత్రణ చేస్తున్నది నీలోనున్న కోపమే గానీ దేవుని వాక్యము గానీ వర్తమానము గానీ కాదు మరియు నీవు మాట్లాడే విధానము చూస్తూ ఉంటే నీలోపల క్రీస్తు ఆత్మ లేని ఒక ఖాళీ ప్రసంగీకుడవని అర్థమవుతున్నది.**

**3) జి.జి. పురు॥ మాట:** సోదరుడా, జాషువా ఎబినేజర్, నీవు దయచేసి అబద్ధీకుడైన Deviltion Brute గారి యొక్క తప్పుడు పుస్తకములను తర్జుమా చేసి... డాల్టన్ బ్రూస్‌ని అడ్డం పెట్టుకొని నిన్ను నీవు గొప్ప చేసుకొనుటకు ప్రయత్నించవద్దు... బ్రాన్‌హాం గారి బోధను మొట్టమొదటగా గ్రహించు.

★ **E.O.D.H జవాబు:** మరలా ఇచ్చట నేను చూస్తున్నదేమనగా నీవు నా యొక్క బయలుపాటు పుస్తకాలను తెలుగులోనికి తర్జుమా చేయవద్దు అని పాస్టర్ ఎబినేజర్‌ను హెచ్చరించటంలో ఉద్దేశమేమనగా **నీవు నా యొక్క పుస్తకాలకు భయపడుచున్నావు** అంతేగాక వాక్యము ద్వారా మరియు వర్తమానము ద్వారా నన్ను ఓడించుటకు బదులుగా పాస్టర్ జాషువా ఎబినేజర్‌ని నా పుస్తకాలు తర్జుమా చేసి ప్రచురించవద్దని అతనితో అరుస్తూ గొడవ పెట్టుకుంటున్నావు. **సత్యాన్ని కలిగిన ఒక వ్యక్తి సత్యం కొరకు పోరాడే నిజమైన పోరాట విధానము ఇదికాదు.** యూదా దేవుని యొక్క సేవకుడిగా ఉండి కోపము, ఉద్రేకము మరియు ఎటువంటి డంబము లేకుండగానే విశ్వాసము కొరకు, సత్యము కొరకు పోరాటము చేసి ఇతరులకు ఒక మాదిరిని స్థాపించాడు. **కావున పురుషోత్తం గారు, మీకు ప్రభువు చేత శుద్ధీకరణ అవసరం. కొన్ని దినాలు ప్రార్థనలోను మరియు ఉపవాసంలోను గడపండి.** నేను కూడా మీ కొరకు ప్రార్థన చేస్తాను మరియు మీ క్రిందనున్న విశ్వాసులందరి కొరకు ప్రార్థన చేస్తాను ఎందుచేతననగా వారి యొక్క పాస్టర్ గారి మీదనున్న అటువంటి ఆత్మను వారు పొందుకోకూడదని.

**5) జి.జి. పురు॥ మాట:** బ్రాన్‌హాం గారు జూనియర్ జాక్సన్ గూర్చి అయ్యలారా, ఇదేనా ఆ సమయం, దానినెరుగదు మరియు ఏడు ముద్రల గ్రంథం, ఏడవ ముద్ర 311, 318, 404 పేరాలలో చెప్పియున్నాడు చూడు.

★ **E.O.D.H జవాబు:** అవును, ప్రవక్త బ్రాన్‌హాం గారు జాక్సన్ గారు ఒక కలలు కనువాడు అని పేర్కొన్నాడు. అది నిజమే. **అయితే జాక్సన్ అపొస్తలుడు అని దేవుని ప్రవక్త ఎక్కడనూ చెప్పలేదు.** కావున చూడండి పురుషోత్తం గారు, మీరు ప్రవక్త బ్రాన్‌హాం గారి యొక్క మాటలను వంకరచేస్తూ తప్పుగా వక్రీకరిస్తున్నారు.

**6) జి.జి. పురు॥ మాట:** ఏడవ ముద్ర 404 పేరాలో--- ఇప్పుడు మూడవది పడమటి నుండి గొప్ప కదలికతో భయంకరమగు వేగముతో దూసుకొంటూ వచ్చి, మరియు అవి నన్ను పైకి తీసుకొనిపోయినవి. అదియే నేను ఈ ఏడు ముద్రల మర్మములతో మరలా తూర్పుకు వచ్చిన కార్యముగానున్నది. జూనియర్ జాక్సన్ కలలో చెప్పిన విధముగా, అక్కడ జరిగిన దానిని అతని (జాక్సన్) కొరకై అనువదించుటకై ప్రభువు నాకు అనుమతించెను. ఆ పిరమిడ్ యొక్క లోపల, దానిపై ఏమీ వ్రాయబడని ఒక తెల్లని బండయుండెను. మరి ఆకారణము వలననే నేను ఈ దూతల వర్తమానముతో దానిని సంబంధపరచుటకు గాను పడమటికి వెళ్లవలసియుండెను. మరియు అటుతరువాత ఇక్కడికి తిరిగివచ్చి దానిని సంఘమునకు బయలు పరచవలసియుండెను. గుర్తించుకొనండి. "తరువాత జరుగవలసిన కార్యములు ఇక్కడ సంఘములో జరుగును" అని నేను చెప్పాను: ఇది ఖచ్చితముగా నున్నది.

★ **E.O.D.H జవాబు:** మీరు నా బయలుపాటు బోధనలకు వ్యతిరేకముగా సరియైన సమాధానము ఇవ్వలేక సహో॥ బ్రాన్‌హాం గారు చెప్పిన ఒక కొటేషన్ చూపించారు అయితే మీరు పైన చూపించిన ఈ కొటేషన్ అనేది జూనియర్ జాక్సన్ అపొస్తలుడు లేక వర్తమానికుడు అని ఏ విధముగాను చూపించుట లేదు.

**7) జి.జి. పురు॥ మాట:** జాషువా ఎబినేజర్, జాగ్రత్తగా ఈ 404వ పేరాను గమనించుము. ఈ పేరాలో - జూనియర్ జాక్సన్ కలలో చెప్పిన విధముగా, అక్కడ జరిగిన దానిని అతని కొరకై (అనగా జూనియర్ జాక్సన్ కొరకై) అనువదించుటకై ప్రభువు నాకు (బ్రాన్‌హాంకు) అనుమతించెను అని బ్రాన్‌హాం గారే చెప్పెననుటకు ఇంతకంటే ఋజువు కావాలా? సోదరుడా, జాషువా ఎబినేజర్, ఎంతోమంది గొప్ప బోధకులుండగా జూనియర్ జాక్సన్‌గారికే ఆ బండలో ఉన్న

ప్రత్యక్షతను ఎందుకు ప్రభువు చెప్పమన్నాడో చెప్పగలవా? జాషువా ఎబినేజర్?

★ **<u>E.O.D.H జవాబు:</u>** నీవు పాస్టర్ జాషువా ఎబినేజర్‌ను మోసగించుటకు ప్రయత్నించుచున్నావు మరియు నీ యొక్క తప్పును నమ్మమని మరి ఎక్కువ ఒత్తిడి తెస్తున్నావు అయితే ఆయనకు ఈ విషయములో మరి ఎక్కువ లేఖన పరమైన ఆధారాలు కావలసియున్నవి గదా ఎందుకనగా ప్రవక్త చెప్పిన ఒక "ఆయనకొరకు నేను అనువదించెదను" అనే మాటను తీసుకొని నీవు తప్పుడు భావము చెప్తున్నావు. ఇది ఒక ఘోరమైన అబద్ధం. విల్లియం బ్రాన్‌హాం గారు అటువంటి రకమైన మాటను ప్రతీ కల కొరకు మరియు **ప్రతీ ఒక్కరి కొరకు అలాగే చెప్పేవారు.** చాలా కలలు ఆయన అనువదించుట కొరకు విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారి వద్దకు వచ్చేవి. ఉదాహరణకు సిస్టర్: షిపార్డ్ కొరకు కూడా అలాగే వచ్చినది మరియు "నేను ఆ కలను నీ కొరకు అనువదించెను" అనే మాటను ప్రవక్త గారు చాలా సందర్భాలలో అలవాటుగా ఉపయోగించేవారు. పురుషోత్తంగారు, **మీరు ఒక కలవరం కలిగిన కాపరి కాదా?** మరియు గొప్ప నాయకుడు, జాక్సన్ పెద్ద యొక్క ప్రతినిధిగా చెప్పుకొనుచున్న మీరు ఒక గందరగోళపు బోధకుడుగానున్నారు? <u>నీవు ప్రవక్త యొక్క మాటలను మరియు వర్తమానమును వంకర చేయుచున్నావు.</u>

**<u>8) జి.జి. పురు॥ మాట:</u>** ఇంకా గమనించు, దానినెరుగడు అను తెలుగు వర్తమానము పేజీ 44లో బ్రాన్‌హాం సోదరుడా నీవెన్నడూ ఆలాగు మాట్లాడలేదు. నీవు మూడుసార్లు జూనియర్ అని పిలిచితివి. నీవు ఏమి చేయవలెనో చెప్పెదనన్నావు. అని యున్నది. గాన జూనియర్ జాక్సన్ గారికి ఏమిచేయవలెనో అది బ్రాన్‌హాం గారు తరువాత చెప్పియున్నాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** అది ఖచ్చితముగా అలాకాదు! నీ యొక్క తర్జుమా చాలా హాస్యముగానున్నది. జాక్సన్ యొక్క కార్యాలయంను ఈ కొటేషన్ ద్వారా నీవు నిరూపించలేకపోయావు గావున తరువాత అనే పదాన్ని నీవు ఉపయోగించుకున్నావు.

**<u>9) జి.జి. పురు॥ మాట:</u>** కావున ఈ అంత్యకాలములో వధువు పరిచర్యను కొనసాగించుటకు జాక్సన్ అన్యజనుల యొక్క ముఖ్య అపొస్తలుడైయున్నాడు. అబద్ధపు అపొస్తలుడని, అబద్ధీకుడైన డాల్టన్ బ్రూస్ వ్రాసినంత మాత్రాన జాక్సన్ గారు ఎంత మాత్రము అబద్ధపు అపొస్తలుడు కాదు, కాదు, కాదు. నీ పత్రికను పూర్తిగా చదివిన తరువాత, సంపూర్ణముగా వ్రాసెదను. అంతవరకూ కనిపెట్టుకొనుము. సోదరుడా జాషువా ఎబినేజర్... **ఇట్లు జి.జి. పురుషోత్తం.**

★ **<u>E.O.D.H జవాబు:</u> జాక్సన్ పెద్దగారు ఖచ్చితముగా ఈ అంత్యకాలములో ముఖ్య అపొస్తలుడు కానేకాదు.** ఎందుకనగా ఆయన యొక్క బోధనలు పరిశుద్ధ గ్రంథమునకు గానీ లేక కాలవర్తమానమునకు గానీ సరిపోవుట లేదు. ఇదియును గాక సహో॥ బ్రాన్‌హాం గారు జీవించి ఉంటుండగా ఏలియా యొక్క పరిచర్య ఎలీషా మీదకి వచ్చినట్లు మరియు మోషే యొక్క పరిచర్య యెహోషువా వైపు తిరిగినట్లుగా, ప్రవక్త బ్రాన్‌హాం గారు తానెన్నడూ తన తర్వాత పరిచర్య జాక్సన్ గారికి రాబోతుందని ఎన్నడూ ప్రవచించలేదు. కావున మిస్టర్ పురుషోత్తం, నీవు లేఖనానికి బయటనున్నావు మరియు నీ యొక్క మిగతా పత్రికలకు నేను సాధ్యమైనంత త్వరగా సమాధానమిచ్చెదను... **ఇట్లు: డాల్టన్ బ్రూస్.**

## నీ పత్రికలో భాగము-2

**<u>10) జి.జి. పురు॥ మాట:</u>** అబద్ధపు అపొస్తలుడు, కొనసాగింపు వర్తమానికుడైన జూనియర్ జాక్సన్ యొక్క భిన్నబోధనలను గూర్చి మోసపోవద్దు అను ఈ కరపత్రమును, సోదరుడు, జాషువా ఎబినేజర్ అనువాడు ఇంగ్లీషులో నుండి తెలుగులోనికి అనువాదం చేసి ఆంధ్రప్రదేశ్‌లోని అనేకులకు పంపించియున్నాడు. ఈ కరపత్రము కేవలం సాతాను ప్రేరేపణ వలన డాల్టన్ బ్రూస్ వ్రాసినాడు. సాతాను ముఖ్య ఏజెంట్ అయిన డెవిల్టన్ బ్రూట్ వ్రాసిన అబద్ధ వ్రాతలను జి.జి. పబ్లికేషన్స్ (గ్రేట్ గాస్పెల్ పబ్లికేషన్స్) వారు తీవ్రముగా ఖండించుచున్నారు. డెవిల్టన్ బ్రూట్ వ్రాసిన వ్రాతలను జాగ్రత్తగా గమనించండి.

★ **<u>E.O.D.H జవాబు:</u> ప్రియమైన పురుషోత్తం పాస్టర్ గారికి వందనములు.** మీ యొక్క మొదటి పత్రికలో గల రెండవ భాగముకు అనగా జాక్సన్ పెద్దగారికి భిన్నమైన బోధనలకు నేను బయలుపరిచిన విషయాలకు మీరు నాతో పోరాడిన పోరాటమునకు ఇప్పుడు నేను ప్రతిస్పందిస్తూ మీకు సమాధానం ఇచ్చుటకు నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. మీరు మీ యొక్క మాస పత్రిక ప్రచురణను "గొప్ప సువార్త ప్రచురణలు" (గ్రేట్ గాస్పెల్ పబ్లికేషన్స్)గా చెప్పుకొనుచున్నారు. అయితే మీ

ప్రచురణలను అలా పిలుచుటకు నేను విభేదిస్తున్నాను. ఎందుకనగా అవి గొప్ప సువార్త ప్రచురణలుగా లేవు! మీరు అట్టి రకమైన భిన్నబోధనలను ప్రచురము చేస్తూ మరి పిమ్మట వాటిని గొప్ప సువార్తగా ఎలా చెప్పుచున్నారు. **అయితే మీ ప్రచురణలు గొప్ప సువార్త కాదు కదా, అసలు ఇది సువార్తే కాదు. ఎందుకనగా ఇవి పరిశుద్ధ గ్రంథము యొక్క లేఖనాలకు మరియు మలాకీ 4:5-6 (ఏలియా) యొక్క వర్తమానమునకు కూడా విరుద్ధముగానున్నది.**

కాబట్టి సర్వప్రపంచ వ్యాప్తముగానున్న పరిశుద్ధులు మరియు మిగతావారు మీరు ప్రచారం చేస్తున్నటువంటి సిద్ధాంతాలను **గొప్ప సువార్తగా అంగీకరించుట లేదు.** మరియు **మీ యొక్క బోధనలు మహా తప్పిదములుగానున్నవి.** నేను సమస్త వర్తమాన సేవకులకు మరియు కాపరులకు మరియు విశ్వాసులకు మీ యొక్క బోధనలను గొప్పగా ఎదురించవలెనని మాట్లాడుచున్నాను. వీరంతా విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారి వర్తమానమును బాగా ఎరిగిన వివేకవంతులు మరియు జ్ఞానులు కావున ప్రవక్తగారితో ఎలా నిలిచి ఉండాలో వీరికి బాగా తెలుసు. సర్వ ప్రపంచ వ్యాప్తముగానున్న అనేకమంది వర్తమాన విశ్వాసులు నా యొక్క ప్రచురణలైన E.O.D.H (నాశనకరమైన భిన్న బోధనలు యొక్క వివరణ)ను సత్యమైనదిగా అంగీకరిస్తున్నారు. అయితే నీవు అలా **సమస్త ప్రపంచ వర్తమాన సేవకులను** మరియు విశ్వాసులను హెచ్చరించగల స్థితిలో లేవు. అటువంటి పరిచర్య కూడా నీకు లేదు. **అనగా నీ యొక్క పరిచర్య కేవలం కొద్ది మంది ప్రజలను కలిగిన ఒక చిన్న రాష్ట్రమునకే పరిమితమై ఉంది.** మరియు నీ క్రిందినున్న కొద్దిమంది కూడా నీ యొక్క బోధనలు ద్వారా మోసగింపబడిన వారు మాత్రమే. అయితే ప్రపంచవ్యాప్తముగానున్న మేమంతా నీ పట్ల జాలి చూపిస్తున్నాము. మీ యొక్క బోధనలకు వ్యతిరేకముగా వ్రాయబడిన **నా పుస్తకములను తెలుగులోనికి తర్జుమా చేసిన పాస్టర్: జాషువా ఎబినేజర్ గారు ప్రభువు యొక్క దృష్టిలో నీతిమంతుడైయున్నాడు.**

మీరు నన్ను వివిధ రకాలైన చెడ్డ పేర్లతో పిలుస్తూ నా యొక్క ప్రచురణలను (E.O.D.H ను) చెడ్డగా సంబోధించటం ద్వారా నీవు ఎటువంటి వాడివో మరియు నీకు అసలు దేవుని వాక్యము గానీ మరియు కాలవర్తమాన జ్ఞానము గానీ లేదని నీవు నన్ను సంబోధించే విధానమును బట్టే తెలుస్తుంది అనగా నన్ను ఎగతాళిగా మరియు అపహాస్యంగా సంబోధించుట చూసినపుడు నీ హృదయంలోపల ఏమీ లేదని నిన్ను నీవే బయలుపరుచుకున్నావు. మరియు నీ యొక్క ప్రవర్తన అనగా గర్వము విపరీతమైన కోపము మూఢునిగా మరియు బుద్ధిహీనముగా మాట్లాడుట నేను చూచినపుడు "నీకు క్రైస్తవ ప్రవర్తన లేదని అర్థంపడుతుంది".

ఇటువంటి రకమైన మాదిరినే నీవు నీ యొక్క విశ్వాసులకు మరియు నీ నియంత్రణలో ఉన్న ఇతర సేవకులకు చూపిస్తున్నావా? మీ యొక్క సంఘంలో ఏవైనా సమస్యలు వచ్చినపుడు ఇట్టిరకమైన కోపముతోనే పరిష్కరించుకోవాలని నీవు వారికి బోధిస్తున్నావా? నీ యొక్క ఇట్టిరకమైన కోపపు ప్రవర్తనే నీవు తిరిగి జన్మించలేదని చూపించుచున్నది మరియు నీలో దేవుని ఆత్మలేదని చూపించుచున్నది. జాక్సన్ గారి యొక్క సిద్ధాంతాలను బయలు పరిచినపుడు **అతనిని గౌరవిస్తూ ఎలా ఒక సత్ప్రవర్తనతో జాక్సన్ పెద్దగారు (Elder Jackson) అని నేను సంబోధించానో చూడు.** మరియు అతని సిద్ధాంతాలను నేను బయలుపరిచినపుడు పరిశుద్ధ లేఖనాలను మరియు ప్రవక్త గారి మాటలను ఉపయోగించాను తప్ప **శరీర కార్యాలైన కోపము, గర్వము మరియు డంబము మొదలైన వాటిని ఉపయోగించలేదు.** వర్తమాన సేవకులుగా ఉన్న అనేకమందిమైన మేము ఇట్టి రకమైన నీ యొక్క ప్రవర్తన గూర్చి చింతిస్తున్నాము. W.M.B గారు చెప్పినదేమనగా **కోపము మరియు గర్వము గల ఆత్మ దెయ్యపు ఆత్మయైయున్నది.**

కావున అట్టి రకమైన ప్రవర్తనను మార్చుకుని మీరు సరియైన ఆత్మ క్రిందకు రావలసినదిగా మీకు సలహా ఇస్తున్నాను.

నేను మీకు ఇస్తున్నటువంటి మరియొక సలహా ఏమనగా దేవుని యొక్క ఆత్మను మీరు సరిగ్గా విభజించవలెనని. మీ యొక్క పోరాటము చాలా దీన స్థితిలో ఉన్నది. ఎందుకనగా మీరు దేవుని ప్రవక్త మాటలను చూపిస్తూ వాటిని తారుమారు చేస్తూ మరియు తప్పుడు స్థానములో ఉంచుతూ **మీ యొక్క తప్పుడు అనువాదమును ఇస్తున్నారు.** మరియు లేఖనములు యొక్క భావము అర్థం చేసుకొనబడకుండగానే చాలా బుద్ధిహీనమైన మాటలను ఉపయోగిస్తున్నావు. మీరు కేవలం జాక్సన్ పెద్దగారి యొక్క భిన్నమైన బోధనలను రక్షించుటకే ప్రయత్నించుచున్నారు గానీ వాటిని రక్షించుటకు మీ వద్ద దేవుని యొక్క వాక్యముగానీ మరియు చాలినన్ని వర్తమానపు కొటేషన్‌లు గానీ లేవు. అదియును గాక మీరు దేనినైతే నమ్ముచున్నారో దానినే మాట్లాడుచున్నారు మరియు జాక్సన్ గారి ద్వారా ఏదైతే బోధింపబడినదో దానికే మద్దతు ఇస్తూ మాట్లాడుచున్నారు గానీ

దేవుని వాక్యమును చూపించుట లేదు. <u>మీ యొక్క వాదనను బలపరచుటకు మీరు దేవుని వాక్యమును ఎత్తిచూపుటలో విఫలమయ్యారు.</u> కావున మీరు మంచి ప్రదర్శన చేయలేకపోయారు. లేఖనములను ఉపయోగిస్తూ మీరు సరియైన పోరాటము చేయలేకపోయారు సరికదా **మీ యొక్క పోరాటములో స్పష్టముగా కన్పిస్తున్నది ఏమనగా జాక్సన్ గారి సిద్ధాంతాలను రక్షించుట కొరకు కోపముతో పోరాడుచున్నారు గానీ యూదా చెప్పినట్లుగా విశ్వాసము కొరకు పోరాడుటలేదు.**

కావున ఇట్టిరకమైనటువంటి పోరాట విధానము నేను అజ్ఞానమైన పోరాటముగా పిలుస్తున్నాను మరియు అట్టి రకమైన భిన్నమైన బోధనలు యొక్క భ్రమ మరియు మోసము నుండి తిరుగవలెనని మీకు చెప్పుచున్నాను. నిన్ను ఎంతమంది అయితే వెంబడిస్తున్నారో వారందరికీ తన కృపను మరియు కనికరమును చూపించును గాక. అయితే వారు నీలాంటి గర్విష్ఠపు ఆత్మను పొందుకోకుందురు గాక. **ఎందుకనగా నీలో పరిశుద్ధాత్మ లేదని నీ ప్రవర్తనే చెప్పుచున్నది.** దేవుడు నీ పరిచర్యను, నీ సహ సేవకులను దీవించునుగాక ఇట్టి రకమైన భ్రమలో నుండి వారు బయటకు వచ్చుదురు గాక.

విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు జీవించి ఉంటుండగానే ప్రవక్త గారి కొన్ని సిద్ధాంతాలతో జాక్సన్‌గారు అంగీకరించక ఆయనతో విభేదిస్తూ వచ్చేవారు! బహుశా ఈ విషయము నీకు తెలియకపోవచ్చు లేక తెలిసీ నీవు అర్థం చేసుకొనలేకపోవచ్చు.

సహో॥ బ్రాన్‌హాం గారు సంఘక్రమాన్ని బోధించారు. ఆ క్రమంలో భాషలతో మాట్లాడుట మరియు ప్రవచనాలు చెప్పుట మొదలైన వాటిని ఆయన క్రమపరుస్తూ కొన్ని ఆంక్షలు విధించారు. అయితే **దానికి జాక్సన్ గారు అంగీకరించక ప్రవక్త గారితో విభేదించాడు. మరియు విల్లియం బ్రాన్‌హాం గారితో విభేదించిన కొంతమంది ప్రవక్తగారి సంఘాన్నే విడిచిపెట్టి ప్రవక్త గారి సలహాలను పెడచెవిన పెట్టి జాక్సన్ గారి సంఘంలో చేరిపోయారు.**

ఇదియుగాక ప్రవక్త గారు వివాహము మరియు పరిత్యాగము గూర్చి బోధించినపుడు జాక్సన్‌గారు సహో॥ బ్రాన్‌హాం గారితో విభేదించి వివాహము మరియు పరిత్యాగము విషయము మీద మరియొక సిద్ధాంతమును రూపొందించాడు. అదే రీతిగా అట్టి రకమైన అదే ఆత్మ జాక్సన్ కలిగియుండి **సహో॥ బ్రాన్‌హాం గారికి మరియు ఆయన యొక్క సమస్త వర్తమానమునకు విరుద్ధముగా జాక్సన్ బోధించాడు.** కావున నా యొక్క స్నేహితుడా మరియు దేవుని యొక్క ప్రజలారా ఇట్టిరకమైన భిన్న బోధనలు క్రింద ఉన్న మీరు మోసపోకుడి! కారణమేమనగా ఇది నిత్యజీవపు సిద్ధాంతము కాదుగానీ మిమ్ములను మహా శ్రమల కాలానికి తీసుకెళ్లే సిద్ధాంతముగా ఉన్నది.

**11) <u>జి.జి. పురు॥ మాట:</u>** మొదటి పేజీలోని మొదటి పేరాను గమనించండి:- అపొస్తలుడు మరియు పాస్టర్ రేమండ్ జాక్సన్ గారు వర్తమాన విశ్వాసుల ద్వారా ఒక పెద్ద (Elder) గా పరిగణింపబడ్డాడు. మరియు ఇతడు జూనియర్ జాక్సన్‌గా ప్రసిద్ధి చెందాడు. ఇతడు The Contender అను పత్రికను నడిపేవాడు. ఈయన తన యొక్క కలల ద్వారా గొప్ప పేరు ప్రసిద్ధులు పొందాడు. మరియు ప్రవక్త ద్వారా కలలు కనువాడుగా మెచ్చుకొనబడ్డాడు. మరియు ప్రవక్త ఈయన యొక్క కొన్ని కలలకు కూడా భావము చెప్పాడు. అని డాల్టన్ బ్రూస్ వ్రాసినాడు. ఈ పై పేరాలో అపొస్తలుడు మరియు పాస్టర్ రేమండ్ జాక్సన్ గారు వర్తమాన విశ్వాసుల ద్వారా పెద్దగా పరిగణించబడ్డాడు అని వ్రాసిన బ్రూస్, అపొస్తలుడు మరియు పెద్దయైన జూనియర్ జాక్సన్ గారిని అబద్ధపు అపొస్తలుడు అని వ్రాయుట తగునా, విశ్వాసుల ద్వారా పెద్దగా పరిగణించబడిన జాక్సన్ గారిని అబద్ధపు అపొస్తలుడు అని వ్రాసిన ఈ డెవిల్టన్ బ్రూట్ పెద్ద అబద్ధీకుడు కాడా?

★ **<u>E.O.D.H జవాబు:</u>** లేదు సార్! నేను అబద్ధీకుడను కాను గానీ సత్యవాక్యము గూర్చి మాట్లాడే వ్యక్తిని. జాక్సన్ గారిని అపొస్తలుడని నేను సంబోధించి మరలా ఎట్లు అబద్ధీకుడు అని పిలిచాను అని నీ వాదన. అయితే చూడండి, అపొస్తలులు అనేక విధాలుగా ఉన్నారు. అనగా అబద్ధపు అపొస్తలులు అబద్ధపు వాక్యాన్ని మోసుకెళ్లారు. అయినప్పటికీ వారు అపొస్తలులే: (II కొరింథీ 11వ అధ్యాయము చదవండి) అట్టివారు అపొస్తలులైయున్నారు. మరియు **మీరు భిన్నమైన తప్పుడు బోధనలను బోధించినచో మీరు కూడా అబద్ధపు అపొస్తలులు.** ఇదియే జాక్సన్ గారు తన యొక్క సిద్ధాంతాలు ద్వారా నిరూపించుకున్నారు. మరియు ఇప్పుడు నీకు నీవుగా అబద్ధపు బోధకుడుగా నిరూపించుకొనుచున్నావు. మీరు మోసపోయారు మరియు మీకు ఉత్తమమైనది తెలియదు. కావున మీ విషయములో నేను బాధపడుచున్నాను మరియు మీరు సత్యమునకు వ్యతిరేకముగా పోరాటము చేస్తున్నారు జాగ్రత్త! కావున దేవుని యొక్క ప్రవక్త వర్తమానమునకు రండి. అపుడు అంతా సవ్యముగా ఉంటుంది.

**2) జి.జి. పురు॥ మాట:** జాక్సన్ గారు పెద్దగా పరిగణింపబడ్డాడు అని బ్రూస్ వ్రాసాడు అయితే నా ప్రశ్న ఏదనగా అటువంటి పెద్దకు వ్యతిరేకముగా విమర్శిస్తూ వ్రాయుట తగునా? కావున చదువరులారా దయచేసి మీరే గమనించండి. జాక్సన్ గారు తన యొక్క కలల ద్వారా ప్రసిద్ధి చెందారు అని చెప్పుచూ ప్రవక్త ద్వారా మెచ్చుకొనబడ్డాడు అని అభినందించిన ఈయన అతనికి విరుద్ధముగా వ్రాయుట తగునా?

✶ **E.O.D.H జవాబు:** జి.జి. గారూ, మీ మాటలు ద్వారా మీరు ఎంత అనామకులో మరియు లేఖనములను అర్థం చేసుకోలేని ఎంత నిస్సహాయ స్థితిలో ఉన్నారో తెలుస్తుంది. కావున జాక్సన్ గారి అబద్ధ బోధనలను చదువుటకు బదులుగా దేవుని వాక్య లేఖనములను బాగుగా చదువుట నేర్చుకొనండి. అవునండి, నేను జాక్సన్ గారిని అపొస్తలుడు అని సంబోధించాను అయితే నా భావమేమనగా అతడు అబద్ధపు అపొస్తలుడని. నేను జాక్సన్ గారిని "పెద్ద" అని సంబోధించినది వాస్తవమే. ఎందుకనగా అతడు వయసులో పెద్దవాడు మరియు ఒక బోధకుడు గనుక. **జాక్సన్ గారిని నేనెన్నడూ ద్వేషించలేదు. అయితే అతడు ఒక భ్రమ (మోసం) లోనికి వెళ్లిపోయాడు.**

ఒక పెద్ద కూడా తప్పు చేసినపుడు అతడు కూడా సరిచేయబడాలి అనే భావన వాక్యములో మీరెన్నడూ చదువలేదా, ఉదా॥ పౌలు గారు హుమనైయును మరియు ఫిలేతును గద్దించి వారిని దెయ్యము యొక్క హస్తాలకు అప్పగించలేదా? పాస్టర్ గారూ, మీరు లేఖనాలు ఎరుగని అమాయకులుగా ఉన్నారు మరియు **పెద్ద అయిన పేతురు గారిని పౌలు గారు బహిరంగముగా గద్దించలేదా?** మీరు అసలు బైబిలు చదువుచున్నారా?

I తిమోతి 5వ అధ్యాయములో పాపము చేసిన వారిని అందరి ఎదుట గద్దింపుము. (I తిమోతి 5:19:20) కావున పాస్టర్ గారూ మీరు వచ్చి లేఖనములను బాగా పరిశోధించండి. ఎందుకనగా లేఖనములను మీరు బాగా అర్థం చేసుకొనలేకపోవుచున్నారు. అందుచేతనే మీరు జాక్సన్ గారి తప్పుడు సిద్ధాంతాలలోనికి వెళ్లిపోయారు.

**13) జి.జి. పురు॥ మాట:** గమనించండి జాక్సన్ తన యొక్క కలల ద్వారా గొప్ప పేరు పొందాడు అని బ్రూస్ వ్రాసినాడు మరియు పిమ్మట జాక్సన్ గారిని డెవిల్టన్ బ్రూట్ విమర్శించుట తగునా? మరియు జాక్సన్ గారి కలలను విమర్శించుట తగునా? కావున ఈ డెవిల్టన్ బ్రూట్ ఎవరు? ఇతనికి ప్రవక్తతో గానీ, అన్యజనుల ముఖ్య అపొస్తలుడైన జూనియర్ జాక్సన్‌తో గానీ ఏమైన సంబంధం కలిగియున్నాడా? ఇతను ప్రవక్తను చూసాడా? ప్రవక్తతో ఉన్నాడా? ఈ సాతాను ముఖ్య అనుచరుడైన ఈ బ్రూస్ అసలు ఎవరు? వీడి వ్రాతలు బట్టి వీడు కేవలం సాతాను అనుచరుడేనని తెలియజేయుచున్నాను.

✶ **E.O.D.H జవాబు:** నీ యొక్క ప్రకటన అనేది విశ్వాసనీయంగా లేదు. ఎందుచేతననగా వర్తమాన విశ్వాసులుగా **ప్రపంచ వ్యాప్తంగానున్న మేమంతా నిన్ను నమ్మటం లేదు.** వర్తమాన సేవకులు కూడా వారు కొరకు నీవు బోధించుటకు వారు కూడా ఇష్టపడుట లేదు. మరియు నీవు వర్తమాన సేవకుల కొరకు మాట్లాడుట లేదు. నీకు వాక్యము తెలియదు. మరియు భ్రమలోనున్నావు. కావున **వాక్యానుసారముగా నీవు నన్ను విమర్శించలేక చెడ్డ, నీచమైన మాటలు పలుకుతూ నన్ను డెవిల్టన్ అని, బ్రూట్ అని మరియు సాతాను అని పిలుస్తున్నావు కావున నీవు క్రైస్తవునివని నేను అనుకోవటం లేదు.** మరియు నీవు దేవుని రాజ్యములోనికి ప్రవేశిస్తావని నేను అనుకోవటం లేదు. కావున సమయం తీసుకుని సరియైన త్రోవలోనికి రా.

నీచమైన పదజాలం ఉపయోగిస్తూ, నీకులా నేను చెడ్డ మాటలతో నిన్ను తిడుతూ **నీతో నేను అనాగరికముగా పోరాటము చేయలేను.** ఎందుచేతననగా నేను దేవుని వాక్యమును కలిగియున్నాను మరియు నీ ఆత్మను ప్రేమించి నీ ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నాను. కావున నీవు అట్టి భ్రమలోనుండి బయటకు రావలెనని నిన్ను ప్రేమించి చెప్పుచున్నాను. నీవు తప్పుడు వ్యక్తివని ప్రజలతో ఒప్పుకొని **మారుమనస్సు పొందుము.**

నీవు పైన వేసిన నీ యొక్క ప్రశ్న అనేది వాక్యములో నీ యొక్క జ్ఞానం శూన్యం అని చూపిస్తున్నది. ఇచ్చట నీవు చెప్పుకొనుచున్నదేమనగా జాక్సన్ గారు అపొస్తలుడు ఎందుకనగా అతనికి ప్రవక్త గారితో సంబంధం ఉంది కదా అనేది నీ వాదన. అయితే నేను మిమ్ములను ఇప్పుడు కలవరపెట్టదలచుకోలేదు సార్ ఎందుకనగా నీవు అడిగిన ఈ బుద్ధిహీనమైన ప్రశ్నలకు నేను సమాధానం ఇవ్వదలచుకోలేదు. **అయినప్పటికీ అనేకమంది ప్రజల క్షేమాభివృద్ధి నిమిత్తం ఈ ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నాను.** అదేమనగా అపొస్తలుడైన పౌలు గారికి యేసుతో వ్యక్తిగత సంబంధం లేనప్పటికీ ఆయన అన్యజనులకు

ఒక ముఖ్య అపొస్తలుడైయున్నాడు. కావున నాకు ప్రవక్త గారితో సంబంధం లేకపోవచ్చు అయితే పౌలుగారివలె విల్లియం బ్రాన్‌హాం గారి యొక్క దేవుని వర్తమానముతో నాకు సంబంధమున్నది. కావున ప్రవక్త గారి వర్తమానముతో నాకున్న సంబంధము ప్రతీ వర్తమాన వ్యతిరేక, ప్రతి భిన్నమైన బోధనలను జాక్సన్ గారి అబద్ధ బోధనలు కూడా వివరించగలను. కావున ఇప్పుడు మీరు మీ లోపట ఏ విధమైన నిజాయితీ మరియు యదార్ధత కలిగియున్నచో నేను ఇప్పుడు నీ యొక్క బుద్ధిహీనమైన ప్రశ్నలకు ఇచ్చే సమాధానాలు కూడా ప్రజలందరికీ పంచిపెట్టు. అయితే మరలా గర్వము నీ వద్దకు రాకుండా చూసుకో. నీవు ఒక హీరోగా ఉండి లేఖనములు ద్వారా నన్ను ఓడించు.

**14) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారు ప్రవక్త ద్వారా కలలు కనువాడుగా మెచ్చుకొనబడ్డాడు అని చెప్పిన బ్రూట్ జాక్సన్ గారిని బుద్ధిహీనుడైన బ్రూట్ ఈ విధముగా వ్రాయుట తగునా చదువరులే గ్రహించాలి.

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** అయ్యా, సమస్త చదువరులు మరియు వర్తమాన ప్రేక్షకులు మీ యొక్క బోధనలకు వ్యతిరేకముగా ఉన్నారు! వారంతా సత్యముగా నున్నారు మరియు నీవు చులకనగా నున్నావు. నీకు లేఖనములు గానీ మరియు ప్రవక్త యొక్క వర్తమానములు గానీ తెలియదు. ఒకవేళ నీకు తెలిసినచో జాక్సన్ పెద్దగారి అబద్ధ బోధనలను నీవు వెంబడించవు. నీ యొక్క అబద్ధ బోధనలను ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న కొంతమంది మాత్రమే వినగలరు. ఈ యొక్క భిన్న తప్పుడు సిద్ధాంతములకు వ్యతిరేకముగా ప్రతీ ఒక్క వర్తమాన విశ్వాసితో నేను నిలువబడుతున్నాను. నిజమైన కలలు మరియు అబద్ధ కలలు కూడా ఉన్నట్లుగా లేఖనములను మీరెన్నడూ చదువలేదా? కలలన్నియు నిజమైన కలలు కావు మరియు **ఒక మనిషి దేవుడు తనకు ప్రసాదించిన కలను ఉపయోగించుకుని పిమ్మట నరకమునకు కూడా వెళ్లవచ్చు.** దీనిని పెంతుకోస్తు సంఘశాఖలో చూస్తున్నాము. బైబిల్‌లో నెబుకద్నెజరు అనే రాజు గొప్ప కలలు కనువాడుగా నున్నాడు. అయితే అతడు ఒక అన్యుడని నీకు తెలియదా? **ఒక వ్యక్తి కలలు కంటున్నాడు మరియు దర్శనములు చూస్తున్నాడు గనుక నిజ క్రైస్తవుడని చెప్పలేము.** కావున నీ యొక్క వాదనలో <u>ఇంగిత జ్ఞానం కూడా నీకు లేదు.</u> నీ యొక్క బుద్ధిహీనత బయలుపడుచున్నది. కావున నా యొక్క ఈ సమాధానాలను ప్రజలకు ప్రచురించు మరియు **నీ యొక్క ప్రచురణలను "గ్రేట్ గాస్పెల్" గా చెప్పకొకు. ఎందుకనగా అది "బుద్ధిహీన గాస్పెల్".**

**15) <u>జి.జి. పురు॥ మాట:</u>** ప్రవక్త మెచ్చుకొనిన జాక్సన్ గారిని ప్రవక్త ఎట్లు విడిచిపెట్టుకొనును? ప్రవక్త జాక్సన్ గారి కలలను గూర్చి ఏడవ ముద్ర 311, 318, 404 పేరాలలో స్పష్టముగా చెప్పియున్నారు. మరియు అయ్యలారా ఇదేనా ఆ సమయం వర్తమానములోను, దానినెరుగదు అను వర్తమానములోను ఇంకా అనేక వర్తమానములలో బహుతేటగా చెప్పియున్నారు గాని ప్రవక్త మెచ్చుకొనిన జాక్సన్ గారిని ఆయన కొనసాగింపు వర్తమానము ఎదురించుటకు డాల్టన్ బ్రూస్‌ని అబద్ధములు వ్రాయుటకు సాతానుడు అభిషేకించినాడు. అందువలన మేము వీడిని డెవిల్టన్ బ్రూట్ అని పిలుచుచున్నాము.

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** పాస్టర్ పురుషోత్తం గారూ, నన్ను దెయ్యము అని మీరు పిలిచినందుకు మీకు వందనములు. **నా ప్రభువు ఇలా చెప్పాడు, "వారు నన్ను బయల్జబూబు అని పిలిచినపుడు నా యొక్క శిష్యులైన మిమ్మును కూడా మరి ఎక్కువగా పిలిచెదరు".** అయితే పురుషోత్తంగారూ <u>నేను మిమ్ములను అలా పిలవను!</u> ఎందుకనగా రేపు మారుమనస్సు పొంది పిమ్మట మీరు ఒక నిజ సువార్త బోధకునిగా మారగలరేమో. దేవుని వాక్యము ద్వారా మరియు వర్తమానము ద్వారా నీకు అట్టి అవకాశమును నేను ఇస్తున్నాను.

జాక్సన్ పెద్దగారిని గూర్చి సహో॥ బ్రాన్‌హాం గారు కూడా కొన్ని మంచి విషయాలు చెప్పారు. ఇది సత్యం. అలాగే అనేకమంది ఇతరులను గూర్చి కూడా ప్రవక్త కొన్ని మంచి విషయాలు చెప్పాడు. అలా ప్రవక్త గారి ద్వారా మెచ్చుకొనబడి పిమ్మట తప్పుడు మార్గంలోనికి వారు వెళ్లిపోయారు. అందులో జాక్సన్ గారు కూడా ఉన్నారు. నేను నమ్ముచున్నదేమనగా జాక్సన్ గారి ఆత్మ పట్ల దేవుడు కృప చూపిస్తాడని ఎందుకనగా అతడు అమాయకముగా తనకు కల్గిన కలలు మూలముగా ఒక భ్రమలోనికి వెళ్లిపోయి ఆ భ్రమలోనే ఉండి చనిపోయాడు. కావున జాక్సన్ గారిని ప్రవక్త మెచ్చుకొనిన దానిని నేను గద్దించుట లేదు గానీ జాక్సన్ గారి యొక్క స్వంత తర్జుమాలను మరియు నీ యొక్క అనువాదాలను ఎదురిస్తున్నాను. **కావున ప్రజలను మోసపరచటం ఇకనైనా ఆపివేయండి.** ఎందుకనగా ఆ విషయములు ద్వారా నీవు మోసపరచబడితే ఇతరులను మోసపుచ్చుట ఆపి మీరు నిశ్శబ్ధముగా ఉండండి!

**16) జి.జి. పురు॥ మాట:** జాక్సన్ గారికి ఏడవ ముద్ర మరియు ఏడు ఉరుములను గూర్చి తన యొక్క స్వంత కార్యక్రమము మరియు స్వంత బోధ అనువాదములున్నవి. దేవుడు ఆయనకి ఒక గొప్ప అపొస్తలిక పరిచర్య చేసుకొని గురుతర బాధ్యతను అప్పగించాడని చెప్పుకొనుచున్న ఇతడు తన యొక్క ఏడవ ముద్ర మరియు ఏడు ఉరుములు యొక్క కార్యక్రమాన్ని ఎంతో తప్పుగా స్థాపించాడు అని డాల్టన్ బ్రూస్ వ్రాశాడు. కానీ, ఏడవ ముద్ర, ఏడు ఉరుముల యొక్క కార్యక్రమాలలో తప్పేమిటో ఈ తప్పుడు వాడైన డాల్టన్ బ్రూట్ వ్రాయలేకపోయాడు. (భిన్నబోధ - 461). అయితే ప్రకటన 10:3 చెప్పుచున్నదేమనగా ఏడు ఉరుములు వాటి వాటి శబ్ధములను పలికెను. కావున ఆ ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యుల యొక్క స్వరమే అని జాక్సన్ గారి చెప్పినది అక్షరాలా నిజం (Seven Voices are Seven Men).

★ **E.O.D.H జవాబు:** ఒక సాధారణమైన వాక్య సాహిత్యాన్ని చదవటంలో కూడా నీకు బుద్ధిలేదని నిన్ను నీవే మరలా చూపించుకున్నావు. మరియు ఏడు స్వరములు ఏడుగురు మనుష్యులే అని నీవు చెప్పుచున్నది పచ్చి అబద్ధం మరియు లేఖన విరుద్ధం. సామాన్య చదువరులు కూడా దీనిని అర్ధం చేసుకోవచ్చు. ఈ వాక్యాన్ని అర్ధం చేసుకొనుటకు పెద్ద పాండిత్యం అవసరం లేదు. జాక్సన్ పెద్ద గారు వాక్యపు స్థానమునకు అవతలి వైపుకు వెళ్లిపోయి ఏడుగురు మనుష్యులే ఏడు స్వరములు అని చచ్చినంత అబద్ధం వ్రాసారు. ఈ విషయంలో నీవు సత్యమైనచో, **ప్రవక్త గారి వర్తమానమంతటిలో కూడా ఏడు స్వరములే ఏడుగురు మనుష్యులని ఒక్క కొటేషన్ అయిన నాకు చూపించగలవా? అలా చూపించమని నేను నీకు సవాల్ చేస్తున్నాను.** అయితే నీవు చూపించలేవు!

ఎందుకనగా ఏడు స్వరములే ఏడుగురు మనుష్యులు అని భావము కాదు. ఉదా॥ ఐదుగురు బుద్ధిగల కన్యకలు అనగా ఐదుగురు మాత్రమే ఎత్తబాటులోనికి వెళ్తారని అర్ధమా అలాగే ఐదుగురు బుద్ధిలేని కన్యకలు అనగా ఐదుగురు మాత్రమే శ్రమల కాలానికి వెళ్తారని అర్ధం కాదు. ఏడుగురు మనుష్యులు ఏడు స్వరములతో వస్తారని బైబిల్ మొత్తంలో ఒక చోటనైననూ అట్టి ప్రవచనం ఉందేమో నాకు చూపించుము. సార్, మీరు ఇచ్చట చచ్చినంత తప్పులోనున్నారు. ఎందుకనగా దేవుడు తన యొక్క రహస్యాన్ని ఒకే సమయంలో ఏడుగురు అపొస్తలులకు లేక ఏడుగురు ప్రవక్తలకు పంపజాలడు. **దేవుడు ఒకే సమయంలో ఒకే ప్రవక్తతో వ్యవహరిస్తాడు.** అలా దేవుడు వ్యవహరించే వ్యక్తి జాక్సన్ కాదు. ఒకవేళ ఆ మనిషి జాక్సన్ అయి ఉన్నచో, జాక్సన్ అనేకమైన బోధనలను బోధిస్తూ ప్రవక్త బ్రాన్‌హాం గారి కొన్ని సత్య సిద్ధాంతములను అనగా సంఘక్రమము, ప్రశ్నలు జవాబులు 1964, వివాహము మరియు పరిత్యాగము మొ॥ వాటితో విభేదించి ఉండేవాడు కాదు. కావున ఏడుగురు మనుష్యులే ఏడు ఉరుములు అని వర్తమానము ద్వారా మరియు దేవుని వాక్యము ద్వారా నిరూపించు.

**17) జి.జి. పురు॥ మాట:** భిన్నమైన బోధ నెం: 461కు డాల్టన్ బ్రూస్ తన యొక్క జవాబుగా దానిని తన యొక్క E.O.D.H BOOK NO: 12 పుస్తకం నందు పేజీ 172, 175 వరకు చూడండి అని వ్రాసినాడు. అయితే ఆ భిన్నమైన బోధ ఏమిటో వ్రాయలేదు ఈ డెవిల్టన్ బ్రూట్ అయితే ప్రకటన 10:3 ప్రకారముగా ఏడు ఉరుములు వాటి వాటి శబ్దాలను పలికెను. కావున ఆ ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యుల స్వరములే.

★ **E.O.D.H జవాబు:** లేదు సార్, ఇది నూటికి నూరు శాతం అబద్ధం మరియు ఇటువంటి అబద్ధం లేఖనాధారాలు లేకుండగా మరియు వర్తమాన ఆధారం లేకుండా మీరు ఎలా నమ్ముచున్నారు. **దీనిని బట్టి చూస్తే మీరు ప్రవక్త కంటే జాక్సన్ గారినే ఎక్కువగా నమ్ముచున్నారు.** ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యుల స్వరములే అని బైబిలు మొత్తంలోనుండి ఒక్క ఆధారమైనను చూపించమని మిమ్ములను అడుగుచున్నాను. **నీవు నాకు స్వరములను గూర్చి చెప్పుచున్నావు గానీ ఆ స్వరములే ఆ మనుష్యులని వాక్యముతో చూపించలేకపోవుచున్నావు.** లేదా వర్తమానములోనైనా ఆ వాక్యమును చూపించుము. అలా కానిచో నీవు తప్పుడు వ్యక్తివని మారుమనస్సు పొంది, నీ తప్పుని ప్రజలతో ఒప్పుకొని సత్యము బోధించే వేరొక బోధకుని కనుగొనుము. ప్రపంచ వ్యాప్తముగానున్న వర్తమాన సేవకులమైన మేము మరియు A.P లో నున్న మరికొంత మంది సేవకులు కూడా నీ యొక్క మరియు జాక్సన్ గారి యొక్క భిన్నబోధనలకు విరుద్ధముగా నిలువబడుచున్నాము. ఎందుకనగా ఆ సిద్ధాంతములు వాక్య సత్యమును కలిగిలేవు. కావున నీ యొక్క ఆత్మ రక్షణ పట్ల నేను జాలి కలిగియున్నాను.

**18) జి.జి. పురు॥ మాట:** ఈ ప్రకటన 10:3లోని "వెన్ హీ హేడ్‌క్రైడ్ సెవెన్ థండర్స్ అట్టర్డ్ దెయిర్ వాయిసెస్". దెయిర్ వాయిసెస్ అనగా, వారి స్వరములు అని అర్ధం గాని, వాటి వాటి శబ్ధములు కాదు. వారి వారి స్వరములు అని

తెలుగులో ఉండాలి. గాన జాక్సన్ గారు చెప్పిన ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యుల స్వరములే. ఇది ఎట్లు భిన్నమైన బోధ అవుతుంది. ఎంతమాత్రము భిన్నమైన బోధకాదని చదువరులందరు గమనించాలి. భిన్నబోధలు చేయు భిన్న బోధకుడైన డెవిల్టన్ బ్రూట్ వ్రాసిందే భిన్నమైన బోధ గానీ, జాక్సన్ గారి బోధ ఎంతమాత్రము భిన్నమైన బోధకాదు. భిన్నమైన బోధ నెం: 463లో ఆదికాండం 1:2 ప్రకారముగా సృష్టికి ముందున్న సృష్టిలో (Pre Historic Man) మొదటి సృష్టిలో ఒక మనిషి/ జీవి ఉన్నాడు అని జాక్సన్ చెప్పినాడు. అది ఎట్లు భిన్నబోధ అవుతుంది అది నిజమే కదా?

★ **E.O.D.H జవాబు:** సంపూర్ణముగా ఇది బుద్ధిహీనమైన వాదన! కొన్ని సంవత్సరాల క్రితం నేను ఒకసారి జర్మనీలో పుట్టి, USA లో నివసిస్తున్నటువంటి ఒక జాక్సన్ ఏజెంట్‌తో ఛాలెంజ్ చేశాను. అతడు ఒక సేవకుల సదస్సులో జాక్సన్ గారి భిన్నమైన బోధనలను ప్రచారం చేయుటకు ప్రయత్నించాడు అయితే కొన్ని నిముషముల తర్వాతనే అతడు తన నోరు మూసుకొని నిశ్శబ్దముగా కూర్చుండిపోయాడు. ఎందుకనగా అతడు వర్తమాన సేవకులమైన మమ్ములను ఈ చరిత్రకు (ఈ సృష్టికి) ముందుగానే వేరొక సృష్టి ఉన్నదని ఒప్పించుటకు ప్రయత్నించాడు. అయితే ఆ వాదన కొరకు అతని వద్ద ఏ విధమైన లేఖనములు గానీ లేక ప్రవక్త గారి కొటేషన్‌లు గానీ చూపించలేకపోయాడు. అయితే ఆ యొక్క మర్మమును గూర్చి సహో॥ బ్రాన్‌హాం గారు ఎన్నడూ చెప్పలేదని నేను అతడితో సవాల్ చేసాను. కావున దానిని అతడు ఎక్కడ నుండి పొందుకున్నాడో అని నేను అడిగాను. అయితే అతడు ప్రకటన 11:15 చూపిస్తూ అనేక మర్మములు ఇంకా విప్పబడవలసియున్నవి అని చెప్పాడు అయితే అతనికి లేఖనములు సరిగ్గా తెలియక సేవకుల సదస్సులో అందరి ముందూ సిగ్గునొందాడు. ఎందుకనగా ప్రకటన 11:15 చూపిస్తూ "ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకంలో గొప్ప శబ్దములు పుట్టును" ఈ దూతను తీసుకొని ప్రకటన 10:7లో దూతకు ముడిపెట్టాడు. పిమ్మట నిరూపించలేక కూర్చుండిపోయాడు. **కావున నీవును అతని వలె నిజాయితీపరుడవైతే నీవు కూడా నోరుముయ్యి.**

**19) జి.జి. పురు॥ మాట:** జాక్సన్ గారు చెప్పినది నిజమే. అది ఎలా భిన్నబోధ అవుతుంది? అది నిజమే కదా? డాల్టన్ బ్రూస్ చెప్పినదేమనగా జాక్సన్ చెప్పిన ఈ భిన్నమైన బోధ దేవుని ప్రవక్త చెప్పిన ఒక అస్పష్టమైన మాటను (జాక్సన్) తీసుకొని స్థాపింపబడినదని డాల్టన్ బ్రూస్ వ్రాయటం భయంకరం. ప్రవక్త మాటనే అస్పష్టమైన మాట Vague అని వ్రాసినాడు.

★ **E.O.D.H జవాబు:** లేదండి, జాక్సన్ గారు చెప్పినది సత్యము కాదు అది ఒక అబద్ధము ఎందుకనగా ఈ సృష్టికి ముందు వేరొక సృష్టిని గూర్చి పరిశుద్ధ గ్రంథములో గానీ లేక ప్రవక్త యొక్క వర్తమానములో గానీ మనము కనుగొనలేము. అయితే మీరు నా యొక్క మాటలను వక్రీకరిస్తున్నారు కావున అది ఒక అబద్ధం. సహో॥ బ్రాన్‌హాం గారు అస్పష్టమైన మనిషి (Vague) అని నేనెన్నడూ చెప్పలేదు గానీ ఆ పలాన సబ్జెక్టును గూర్చి ప్రవక్త స్పష్టముగా చెప్పలేదు మరియు మరి ఎక్కువగా వివరించలేదు అని నా ఉద్దేశము అంతేగానీ ప్రవక్త అస్పష్టమైన మనిషి అని నా ఉద్దేశము కాదు. కావున ఒక అబద్ధీకుడుగా ఉండవద్దు పురుషోత్తం! సత్యమైన వ్యక్తిగా ఉండు. అయితే ఏది ఏమైనప్పటికీ ఒక మనిషి వద్ద వాక్యము లేనిచో అతడు ఇటువంటి వక్రీకరణలు మరియు అబద్ధములు చెప్తాడు. **నేను నిన్ను గూర్చి అర్థముచేసుకొన్నదేమనగా పోరాడుటకు నీవద్ద వాక్య ఆయుధము లేదు కావున నీవు నిండా లోతులో మునిగిపోతూ ఒక చిన్న గడ్డి పరక పట్టుకొని రక్షింపబడుటకు వ్రేలాడుతున్నావు.**

**20) జి.జి. పురు॥ మాట:** డెవిల్‌టన్ బ్రూట్ డెవిల్ కాక మరేమవుతాడు? ప్రవక్త మాటలను వ్రాయటానికి ఇతనికి ఏమి సంబంధము? ఇతడు అసలు ప్రవక్తను ఎంతవరకు గౌరవిస్తున్నాడో గమనించండి కావున ఇతని వ్రాతలన్నీ తప్పే. మరియు డాల్టన్ బ్రూస్ జాక్సన్ గూర్చి ఇలా వ్రాసినాడు "జూనియర్ జాక్సన్ అను ఇతడు మన యొక్క మోషే అయిన విల్లియం బ్రాన్‌హాం గారి తర్వాత వర్తమానాన్ని కొనసాగించుటకు వచ్చిన యెహోషువాగా తనను తాను ప్రకటించుకున్నాడు మరియు అన్యజనుల సంఘమునకు ఒక ముఖ్య అపొస్తలుడిగా కూడా జాక్సన్ ప్రకటించుకున్నాడు అయితే అది వాక్యానుసారముగా తప్పు అని బ్రూస్ జాక్సన్ గారిని గూర్చి విమర్శించాడు" అయితే అంత్యకాలములో యెహోషువా రావాలని ప్రవక్త బ్రాన్‌హాం గారే ఏడు సంఘకాలముల వివరణ పుస్తకములో చెప్పాడు గదా.

★ **E.O.D.H జవాబు:** అయ్యా, మీరు మీ యొక్క అర్థం పర్థం లేని మాటలతో చెప్పినవిషయమే పదే పదే చెబుతూ జాక్సన్ పెద్దగారిని యెహోషువా పరిచర్యలోనికి బలవంతముగా దూరుస్తున్నారు (Forcely Fitting). **"ఒకవేళ**

**జాక్సన్ గారే మోషే తరువాత వచ్చిన యెహోషువా అయినచో, అప్పుడు అతడు మనయొక్క మోషే గారైనటువంటి విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు ఏదైతే మాట్లాడియున్నారో ఇతడు కూడా అదే మాట్లాడి ఉండవలెనుగదా? మరియు ఈ కాలమునకు సంబంధించిన మోషే గారితో ఇతడు విభేదించి ఉండరాదు కదా?"** ఇది అర్థము చేసుకొనుటకు చాలా చిన్న విషయము మరియు నేర్చుకొనుటకు మీరు మీ మనస్సు విప్పినచో ఇదిమీకు అర్థమవుతుంది మరియు జాక్సన్ గారి యొక్క బోధనలను దేవుని ప్రవక్త గారి బోధనలతో సరిపోల్చి చూడండి. తూర్పుకు పడమరకు ఎంతదూరమో వారిద్దరి బోధనలు అంత దూరముగానున్నవి. కావున నీ యొక్క వాదనలను బట్టి వర్తమాన సేవకులంతా అర్థము చేసుకొనుచున్నదేమనగా **నీవు దేవుని ప్రవక్తయైన సహో॥ విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారిని మరియు ఆయన యొక్క వర్తమానాన్ని వెంబడించుటలేదు గానీ జాక్సన్ గారిని మరియు ఆయన యొక్క అసత్య సిద్ధాంతాలనే వెంబడిస్తున్నావు.** ఇందుచేతనే వర్తమాన విశ్వాసులుగా మేమంతా అట్టి అబద్ధ, తప్పుడు సిద్ధాంతాలను వినుటకు ఇష్టపడుటలేదు. కావున మీరు మరలా వర్తమానమునకు మరలండి మరియు పశ్చాత్తాప పడండి పిమ్మట మీ క్రిందనున్న ప్రజలు కూడా విమోచింపబడతారు.

**21) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారు బ్రాన్‌హాం గారితరువాత వచ్చిన యెహోషువ కాడు అని డాల్టన్ బ్రూస్ వ్రాయటం సరికాదు ఎందుకనగా ఈ అంత్యకాలములో యెహోషువా రావాలని ప్రవక్త బ్రాన్‌హాం గారు ఏడు సంఘకాలముల వివరణ పుస్తకములో 256,257 పేజీలలో చెప్పియున్నాడు "ఇక్కడ స్పష్టముగా వ్రాయబడియున్నది ఇక్కడ జాగ్రత్తగా గమనించండి యెహోషువా సంఘమునకు రానైయున్న అంత్యకాల నాయకునికి సూచనగా ఉన్నాడు రంగము మీదకి వచ్చుటకు మనము ఎదురుచూచుచున్న ఆ యొక్క వ్యక్తి వచ్చుచున్నాడు" ఏడవ ముద్ర 404 పేరాలో బ్రాన్‌హాం గారు తన తరువాత రావలసిన జాక్సన్ గారికి పిరమిడ్‌లో వున్న వాక్య ప్రత్యక్షతను ఇచ్చియున్నాడు.

★ **<u>E.O.D.H</u> జవాబు:** మీరు మరలా మరలా పాడిన పాటే పాడుచున్నారు. ఎందుకనగా వాస్తవాలనుండి మీరు దూరముగా పరుగెత్తిపోయారు చెప్పినదే మరలా మరలా చెప్పుచున్నారు **"<u>జాక్సన్ యెహోషువా కాదు అయితే ఇతడు ఒక అబద్ధపు అపొస్తలుడు</u>".** మీరు ఉపవాసము లోనికి మరియు ప్రార్థన లోనికి వెళ్లి గడపండి, ప్రభువు దగ్గరకు నిజాయితీగా రండి. ఒకవేళ **మీరు జాక్సన్ యొక్క సిద్ధాంతములను స్త్రీ కొరకో, ధనము కొరకో లేక పేరు ప్రఖ్యాతల కొరకో చేస్తూ ఉన్నట్లయితే వాటిని విడిచిపెట్టమని నీకు చెప్పుచున్నాను మరియు డబ్బు కొరకు బిలాము వలే నిన్ను నీవు గుడ్డి వాడిగా చేసుకొనవద్దు.** నిత్యజీవము అనేది వెండి కన్నా, బంగారము కన్నా విలువైనది. నేను మారుమనస్సు పొందవలసినదిగా నిన్ను పిలుస్తున్నాను.

**22) <u>జి.జి. పురు॥ మాట:</u>** యెహోషువా అనగా యెహోవాయే రక్షకుడు అని అర్థము సంఘమునకు రానైయున్న అంత్యకాలపు నాయకునికి సూచనగా యున్నాడు అని ఇక్కడ స్పష్టముగా వ్రాయబడియున్నది. యెహోషువా సంఘమునకు రానైయున్న అంత్యకాలపు నాయకునికి సూచనగా యున్నాడు అని అంత్యకాలముల మోషే తరువాత రావలసిన యెహోషువాను గూర్చి వ్రాయబడియున్నది. బ్రాన్‌హాం గారు అంత్యకాలపు మోషే అయినప్పుడు, బ్రాన్‌హాం గారి తరువాత రావలసిన యెహోషువా జూనియర్ జాక్సన్ గారు కాడా? కావున జూనియర్ జాక్సన్ గారే ఈ అంత్యకాల యెహోషువాయై యున్నాడు. ఏడవ ముద్ర 404వ పేరాలో బ్రాన్‌హాం గారు తన తరువాత రావలసిన జాక్సన్ గారికి పిరమిడ్‌లో వున్న వాక్య ప్రత్యక్షతను ఇచ్చియున్నాడు. ఏడవ ముద్ర 404 వ పేరా చూడండి...

★ **<u>E.O.D.H</u> జవాబు:** నీవు ఒక పెద్ద నోరుకలిగిన వ్యక్తివిగా ఉన్నావు! ఎందుకనగా వాక్యమును ఎత్తిచూపించకన్నా **చెప్పినవిషయమే ప్రతీసారి చెప్పుచూ అరుస్తూ ఉన్నావు.** దానికి నీవద్ద ఏవిధమైన లేఖనము కూడా లేదు. నీవు చెప్పుచూ ఉన్నటువంటి విషయాలనే అనగా జాక్సన్ గారే యెహోషువా అని నీవు చెప్పుచూ ఉన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ నమ్మవలెనని అరుస్తూ ఉన్నావు. బుద్ధిలేనివాడా! దీనికి నేను ఇదివరకే సమాధానమిచ్చానుకదా. సత్యము కాని విషయాన్నే **నీవు నీ యొక్క వీణను పట్టుకొని మరలా మరలా అసత్యాన్ని మ్రోగిస్తున్నావు.**

**23) <u>జి.జి. పురు॥ మాట:</u>** జూనియర్ జాక్సన్ గారి కలలో చెప్పినవిధముగా, అక్కడ జరిగిన దానిని అతని (జాక్సన్) కొరకై అనువదించుటకై ప్రభువు నాకు ( బ్రాన్‌హాం) కు అనుమతించెను అని బ్రాన్‌హాం గారే ఈ పేరాలో చెప్పియున్నాడు గనుక ఈ అంత్యకాల యెహోషువా జాక్సన్ గారే అని చదువరులంతా గమనించాలి.

★ **<u>E.O.D.H జవాబు:</u>** చదువరులంతా మీ యొక్క మాటలు వినాలని కోరుకొనుట లేదుసార్! మీరు వర్తమాన విశ్వాసులందరి కొరకు మరియు సేవకులందరి కొరకు మాట్లాడుట లేదుగానీ నీ యొక్క ఆత్మ క్రింద భ్రమలోనున్న ప్రజలను మెప్పించుట కొరకు మాత్రమే మీరు మాట్లాడుచున్నారు. మేమంతా మీ యొక్క జాక్సన్ గారి సిద్ధాంతమును నమ్ముటలేదు మరియు మీ యొక్క పైనున్న ప్రశ్నలన్నింటికి మరియు ఆ యొక్క కల కొరకు కూడా నేను ఇదివరకే సమాధానమిచ్చాను. నీ వాదన ఎంతో మూఢత్వముతో నున్నది. **<u>ఆ యొక్క కల భావము, జాక్సన్ యెహోషువా అని అర్థము కానేకాదు.</u>** దానియొక్క సామాన్య అర్థమేమనగా ప్రవక్త గారు జాక్సన్ యొక్క కలను అనువదిస్తూ ఉన్నారు అని అర్థము అయితే **ప్రవక్త గారి అనువాదములో జాక్సన్ గారిని ప్రవక్త ఎన్నడూ యెహోషువా పరిచర్యలోనికి అనుమతించలేదు** కావున ఈ విషయములో నీవు ఇంగిత జ్ఞానాన్ని కలిగిఉండు.

**24) <u>జి.జి. పురు॥ మాట:</u>** ఇంకా ఏడు సంఘకాలముల వివరణ, పేజీ 257లో కూడా చూడండి. యెహోషువా దేవుని చేత పంపబడిన ప్రవక్త గనుక దేవుని యొక్క వాగ్దానములను ఎరుగును. కాబట్టి అతడు ఎదురుచూచెను దేవునియొద్ద నుండి స్పష్టమగు నిర్ణయము వచ్చువరకు అతడు ఎదురుచూచెను. కదలవలసిన సమయము వచ్చినపుడు దేవుడు తన సంపూర్ణ నాయకత్వమును యెహోషువా యొక్క చేతులలో ఉంచెను. ఎందుకనగా అతడు వాక్యములో నిలిచియుండెను.

★ **<u>E.O.D.H జవాబు:</u>** మీరు ఇచ్చిన ఈపై ప్రవక్త మాట అనేది జాక్సన్ గారిని గూర్చి మాట్లాడుట లేదు. <u>మీరు అతి బలవంతముగా జాక్సన్‌ను ఆ పరిచర్యలోనికి దూరుస్తున్నారు. కానీ ఆయన దానికి అమురుటలేదు (దూరుటలేదు). కావున సరిగ్గా ప్రవర్తించు! వాక్యమును వంకరచేయటం ఆపుచేయు లేనట్టయితే నీ ఆత్మను కూడా నీవు కోల్పోతావు.</u> (నీ యొక్క ఆత్మ నరకమునకు వెళ్లి నశించిపోతుందని అర్థము - తెలుగు తర్జుమాదారుడు).

**25) జి.జి. పురు॥ మాట:** ఈ 257వ పేజీలోని ఈ పేరాను బహు జాగ్రత్తగా గమనించండి కదలవలసిన సమయము వచ్చినప్పుడు దేవుడు తన సంపూర్ణ నాయకత్వమును యెహోషువా యొక్క చేతులలో ఉంచెను ఎందుకనగా అతడు వాక్యముతో నిలచియుండెను. యెహోషువాను దేవుడు నమ్మగలడు గానీ ఇతరులను నమ్మలేడు. <u>ఈ అంత్యదినములలో కూడా అదియే తిరిగి జరుగును.</u> చూశారా, ఈ అంత్యదినములలో మరలా యెహోషువా పరిచర్య కలదు. ఈ పరిచర్య జరిగించేది ఖచ్చితంగా జూనియర్ జాక్సన్ గారే ముమ్మాటికీ జాక్సన్ గారే.

★ **<u>E.O.D.H జవాబు:</u>** సరేనండి, ఇక్కడ ఈ ప్రదర్శన ద్వారా మీ యొక్క మూఢత్వము మరిఎక్కువగా బయలుపరచబడినది! **ఒకవేళ జూనియర్ జాక్సనే ఈ కాలపు యెహోషువా అయినచో మరి మనందరినీ వాగ్దాన దేశములోనికి నడిపించుటకు ఆయన ఇప్పుడు బ్రతికి ఉండాలికదా.** <u>ఎందుకనగా పాతనిబంధనలో ఇశ్రాయేలు ప్రజలను వాగ్దాన దేశములోనికి నడిపించేవరకు ఆ కాలపు యెహోషువా అంతవరకు బ్రతికేయున్నాడు కదా</u> పిమ్మట యెహోషువా అచ్చట గల ప్రజలందరికీ వారి వారి స్థానాలను, స్వాస్థ్యములను పంచిపెట్టాడు కదా. ఇప్పుడు **మీరన్నట్లుగా జాక్సన్ యెహోషువా వాగ్దాన దేశమునకు వధువు వెళ్లుటకు ముందుగానే ఎలా చనిపోయాడు?** కావున నీవు మాట్లాడుచున్నటువంటిది అతి బుద్ధిహీనత సిద్ధాంతము (Non Sense) నీవు ఒక పెద్ద మనిషివి. ఒకవేళ నీవు పెద్ద మనిషివి అయినచో నీ ప్రశ్నలకు నేను ఇచ్చిన ఈ సమాధానాలను ప్రజలందరికీ పంచిపెట్టుము. ఈ విషయములో నిజాయితీ లేనివాడిగా ఉండవద్దు. **ఎందుకనగా నీ యొక్క పోరాటములో నీవు నాతో ఓడిపోయావని నా ఈ సమాధానాల ద్వారా ప్రజలంతా తెలుసుకొనవలసియున్నది.** నిన్ను నీవు తగ్గించుకో, అప్పుడు దేవుడు నీకు కృపను అనుగ్రహిస్తాడు.

**26) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారు అన్యజనులకు ముఖ్య అపొస్తలుడుగా తనను తాను ప్రకటించుకున్నారని అయితే అది తప్పు అని డాల్టన్ బ్రూస్ విమర్శించాడు ( అయితే అతడు చెప్పినది సత్యమే ఎందుకనగా జాక్సన్ గారు అన్యజనులకు ముఖ్య అపొస్తలుడే ) ఎందుకనగా వధువు యొక్క పరిచర్యను గూర్చి ఏడు ముద్రల ప్రత్యక్షత గ్రంథం ప్రశ్న నెం:22వ ప్రశ్నకు జవాబుగా "ఎత్తబడుటకు ముందుగా క్రీస్తు యొక్క వధువు ఒక పరిచర్య కలిగి ఉండునా?" జవాబు- నిశ్చయముగా, ఇప్పుడు జరుగుచున్నది అదియే, చూశారా? క్రీస్తు యొక్క వధువు నిశ్చయముగా ఉన్నది. అది ఆ ఘడియకు చెందిన వర్తమానము. చూడండి, క్రీస్తు యొక్క వధువు నిశ్చయముగా, అపొస్తలులు, ప్రవక్తలు, బోధకులు, సువార్తికులు మరియు కాపరులు, వీరందరూ కలిసి ఆమెగా యుండెదరు. అది సరియేనా? అదియే క్రీస్తు యొక్క వధువు. నిశ్చయముగా,

ఆమెకు ఒక పరిచర్య గలదు, గొప్ప పరిచర్య, ఈ ఘడియ యొక్క పరిచర్య, అది చాలా దీనముగా ఉండును.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** జాక్సన్ ఈ యొక్క అంత్యకాలమునకు ముఖ్య అపొస్తలుడు ఎంతమాత్రము కానేకాదు. **నీవు పైన చూపించిన కొటేషన్ జాక్సన్ గారి పరిచర్యను గూర్చినది మాత్రము కాదు** అతని యొక్క పరిచర్యను గూర్చి ఏ లేఖనము గానీ వర్తమానములో ఏ కొటేషన్ గానీలేదు. ఒకవేళ నీవు అనుకున్నట్లుగానే, జాక్సన్ గారే అన్యజనులకు ముఖ్య అపొస్తలుడైనచో ప్రతీ అపొస్తలునికి ఒక సూచన ఇవ్వబడుతుంది ఉదా॥ సహో॥ పౌలు గారికి అలా సూచన ఇవ్వబడినది. **అయితే మీ జాక్సన్ గారి అపొస్తలత్వమునకు గురుతుగా ఇవ్వబడిన సూచన ఏమిటి??**

**27) <u>జి.జి. పురు॥ మాట:</u>** పైన నేను చెప్పిన కొటేషన్‌ను బ్రాన్‌హాం గారే స్పష్టముగా చెప్పియున్నారు కాబట్టి ఈ ఏడవ సంఘకాలములో, మొదటి సంఘకాలములో ఆగిపోయిన వధువు పరిచర్య తిరిగి కొనసాగించబడవలసి యున్నది. గనుక బ్రాన్‌హాం గారు ఐదు విధముల పరిచర్యను గూర్చి చెప్పియున్నారు. ఈ ఐదు విధముల పరిచర్య జరిగించుటకు అన్యజనులలోనుండియే అపొస్తలులు, ప్రవక్తలు,సువార్తికులు, కాపరులు, ఉపదేశకులు తప్పక రావాలి. గాన, అన్యజనులలోనుండి దేవుడు, అన్యజనుల ప్రవక్తయైన విల్లియం బ్రాన్‌హాంగారి ద్వారా వధువు యొక్క పరిచర్యను జరిగించుటకు జాక్సన్ గారిని అపొస్తలునిగా నియమించినాడు.

⋆ **<u>E.O.D.H జవాబు:</u> దేవుని ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారు తన యొక్క ఏ వర్తమానములో కూడా దేవుడు జాక్సన్ గారిని అపొస్తలునిగా నియమించినట్లుగా ఎక్కడా, ఎన్నడూ చెప్పలేదు. మరియు ప్రవక్త తాను విడిచిపెట్టిన పరిచర్యను కొనసాగించుటకు జాక్సన్ గారిని కొనసాగింపు పరిచర్యను చేయమని విల్లియం బ్రాన్‌హాం గారు ఎన్నడూ చెప్పలేదు.** నీ నేత్రములు తెరిచి సరిగ్గా చదువుము. మరియు ప్రవక్త గారి వచనములను వంకరము చేయుట ఆపివేయుము. మరియు ప్రవక్త చెప్పనిదానికి నీ స్వంత మాటలు, అనువాదములు జోడించి చెప్పవద్దు. ఆయన ఎక్కడ మాట్లాడుతాడో అక్కడ మాట్లాడుము, ఆయన ఎక్కడ నిశ్శబ్దముగా ఉంటాడో నీవు అక్కడ నిశ్శబ్దముగా ఉండుము. నీవు ఆంధ్ర రాష్ట్రము (A.P) లో నిజ విశ్వాసులను పొందుకొనలేవు మరియు అట్టిరకమైన భిన్నమైన ప్రదర్శనల కొరకు నీవు ఎక్కడ కూడా నిజ విశ్వాసులను సంపాదించలేవు.

**28) <u>జి.జి. పురు॥ మాట:</u> <u>జూనియర్ జాక్సన్ గారు కనిన అపొస్తలుని కల:</u>** నేను, సేవకుని పట్టాను పరిశీలిస్తున్నాను! దానిపైభాగములో వ్రాయబడిన కొన్ని అక్షరాల మీద నా దృష్టిపడింది. అది దృవీకరణ పత్రము అన్నట్లుంది. ఆ అక్షరాలు బ్రదర్ బ్రాన్‌హాం స్వహస్తాలతో వ్రాసి, ఆ ధృవీకరణ పత్రం పై భాగములో **"అపొస్తలుడు"** అన్న పదం పెద్ద అక్షరాలతో వ్రాయబడి ఉంది. క్రింది స్థలములో సమాచారము రేమండ్ జాక్సన్ దేవునిచే పిలువబడి, అభిషేకించబడి, సువార్త ప్రకటించుటకు అని సిరా పెన్నుతో వ్రాయబడిఉంది. ఆయన తన స్వహస్తములతో వ్రాసి, పరిచర్యకు అవసరమైన వాక్య రిఫరెన్సులు రాశాడు.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** జాక్సన్ యొక్క కల అనేది దేవుని నుండి వచ్చినది కాదు మరియు అది ఆయన చేసిన అనువాదము కూడా కాదు. జాక్సన్ నిజముగాఒక నిజ అపొస్తలుడైనచో, అతడు వాక్యమును మరియు ప్రవక్త యొక్క వర్తమానమును ఎంతమాత్రమును వంకర చేయడండి. **<u>ఏ ఒక్క అపొస్తలుడైనా పరిశుద్ధ గ్రంథములో ఒక కల ద్వారా నియమింపబడినట్లుగా నాకు చూపించండి?</u>** మీరు చూపించలేరు. మీరు మోసములోనున్నారు. మరియు నీవు లోతులోనికి మునిగిపోతూ, మునిగిపోతూ ఒక ఎండుగడ్డిని పట్టుకొని రక్షించు రక్షించు అని అరుస్తున్నావు మరియు **నీ మెదడులోనికి వచ్చిన ప్రతీ బుద్ధిహీనతను కూడా పద్ధతి పాడు లేకుండా, విచక్షణా రహితంగా, అడవి మనిషివలె వ్రాసేస్తున్నావు.** మారుమనస్సు పొందుము మరియు నీ హృదయమును తగ్గించుకొనుము. ఒకవేళ నీవు పశ్చాత్తాప పడి మరియు యదార్థముగా ఉన్నచో దేవుడు నీకు కృపను అనుగ్రహించునేమో!

**29) <u>జి.జి. పురు॥ మాట:</u>** లోక పద్ధతిలో సర్టిఫికేట్ క్రింద సంతకం, బిషప్ లేక ఆ సంస్థ అధ్యక్షుడు చేస్తాడు. కానీ దీనిమీద విల్లియం మారియన్ బ్రాన్‌హాం అని సంతకం ఉంది. కుడిచేతి పై భాగములో మూల మీద తారీఖు వేసేచోట ఆ లైసెన్స్ ఎప్పటినుండి అమలు అనగా ఆగష్టు 1, 1965 అని ఉంది. అనగా నేను కల కన్న గుఙ్ఞము కల బ్రదర్ బ్రాన్‌హాంకు వివరించిన రోజు. ఆయన ఆఫీసులో ఆయన నాకు ఆ గుఙ్ఞము యొక్క పోలిక నాకు వివరించాడు. కానీ చెయ్యవలసిన

పనిగురించి చెప్పలేదు. ఒక సంవత్సరం తరువాత, మరొక కలలో తారీఖు ఆయన సంతకంతో, నేను చెయ్యవలసిన పనిని వాక్యానుసారముగా చెప్పటం జరిగింది.

★ **E.O.D.H జవాబు:** జాక్సన్ యొక్క పరిచర్య లేఖనపూర్వకమైనదైనచో ఆయనకు సంబంధించిన లేఖనాలను చూపించమని నేను నీకు సవాలు చేస్తున్నాను. వాక్యమునకు తిరిగి తీసుకొని వెళ్లుటకు ప్రవక్త బ్రాన్‌హాం గారు మనకొరకు పంపబడ్డారు. ప్రతీ నిజ ప్రవక్త, నిజ అపొస్తలుడు మరియు నిజ బోధకుడు కూడా అదే చేస్తాడు. ఇదియును గాక ఒక ప్రవక్త వేరొక ప్రవక్తను అభిషేకించిన పిమ్మట ఆ ప్రవక్త లేక అపొస్తలుడు ఆ మొదటి ప్రవక్త చెప్పిన దానికి విరుద్ధముగా, అభిషేకించబడిన ఆ రెండవ ప్రవక్త లేక అపొస్తలుడు ఎక్కడైనా విరుద్ధముగా వెళ్లాడేమో నాకు చూపించుము. అలా నీవు నాకు చూపించలేవు. నీవు బయలుపరిచిన ప్రతీ బయలుపాటు ప్రదర్శనలో కూడా దేవుని వాక్యము నుండి దూరముగా వెళ్లిపోయావు అదియును గాక **దేవుని ప్రవక్తయైన విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారి మాటల కన్నా జూనియర్ జాక్సన్‌గారి మాటలనే నమ్ముటకు ఎన్నికచేసుకున్నావు.** అయితే లేఖనము చెప్పుచున్నదేమనగా ప్రతీ మనిషి మాట అబద్ధం గానీ దేవుని మాట మాత్రమే సత్యం. (అనగా ప్రవక్త గారి మాటలు దేవుని మాటలు అని, జాక్సన్ గారి మాటలు తన స్వంత అభిప్రాయములని అర్థం).

**30) జి.జి. పురు॥ మాట:** ఆ కలనుండి నేను తేరుకొన్నాక లేక మేలుకొనిన తరువాత నా హృదయము సంతోషముతో నిండిపోయింది. అంతేకాదు, వాక్యానుసారముగా నేను ఎక్కడ ఉన్నాను? నా పిలుపు ఏమిటి? అది దేవునికి ఇష్టమైన రీతిలో ఉండాలి, కానీ మనుష్యులకు కాదు. వారి మాట వినవలసిన పనిలేదు. ఇది నిజమని నాకర్థమయ్యింది.

★ **E.O.D.H జవాబు:** దేవుని ప్రవక్త మరియు లేఖనములు మనకు చెప్పినవేమనగా **కలలన్నియూ దేవుని నుండి వచ్చిన కలలు కాదు.** దీనిని బట్టి అర్థమగుచున్నదేమనగా జాక్సన్ పెద్దగారు వర్తమానము యొక్క ప్రాథమిక సిద్ధాంతాలలోను మరియు లేఖనము యొక్క ఎ, బి, సి, డి లలో కూడా స్థాపింపబడిలేరు. పిమ్మట ఆయన సంపూర్తిగా దేవుని ప్రవక్త సంఘుక్రమము మీద స్థాపించిన సిద్ధాంతములను అనగా అపొస్తలుడైన పౌలుగారు 1వ కొరింథీ పత్రికలో వరములను గూర్చి స్థాపించిన సిద్ధాంతమును జాక్సన్ గారు వ్యతిరేకించిరి. కావున జాక్సన్ గారు సంపూర్తిగా తనకు కలిగిన ఒక కల అనుభవం చేత తప్పుడు ప్రచారము చేసుకొని వర్తమానమును మరియు పరిశుద్ధ గ్రంథ లేఖనములనుండి కొన్ని లక్షల మైళ్ల దూరం పోయాడు. కావున పురుషోత్తం అను మీరు కూడా అటువంటి అబద్ధపు అనుభవాన్ని ఆధారము చేసుకొని దానికి వాక్యమును మరియు వర్తమానమునుండి మద్దతును చూపించలేక దూరంగా పారిపోయారు. కావున వాటికి ప్రవక్త గారి కొటేషన్ల మద్దతును చూపించండి లేదా పరిశుద్ధ గ్రంథ లేఖనములనైనా చూపించండి లేనిచో మారుమనస్సు పొందండి సార్. **మిమ్ములను క్షమించడానికి దేవుడు సిద్ధముగా నున్నాడు.**

**31) జి.జి. పురు॥ మాట:** గాన ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారు ఆగష్టు 1, 1965వ తేదీన జూనియర్ జాక్సన్ గారిని అన్యజనుల సంఘమైన లవొదికయ సంఘములో వధువు పరిచర్య జరిగించుటకు అన్యజనుల ముఖ్య అపొస్తలునిగా నియమించి సర్టిఫికేట్ కూడా ఇచ్చియున్నాడు.

★ **E.O.D.H జవాబు:** బోధకులకు ఇచ్చే ప్రతీ లైసెన్స్ సర్టిఫికేట్ కూడా దెయ్యము నుండే వచ్చినదని ప్రవక్త బ్రాన్‌హాం గారే చెప్పలేదా? అలాగే సత్యమునకు వచ్చిన పిమ్మట దేవుని యొక్క ఒక్క నిజ అపొస్తలుడు కూడా సర్టిఫికేట్, లైసెన్సును ఎన్నడూ పొందుకొనలేదు. కావున ఇట్టి కలలతో నిజ వర్తమాన విశ్వాసులను నీవు ఒప్పింపజేయలేవు అయితే **నీవు నమ్మినదానిని నీలా నీక్రింద మోసపోయిన కొద్దిమంది మాత్రమే నమ్ముతారు. కావున వర్తమానమును రక్షించు, మనిషిని రక్షించకు** (ప్రవక్త ద్వారా వచ్చిన వర్తమానమును కాపాడు, అంతేగానీ జాక్సన్ యొక్క తప్పుడు సిద్ధాంతాలను బలపరుస్తూ జాక్సన్‌ను కాపాడకు).

విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు జాక్సన్‌ను ఎన్నడూ అపొస్తలునిగా నియమించలేదు లేదా జాక్సన్ కూడా ఆ కలను ఆధారము చేసుకొని అలా చెప్పుకోలేదు అయితే నీవు గానీ లేక ఆయన గానీ ఒకవేళ అదే సత్యమైనచో దానిని లేఖనముల ద్వారా లేక వర్తమానము ద్వారా చూపించవలసియున్నారు. జాక్సన్ వర్తమానమును కొనసాగించే పరిచర్య కలిగిన వ్యక్తి కాదు **ఒకవేళ అతడు అలాగైనచో, అప్పుడు ఆయన ప్రవక్త యొక్క అడుగుజాడలలో ఉండేవాడు** మరియు వాక్యములో ఉండేవాడు అయితే ఇతడు అనేకమైన భిన్న బోధనలు చేసి దూరముగా వెళ్లిపోయాడు. అతని యొక్క భిన్న బోధనలన్నియు

మేము మా E.O.D.H ప్రచురణలలో బయలుపరిచాము.

**32) <u>జి.జి. పురు॥ మాట:</u>** గాన బ్రాన్‌హాం గారే జాక్సన్ గారని అపొస్తలునిగా నియమించినప్పుడు, జాక్సన్ గారిని అబద్ధపు అపొస్తలుడు అనడానికి ఈ డెవిల్‌టన్ బ్రూట్ ఎవడు? అసలు వీడికి జాక్సన్‌కు ఏమి సంబంధం? వీడు ట్రినిడాడ్‌లో విన్‌దయాల్ సంఘమును చీల్చినవాడు. విన్‌దయాల్ గారిని మోసగించిన వీడు ఎందరినైనా మోసగించగలడు. కనుక ఈ డెవిల్‌టన్ బ్రూట్ అబద్ధపు మాటలను ఎంత మాత్రము నమ్మకూడదని జి.జి. పురు॥ అను నేను ముఖ్య అపొస్తలుడైన జా॥ గారి పక్షముగా బహిరంగముగా తెలియజేయుచున్నాను.

★ **<u>E.O.D.H జవాబు:</u>** ఏమండి, నేను బోధించే ప్రతీ బోధన కూడా వర్తమానము ద్వారా మరియు లేఖనముల ద్వారా మద్దతునిస్తున్నాను. కావున దీనిని నీవు అవిశ్వాసపడినచో వర్తమానమును మరియు లేఖనములను అవిశ్వాసపడినట్లే. అపొస్తలుడైన జాక్సన్‌ను తిరస్కరించుటకు వీడు ఎవడు అని ప్రశ్నించావు అయితే అబద్ధపు అపొస్తలుని తిరస్కరించుటకు ఒక విశ్వాసికి కూడా హక్కు ఉన్నది. లేఖనములలో కొంతమంది విశ్వాసులు మొదటి సంఘకాల వర్తమానికుడైన పౌలుగారి యొక్క వర్తమానము ద్వారా అబద్ధపు అపొస్తలులను కనుగొని, వారిని అబద్ధపు అపొస్తలులని ఎరిగి వారిని తిరస్కరించలేదా? ఎందుచేతననగా వారి యొక్క వర్తమానికుడైన పౌలుగారు ఏదైతే బోధించాడో, ఆయన లేనప్పుడు వారి వద్దకు అపొస్తలుల వేషము వేసుకొని వచ్చినవారు పౌలు గారు బోధించిన దానిని బోధించలేకపోవుట చూచి ఆ కాలపు విశ్వాసులు వారిని అబద్ధపు అపొస్తలునిగా తిరస్కరించారు. కావున నేను కూడా ఆ యొక్క లేఖనముల ఆధారముతో జాక్సన్‌ను నిజ అపొస్తలునిగా తృణీకరిస్తున్నాను (ఎందుకంటే జాక్సన్ గారు బ్రాన్‌హాం ప్రవక్త గారు చెప్పినది చెప్పుట లేదు గనుక).

***ప్రకటన 2:2 <...నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొనువారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివనియు... >***

***గలతీ 1:6-8 <క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచిన వానిని విడిచి, భిన్నమైన సువార్త తట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది. అది మరియొక సువార్త కాదుగానీ, క్రీస్తు సువార్తను చెరపగోరి మిమ్మును కలవరపరచు వారు కొందరున్నారు. మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడగును గాక >.***

మిస్టర్ పురుషోత్తం గారు, నేను ట్రినిడాడ్‌లోగల పాస్టర్ విన్‌దయాల్‌గారి సంఘమును చీల్చానని, మోసగించానని మీరు ప్రచారం చేస్తున్నారు. అయితే నేనెన్నడూ ఆయన సంఘమును చీల్చలేదు మరియు ఆయనను మోసగించను లేదు అయితే ఆయనను ఆయనే మోసగించుకొనుచున్నాడు, నీవైతే జాక్సన్ ద్వారా మోసగించబడ్డావు.

**33) <u>జి.జి. పురు॥ మాట:</u>** డాల్టన్ బ్రూస్ జాక్సన్‌ను గూర్చి విమర్శించినదేమనగా, "మరియు ఈయన ఒక కొత్త కలను ఉపయోగించుకున్నాడు. మరియు ఆ కలలో కొంత భాగములు ఇతడే స్వయముగా అనువదించుకున్నాడు. అయితే దేవుని ప్రవక్త దానికి ఎన్నడూ అనువాదము చెప్పలేదు. జాక్సన్ గారు తాను అనువదించుకున్న కల భావమేదనగా కలలోనున్న అతని యొక్క గుఱ్ఱము వాక్యము యొక్క శక్తికి మాదిరిగా ఉన్నదట ఇతనికి లేఖనములను బయలుపరిచే అధికారమున్నదట, మరియు ఆ గుఱ్ఱము ఇతని యొక్క అపొస్తలిక పరిచర్యను సూచిస్తున్నదట. అని వ్రాసినాడు ఈ బ్రూస్ " అయితే జాక్సన్ యొక్క కల, పరిచర్య సత్యమే.

★ **<u>E.O.D.H జవాబు:</u>** ఇది సత్యము కాదండి ఇది ఒక అబద్ధం. నేను విమర్శించాను అని మీరన్నారు అవును గతములో మాత్రమే కాదుగానీ నేను ఇంకా విమర్శిస్తూనే ఉంటాను ఎందుకనగా దానికి నీవద్ద ఏవిధమైన లేఖన ఆధారం కానీ లేక ప్రవక్త యొక్క మాట కానీ ఏమీ లేదు. ఉంటే దానిని ప్రదర్శించు లేనిచో **బుద్ధిహీన అరుపులు, కేకలు ఆపివేయుము!** జాక్సన్ గారు కలలు కనుట నిజమే అయితే ఆ కలలకు అతడు అనువాదము చెప్పే వరము అతనికి లేదు ఎందుకగా కలలకు అనువాదము చెప్పే ప్రవక్త అప్పటికి ఇంకా జీవించేయున్నాడు. అయితే ప్రవక్త మహిమలోనికి వెళ్లిన పిమ్మటకూడా జాక్సన్ గారికి వచ్చిన కలలకు అనువాదము చేసుకొనుటకు జాక్సన్‌కి తనకుతానుగానే ఆ యొక్క వరములేదు. మరియు నేను మరలా చెప్పుచున్నదేమనగా **లేఖనములను అనువదించే అధికారము జాక్సన్‌కు లేదు.** ఎందుకనగా దేవుని ప్రవక్తతో ఆయనకు గల విభేదము మరియు ఆయన యొక్క కుప్పలు కుప్పలుగాన్ను భిన్నమైన బోధనలే దానిని చూపిస్తున్నది.

మేము వాటన్నింటిని మా E.O.D.H పుస్తకాలలో సాక్షాధారముగా వివరించాము.

**34) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారు తనకు తానుగా అనువదించుకున్న కల భావమేదనగా, కలలో ఉన్న అతని యొక్క గుఱ్ఱము వాక్యము యొక్క శక్తికి సాదృశ్యముగా ఉన్నదని ప్రవక్త బ్రాన్‌హాంగారే దానినెరుగదు అనే వర్తమానములో చెప్పియున్నాడు అంతేగానీ జాక్సన్ గారు చెప్పుకోలేదు. ఇది డెవిల్‌టన్ బ్రూస్ గారి పచ్చి అబద్ధం. అయితే అపొస్తలుడైన జూనియర్ జాక్సన్ గారిని మరియు ఆయన యొక్క అద్భుతమైన వర్తమానము యొక్క కొనసాగింపును నిరాకరింపవద్దని చదువరులను ప్రేమపూర్వకముగా బ్రతిమాలుచున్నాను... **ఇట్లు వధువు యొక్క కొనసాగింపు పరిచర్యలో మీ... జి.జి. పురుషోత్తం (గుంటూరు), ఆగష్టు- సెప్టెంబర్ 2013.**

★ **<u>E.O.D.H జవాబు:</u>** మిస్టర్ పురుషోత్తం, నీవు అబద్ధీకుడవని నీకు నీవుగానే నిరూపించుకున్నావు. ఎందుకనగా జాక్సన్ యొక్క దేవుని **ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారు ఆ విధానములో ఎప్పుడూ అనువదించలేదు. ప్రవక్త ఒకవేళ ఆ విధానములో అలా అనువదిస్తే ఆ యొక్క ప్రవక్త గారి కొటేషన్‌ను చూపించవలసినదిగా నేను మీకు సవాలు (ఛాలెంజ్) చేస్తున్నాను.**

జాక్సన్ గారి యొక్క తెల్లని గుఱ్ఱపు కలను పరిశీలించు ఏ సామాన్యమైన వ్యక్తి అయినా దానిని అర్థము చేసుకొనగలడు. ప్రవక్త గారికి దానితో సంబంధం లేదు మరియు జాక్సన్ మరియు నీవు చెప్పుచున్నరీతిగా ప్రవక్త ఆ కలకు ఎన్నడూ అలా అనువాదం చెయ్యలేదు. జాక్సన్ యొక్క కలను ప్రవక్త ఒక దర్శనములో చూచాడు. మరియు దానికి ఆయన అనువాదము కూడా చెప్పాడు అయితే **జాక్సన్ చెప్పుకొనుచున్నట్లుగా అటువంటి అర్థాన్ని ప్రవక్త ఎన్నడూ అనువదించలేదు. కావున దేవుని ప్రవక్త సత్యం, జాక్సన్ అసత్యం.** జాక్సన్ యొక్క కలలో రెండు తెల్లని గుఱ్ఱములు కలవు. ఇక పెద్ద గుఱ్ఱము మీద ప్రవక్త స్వారీ చేయుచున్నారు. మరియు ఒక చిన్న గుఱ్ఱము మీద జాక్సన్ స్వారీ చేయుచున్నారు.

★ ప్రవక్త యొక్క గుఱ్ఱము స్వారీ చేసుకొంటూ నేరుగా సూర్యునిలోనికి వెళ్లినది, అయితే జాక్సన్ కూడా తన గుఱ్ఱముతో సూర్యునిలోనికి వెళ్లుటకు ప్రయత్నించాడు గానీ చివరికి భూమికే వచ్చేశాడు.

# జి.జి పురుషోత్తం యొక్క సర్కిల్ నెం:12, అక్టోబర్ 2013 పత్రికకు E.O.D.H ప్రతిస్పందన-II

ప్రియమైన పురుషోత్తం పాస్టర్ గారికి,

నేను మరలా మీ యొక్క రెండవ పత్రికను చదివి సమాధానమిచ్చుటకు సిద్ధముగానున్నాను మరియు నీ రెండవ పత్రికను చదివినప్పుడు నాకు ఒక విషయం అర్థమయ్యింది, అది ఏమనగా జాక్సన్ పెద్దగారి భిన్నమైన బోధనలను మీరు వర్తమాన విశ్వాసులము మరియు సేవకులమైన మా అందరి గొంతులలోనికి బలవంతముగా ఎక్కించి రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు. జాక్సన్ గారి భిన్నమైన అబద్ధ బోధనల విషయములో మీ యొక్క గర్వము తారా స్థాయికి చేరియున్నది. మీరు ఒక గొప్ప కథానాయకుని వలే (హీరో) వలే మరియు నీ యొక్క మాసపత్రిక ప్రచురణలు గొప్ప శక్తివంతమైన ప్రచురణవలే **డంబములు చెప్పుకొనుచున్నారు** అయితే నీ యొక్క ప్రచురణలకు నేను ఇదివరకే ఇచ్చిన సమాధానాలన్నియు నీ ప్రచురణలు ఎలాంటివో సమాధానమిచ్చితిని మరియు బయలుపరిచితిని ఇదియును గాక నిన్ను మరియు నీ యొక్క జాక్సన్ గారిని ఇకముందు కూడా బయలుపరుస్తూ ఉంటాము. **<u>ఆఫ్రికా నుండి నీ యొక్క నాయకుడు (ఒమొబొరియొవొ) నీకంటా తెలివైనవాడు అయినప్పటికీ నా యొక్క ప్రచురణలు మరియు బయలుపాటు విషయములో అతడు నా విషయములో తన నోరు మూసుకొని నిశ్శబ్ధముగా కూర్చున్నాడని నీకు తెలుసా?</u>** నేను ఆయనకు చెప్పినదేమనగా నేను బయలుపరిచిన బయలుపాటులు (Expositions) ను ఏ ఒక్క వ్యక్తి కూడా ఛాలెంజ్ చేసి నన్ను జయించలేడని ఆయనకు నేను చెప్పాను అయితే అతడు (ఒమొబొరియొవొ) ఆ విషయము బాగుగా గుర్తెరిగి నా విషయములో నిశ్శబ్ధముగా నున్నాడు. అతనినే ఈ విషయం అడుగు.

మీరు లేఖనములను గానీ లేక వర్తమానమును గానీ ఉపయోగించుటలేదు అదియును గాక జాక్సన్ యొక్క

భిన్నమైన బోధనలను దేవుని వాక్యములోనికి మరియు ప్రవక్త యొక్క వర్తమానములోనికి నీవు బలవంతముగా దూర్చినా అది ఫిట్ కాదు. జాక్సన్ గారు ఆయన యొక్క వర్తమానమును కేవలం తన యొక్క ఏడు వర్తమానాలను ఆధారము చేసుకొని స్థాపించాడు అయితే ఆ ఏడు వర్తమానాలు కూడా భిన్నమైన బోధనలుగా ఉన్నవి. **మరియు జాక్సన్ గారి యొక్క సమస్త అనువాదములు అన్నియూ కూడా దెయ్యము నుండి మరియు సాతాను నుండి వచ్చినవైయున్నవి. మరియు వాటిని వెంబడించు ప్రజలు కూడా నరకమునకు నడిపింపబడుదురు.**

మిస్టర్ పురుషోత్తం గారు, మరలా చెప్పుచున్నాను ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యులు కాదు. మరియు ఈ యొక్క మీ సిద్ధాంతము గాడిద వలే ఎంతో గుడ్డిగా ఉన్నది. ఎందుకనగా ఆ ఉరుముల మనుషులలో ఒకవేళ కొద్దిమంది చనిపోయినచో జీవించిన మిగతా ఉరుముల మనుష్యులు వధువును ఎత్తబాటులోనికి ఎలా తీసుకొని వెళ్లగలరు? **ఆ ఏడు ఉరుములకు చెందిన ఏడుగురు మనుష్యులలో నీవు కూడా ఒక ఉరుమువా?** మీరు మీ యొక్క గర్వములో ఉండరాదు! మీరు నన్ను డెవిల్‌టన్ అని మరియు బ్రూట్ అని ప్రతిసారి ఎగతాళి మరియు పరిహాసం చేస్తూ ఒక పద్యము వలే (రైమ్) వల్లిస్తూఉన్నారు. అయితే అలా మీరు చెప్పటం మూలముగా నీవు నా యొక్క బోధనలను బయలుపరిచావని అర్థం కాదు మరియు **అలా చెప్పడం మూలముగా నీవు నీ యొక్క భిన్నమైన బోధనలకు సరియైన పోరాటం చేశావని అర్థం కూడా కాదు** మరియు నీ యొక్క సంబోధనా పదజాలం ద్వారా నీవు క్రైస్తవునివి కావని ఏ ఒక్క సామాన్య చదువరియైనా సులువుగా గ్రహించగలడు. ఇలా నీవు పిలవటం మాట్లాడటం దానిని ఆంగ్ల భాషలో క్లౌన్ గా పిలుస్తారు (అనగా సన్నివేశం మధ్య మధ్యలో వచ్చి జోక్‌లు వేసే జోకర్ అని అర్థం - తెలుగు సంపాదకుడు). కావున అటువంటిది నీవు చేసి నీకు నీవే చదువరుల నుండి సిగ్గు తెచ్చుకోకు మరియు ఒక మంచి కాపరిగా హుందాతనాన్ని కలిగిఉండు. నీవు మారుమనస్సు పొందుతావేమో నని నేను ఆశతో ఎదురుచూస్తున్నాను ఎందుకనగా నీవు మోసములో ఉన్నావు. అలా కానిచో జాక్సన్ యొక్క అబద్ధాలను నీవు నీ యొక్క స్వార్ధము, ధనము, స్త్రీలు మరియు పేరు ప్రఖ్యాతలు కొరకు ఉపయోగించుకొనవు. నీవు అలా చేయకూడదని నా నిరీక్షణ!

అయ్యా, మీరంతా ఉరుముల మనుష్యులు అయినచో మరియు ఆ ఉరుములు యొక్క ప్రత్యక్షత మీరు నిజముగా కలిగి ఉన్నచో మరప్పుడు విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు చెప్పినట్లుగా **"మీరు ఉరుముల శక్తిని పొందుకొన్నప్పుడు ఒక వందకోట్ల టన్నుల ఈగలను పిలిచినచో అవి వెంటనే వచ్చేస్తాయి"** ఇటువంటి మహాశక్తిని మీరు ఇప్పుడు ఎందుకు ప్రదర్శించలేకపోవుచున్నారు? (రిఫరెన్స్ ఏడు ముద్రల ప్రత్యక్షత గ్రంథము) మీరు ఉరుముల మనుష్యులయినచో, ఉరుముల ప్రత్యక్షత పొందుకున్నచో మూడవ లాగుడు యొక్క బల ప్రదర్శన మరియు పలుకబడిన మాటలో శక్తితో కూడిన పరిచర్య ఏది?చూపించండి! ఎందుకనగా జాక్సన్ గారు చనిపోయారు. అయితే ఆయన గారు జీవించి ఉండగా కూడా ఇటువంటి మహా శక్తిని ప్రదర్శించలేకపోయాడు మరియు **జాక్సన్ ఇతరులకు వాగ్దానము చేసినదేమనగా అటువంటి మహా శక్తితో కూడిన పరిచర్యను నెరవేర్చుటకు అనగా ఆ పరిచర్య వచ్చువరకు అతడు సజీవముగా జీవించే ఉంటాడని చెప్పాడు గానీ దానికి ముందుగానే మృతిచెందాడు.**

మీ యొక్క ఆఫ్రికా గురువుగారు ఆయన అనగా జాక్సన్ గారు విడిచిపెట్టిన నాయకత్వ పనిని స్వీకరించినట్లుగా చెప్పుకొనుచు జాక్సన్ యొక్క అనేక గుంపులలో ఒక గుంపునకు లేక తెగకు నాయకునిగా ఉన్నాడు మరియు ఆ యొక్క ఆఫ్రికా నాయకునికి నీవు భారత దేశములో ఒక ప్రతినిధిగా ఉన్నావు. అయితే మిస్టర్ పురుషోత్తం, **నీవు నీ యొక్క నోరు మూసుకొని మరియు నీ యొక్క బుద్ధి హీనతను మరియు భిన్నమైన బోధనలను మొరగటం ఆపివేయుము. నీవు శక్తి హీనుడవు మరియు ఒక మహాగొప్ప వేషదారివి ఎందుకనగా ఒకటి తప్పు అని తెలిసినప్పటికీ దానినే వెంబడిస్తున్నావు.**

నీ యొక్క ప్రచురణలు విషయములో నీవు ఎంతో గర్విస్తూ వ్రాస్తున్నావు అయితే నీ ప్రచురణలలోనున్న నీ యొక్క మాటలు నీలోనున్న గర్వానికి ప్రదర్శనలు. నీ యొక్క ప్రచురణలు అది సువార్త కానేకాదు. **నీ యొక్క భిన్నమైన బోధనలు అవి కేవలం అగాధము నుండి పాతాళము నుండి వస్తున్నాయి** మరియు అవి మాకు అవసరం లేదు. మరియు మీరు ఈ యొక్క రెండవ పత్రికలో కూడా జాక్సన్ గారి యొక్క భిన్నమైన బోధనల కోసము పోరాడుచు, పాడిన పాటే పాడుచూ, పాత పాటనే పాడుచూ, వల్లించినదే వల్లిస్తూ ఉన్నారు అయితే మీరు నిజముగా నాకు వాక్యముద్వారా మరియు కాల వర్తమానము ద్వారా నిరూపించగలిగినచో అది మాత్రమే సత్యమైయున్నది. అయితే నీవు అలా చేయక **ఒకే విషయమును పదే పదే**

**చెప్పుచున్నావు** కావున అది మంచి పద్ధతి కాదు. నీ ప్రజలతో నీవు మారుమనస్సు పొందుము. జాక్సన్ పక్షముగా నీవు వారితో అబద్ధాలు చెప్పావని వారికి తెలియజేయుము. అయితే నీలాంటి బుద్ధిహీన మనుషులతో మాట్లాడుచు, నీలాంటి బుద్ధిహీనమైన ప్రదర్శనలకు మరియు ప్రశ్నలకు సమాధానమివ్వటం నా విలువైన సమయాన్ని, కాలాన్ని నీతో వృథా చేసుకోవటమే అవుతుంది. జాక్సన్ గారు ముఖ్య అపొస్తలుడు అని ఒప్పింపజేయుటకు ఏ విధమైన మార్గము లేదు. అదియును గాక **జాక్సన్ ఒక ముఖ్య భిన్నమైన బోధకునికి మరియు ఒక ముఖ్య అబద్ధపు అపొస్తలునికి సరిగ్గా సరిపోతాడు.** మరియు అతనని మేము ఒక ముఖ్య అబద్ధీకునిగా కనుగొన్నాము. (ప్రకటన 2:2, II కొరింథీ 11వ అధ్యా॥ ).

ప్రభువు మీ యొక్క కన్నులను కాటుకతో విప్పునుగాక మరియు సత్యమును చూచులాగున మీ నేత్రములు తెరువబడును గాక అప్పుడు మీరు తిరిగి జన్మించెదరు మరియు కనీసం మీరు ఆత్మ యొక్క చిన్న తాకిడినైనా మీ హృదయములో స్పర్శించినచో మీ గర్విష్టి హృదయాన్ని తగ్గించుకుంటారు. అయ్యా, మీరు చాలా డంబము కలిగిన వ్యక్తి మరియు ఎంతో బుద్ధి శూన్యుడవు (Stupid) మరియు మీ యొక్క బుద్ధి శూన్యత వలే **ఇంతవరకు నేను ఎదుర్కొన్న వారిలో ఎవరునూ నా యెదుట నీ అంత బుద్ధిశూన్యతను ప్రదర్శించలేదు.** మీ స్వంత సంఘమంతటి యెదుట మీరు సిగ్గుమాలిన వారిగా లేరా? ఒకవేళ నీవు నిజముగా ఒక నాయకునిగా ఉంటే నీ ప్రశ్నలకు నా సమాధానాలను ఏమీ మార్పు చేయకుండా బయటకు పంపించుము.

మరియొక విషయమేమనగా నేను ట్రినిడాడ్‌లో గల పాస్టర్ విన్‌దయాళ్ గారి సంఘమును చీల్చినానని నీవు రెండుసార్లు చెప్పావు దీనికి నీవు ఒక్క ఆధారమైనా చూపించి నిరూపించమని నేను నీకు ఛాలెంజ్ విసురుతున్నాను! ఎందుకనగా అటువంటి ఆధారాలు నీవద్ద ఉంటే అది బహిరంగముగా సమస్త ప్రజలకు తెలియబడనివ్వండి లేదంటే నీవు సాక్ష్యాధారాలు లేకుండా మాట్లాడే ఒక పచ్చి అబద్ధాలకోరువు. పాస్టర్ విన్‌దయాళ్ గారు ఒక భిన్నమైన బోధకుడని నేను చాలా సంవత్సరాల క్రితం బోధించాను మరియు నా సంఘము ఎప్పుడు స్థాపితమయ్యిందో నీకు తెలుసా? నా సంఘము 1967వ సంవత్సరములో స్థాపితమైనది మరి నేను విన్‌దయాళ్ గారి సంఘమును ఎప్పుడు చీల్చాను??? పాస్టర్ విన్‌దయాళ్ గారే ఈ విషయమును ఒప్పుకోరు మరియు ఆయన కూడా నీవలే ఎన్నడూ మాట్లాడడు! ఆయన మరియు నేను సిద్ధాంతాల విషయములో ఒకరికొకరము విభేదించినప్పటికీ ఆయన నీలా మాట్లాడే వ్యక్తి కాడు. మరియు నేను నీకు సవాలు చేస్తున్నదేమనగా నేను పాస్టర్ విన్‌దయాళ్‌గారి సంఘమును చీల్చానని **ఆయన ద్వారా ఈ మాటలు చెప్పించగలవా???** ఒకవేళ నీవు అలా చెప్పలేకపోయినచో పాస్టర్: "రాన్‌మిలేవో" వలే నీవు కూడా ఒక పెద్ద అబద్ధీకుడవు. **ఈ విషయములో సాక్ష్యాధారము ఇమ్మని నేను నీకు ఛాలెంజ్ చేస్తున్నాను.** ఒక వేళ అలా నీవు నిరూపించలేకపోయినచో అప్పుడు అబద్ధ మనస్సాక్షితోను మరియు అబద్ధపు ఆత్మ తోను నీవు నీ యొక్క ప్రజలకు బోధిస్తుంటావని అర్థము.

**మిస్టర్ పురుషోత్తం, నీవు మారుమనస్సు పొందు! లేనట్లయితే సమస్త వర్తమాన ప్రపంచము నీవు ఒక భిన్నమైన అబద్ధ బోధకునిగా నిన్ను చూచేటట్లు నీ ముఖ చిత్రాన్ని (ఫొటోని) నా యొక్క వెబ్‌సైట్‌లో ఉంచబోవుచున్నాను!!** సమస్త జాక్సన్ గారి యొక్క విశ్వాసులు మరియు సేవకులు నిన్ను ఒక సిగ్గుమాలిన వానిగా అప్పుడు చిత్రీకరిస్తారు, ఎందుచేతననగా జాక్సన్ గారి భిన్నమైన బోధనలను రక్షించుటకు నీవే నాతో పోరాటం పెట్టుకొని జయించలేకపోయావు గనుక. **కావున మారుమనస్సు పొందుతావా లేక నీ ఫొటోను నా వెబ్‌సైట్‌లో ఉంచమంటావా ఏదో ఒక విషయం నీవు నిర్ణయించుకొని నాకు సమాధానమిమ్ము.**

# పురుషోత్తం యొక్క బుద్ధిహీనతకు డాల్టన్ బ్రూస్ గారి ప్రతిసవాల్ మరియు బయలుపాటు

1) **జి.జి. పురు॥ మాట:** జాక్సన్ గారు మరియు ఒమొబొరియోవొ గారు మరియు వారియొక్క సిద్ధాంతాలు కేవలం సాతాను నుండే వచ్చినవని మిస్టర్ డాల్టన్ బ్రూస్ వ్రాసినాడు.

⋆ **E.O.D.H జవాబు:** నీవు బుద్ధిహీనుడుగా మాట్లాడుచున్నావు. పైకి క్రిందికి వ్రేళాడుచూ మరియు గాలిలో ఏ

ఆధారము లేకుండా పోరాడుచున్నావు.

2) **<u>జి.జి. పురు॥ మాట:</u>** దేవుడే రేమండ్ జాక్సన్ గారిని ఆగష్టు 1, 1965వ తారీఖున ముఖ్య అపొస్తలునిగా నియమించాడు అయితే ఈ యొక్క డెవిల్టన్ బ్రూట్ అనేవాడు జాక్సన్ గారిని ముఖ్య అపొస్తలునిగా తృణీకరించుటకు ఎవడు మరియు ప్రజలను మోసగించుటకు వీడెవడు?

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** నీవు ఒక పచ్చి అబద్ధాన్ని చెప్పుచున్నావు మరియు నీ యొక్క మాటకు ఏవిధమైన ఆధారము గానీ లేక పదార్థముగానీ లేదు. ఎందుకనగా జాక్సన్ గారే తనకు తానుగా **ప్రవక్త విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు ఇచ్చిన అనువాదముతో విభేదించి తన స్వంత అనువాదమును తన కలకు జోడించుకున్నాడు.**

3) **<u>జి.జి. పురు॥ మాట:</u>** డాల్టన్ బ్రూస్ యొక్క ప్రచురణల గురుతు అయిన E.O.D.H అనేది నాశనకరమైన దెయ్యము యొక్క అంత్యకాలపు భిన్నబోధనలై ఉన్నవి అని అర్థము.

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** నీవిచ్చిన స్టేట్‌మెంట్‌కు మరలా ఏ విధమైన ఆధారము చూపించకున్నా నీవు బుద్ధిహీనుడుగా మాట్లాడుచున్నావు. నీవు నా మీద చేసిన దాడి ఎలా ఉన్నదనగా వాక్యాధారము మరియు ప్రవక్త యొక్క వర్తమాన పునాది లేదని చూపించుచున్నది మరియు **నీవు కోపముతో కూడిన ప్రవర్తన గలిగిన ఒక నామకార్థ క్రైస్తవుడవని లేక క్రీస్తు ఆత్మ లేని ఒక అన్యుడవని నీకు నీవే నీ కోపము ద్వారా నిరూపించుకొనుచున్నావు.** నేను నమ్ముచున్నదేమనగా నీలోపటనున్న నీ హృదయము నిన్ను గద్దించుచున్నదని కావున మారుమనస్సు పొందుము కావున ఆత్మ యొక్క ఒప్పుదలకు అవకాశమిమ్ము.

4) **<u>జి.జి. పురు॥ మాట:</u>** ఈ డాల్టన్ బ్రూస్ అనేవాడు ట్రినిడాడ్‌లోని విన్‌దయాళ్ గారి సంఘ సభ్యుడు. వీడు విన్‌దయాళ్ గారి సంఘమును చీల్చి, సంఘపతనానికి కారకుడైనవాడు. కావున ఈ మోసగాడి మోసమైన భిన్నబోధనలు గూర్చి మోసపోవద్దని అందరినీ అతి వినయముగా బ్రతిమాలుచున్నాను.

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** ఇది ఏ సాక్షాధారము లేని ఒక ఖాళీ అబద్ధం ఎందుకనగా ఈ భూ ప్రపంచము మీద లేక **ఆకాశము క్రిందనున్న ఏ మనిషీ కూడా ఈ అబద్ధాన్ని నిరూపించలేడు.** ఈ అబద్ధమును ఫిలిప్పీన్సుకి చెందిన ఒక భిన్నమైన అబద్ధ బోధకుడైన పాస్టర్ రాన్‌మిలేవో 2010వ సం॥లో ఈ అబద్ధాన్ని కనిపెట్టాడు.

★ **<u>రాన్ మిలేవో గారి మాట:</u>** విన్‌దయాళ్ గారు డాల్టన్ బ్రూస్ యొక్క మొట్టమొదటి సంఘకాపరి మరియు డాల్టన్ బ్రూస్ అతని క్రింద అనగా విన్‌దయాళ్ గారి క్రింద 14 సంవత్సరములు ఒక విశ్వాసిగా కూర్చున్నాడు అయితే పిమ్మట డాల్టన్ బ్రూస్, విన్‌దయాళ్ ని ఒక కాకి అని పిలిచాడు.

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** పై అబద్ధమును నేను మిస్టర్ రాన్ మిలేవోతో సవాలు చేసినప్పుడు మరియు అతడు చెప్పినది వాస్తవమైతే దానిని సాక్ష్యాధారాలతో నిరూపించమని నేను ఛాలెంజ్ చేసినప్పుడు దానికి అతనివద్ద ఏ విధమైన సాక్ష్యాధారాలు లేకపోవుటచేత వెంటనే అతడు దానిని తన యొక్క అంతర్జాలము (Website) నుండి తొలగించాడు గానీ ఆ యొక్క అబద్ధానికి మారుమనస్సు పొందినవాడు కాడు మరియు ఆ విషయమును గూర్చి ఇంకా ఎప్పుడూ మాట్లాడలేదు. అయితే ఈ విషయమును నీవు ఎక్కడనుండి పొందుకున్నావు? **<u>కావున ఈ విషయములో నా ఛాలెంజ్‌కు నీ ప్రతిస్పందన ఏమిటి?</u>** నీవు నిరూపిస్తావా లేక మారుమనస్సు పొందుతావా? నీవు నిజాయితీపరుడవా లేక అబద్ధికుడవా అనే విషయం నేను మరియు సమస్త ప్రపంచం మరియు ఆంధ్ర రాష్ట్రములోనున్న సమస్త వర్తమాన విశ్వాసులు మరియు సేవకులు నీవు ఎటువంటివాడవో ఈ విషయము ద్వారా ఇప్పుడు వారంతా తెలుసుకుంటారు ఎందుకనగా ***"ఇద్దరు ముగ్గురు సాక్షులు లేనిదే లేక సాక్ష్యాధారము లేకుండా ఒక పెద్ద లేక అధ్యక్షుని మీద నింద మోపకుము అని లేఖనములో వ్రాయబడి ఉన్నది"***. అయితే నేను జాక్సన్ గారిని భిన్నబోధకుడు అని పిలిచానంటే దానికి నేను పరిశుద్ధ గ్రంథ లేఖనముల నుండి మరియు ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారి వర్తమాన కొటేషన్స్ నుండి అనేకమైన సాక్ష్యాధారాలతో నిరూపించి జాక్సన్ గారిని భిన్నమైన బోధకుడు అని పిలిచాను. మరి మీరు నా విషయములో మారుమనస్సు పొందుతారా. మీ హృదయాన్ని తగ్గించుకొనండి సార్! నేను నీ యొక్క గురువుని అనగా జాక్సన్‌ని బయలుపరిచానని నీవు ఎంతో బాధపడుతూ అది నీకు బాధాకరమని తలంచి నా మీద ఎంతో ద్వేషాన్ని, పగ, కక్షను పెంచుకొని నన్ను <u>వాక్యముతో మరియు ప్రవక్త యొక్క వర్తమానముతో</u>

ఓడించుటకు బదులుగా నేను విన్‌దయాళ్ సంఘమును చీల్చానని అబద్ధాలను ప్రచారం చేసుకొనుచున్న గొప్ప అబద్ధపు పురుషోత్తం నీవు.

**5) జి.జి. పురు॥ మాట:** ముఖ్యముగా ఈ మోసగాడైన బ్రూస్ మోసపు వ్రాతలను ఖండించుటకే గ్రేట్ గాస్పెల్ (G.G) వారు పూనుకొని యున్నారు అని తెలియజేయుటకు ఆనందించుచున్నాము.

★ **E.O.D.H జవాబు:** నీ యొక్క పేరు గ్రేట్ గాస్పెల్ గా నీవు చెప్పుకొనుచున్నావు అయితే అది ఒక దేవదూషణ కరమైన సువార్త నామమని నీ యొక్క జీవితము ద్వారా నీవే నిరూపించుకొనుచున్నావు. మరియు నీవు నా యొక్క బోధనలను తప్పు అని ఎన్నడూ నిరూపించలేకపోయావు ఇకముందు కూడా నీకు అసాధ్యం లేక నీకు చేతకాదు. కావున నీ మాటలను మరియు నా సమాధానాలను ప్రజలందరికీ ప్రచురించు అప్పుడు **నీవు సరియైన వాడవా లేక నేను సరియైన వాడనా అని మన చదువరులే మనకు తీర్పు తీరుస్తారు.** అయితే నీవు అలా చెయ్యనిచో మారుమనస్సు పొందు.

**6) జి.జి. పురు॥ మాట:** అబద్ధపు అపొస్తలుడు, కొనసాగింపు పత్రికలో బ్రూస్, పాస్టర్ రేమండ్ జాక్సన్ గారు వర్తమాన విశ్వాసుల ద్వారా ఒక పెద్దగా పరిగణించబడ్డాడు అని వ్రాశాడు. వర్తమాన విశ్వాసుల ద్వారా పెద్దగా పరిగణించబడిన పెద్దపై అబద్ధపు అపొస్తలుడు జాక్సన్ అని వ్రాయవచ్చునా? అది వర్తమాన విశ్వాసులను మరియు అపొస్తలుడైన జాక్సన్ గారిని అవమానించుటయే కదా. కాదంటారా? నిశ్చయముగా అవమానించుటయై ఉన్నది.

★ **E.O.D.H జవాబు:** అయ్యా, నేను సంపూర్తిగా లేఖనముల ఆధారముగానే పోరాడుచున్నాను...

***ప్రసంగి 10:1 < బుక్కావాని తైలములో చచ్చిన ఈగలు పడుట చేత అది చెడువాసన కొట్టును; కొంచెము బుద్ధిహీనత త్రాసులో ఉంచిన యెడల జ్ఞానమును ఘనతను తేల గొట్టును... బుద్ధిహీనుని హృదయము అతని ఎడమ చేతిని ఆడించును >***

కావున జాక్సన్ గారు తన యొక్క పూర్వపు ఘనతను మరియు తన యొక్క పేరు ప్రసిద్ధులను తన యొక్క ప్రాచీన కలలకు తరువాత కాలములో **చెడువాసన తెచ్చుకొనిరి.**

కావున ప్రభువైన యేసు కూడా యూదా ఇస్కరియోతుని మొదటిలో అపొస్తలుడు అని పిలిచి తరువాత కాలములో అతనిని నాశనపాత్రుడు, మోసగాడు మరియు దొంగ అని పిలిచిన దానికన్నా నేనెక్కువగా ఏమీ పిలవలేదు. మరియు సర్వశక్తి గల దేవుడు నెబుకద్నెజరు అను రాజును మొదట్లో నా యొక్క సేవకుడు అని పిలిచి ( యిర్మియా 27:6) తరువాత కాలములో ఆ రాజును సమస్త ప్రపంచం ముందు ఎద్దు వలే గడ్డి తినేటట్లుగా చేసి అవమానపరచలేదా?

కావున మిస్టర్ పురుషోత్తం, నీవు దేవుని వాక్యమును అర్థము చేసుకొనుటలో అవగాహన లేని ఖాళీ వ్యక్తివి అని అర్థమగుచున్నది.

**7) జి.జి. పురు॥ మాట:** ఇతడు ది కంటెండర్ (The Conteder) అను పత్రికను నడిపేవాడు, అని బ్రూస్ వ్రాశాడు. ది కంటెండర్ అను పత్రికను ఎందుకు జాక్సన్ గారు నడిపాడో ఈ బ్రూట్‌కి తెలియదు. ఈ కంటెండర్ అను పత్రిక వాక్యానుసారమైనది. యూదా పత్రిక. 3వ, వచనంలో - పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించిన బోధనిమిత్తం పోరాడుడి అని వాక్యంలో వ్రాయబడియున్నది. పరిశుద్ధులు అనగా అపొస్తలులు. ఎఫెసి 3:5లో చూడండి. ఈ అంత్యదినములలో అన్యజనుల ముఖ్య అపొస్తలుడైన జాక్సన్ గార్కి, ఏడవ ముద్ర, 373వ. పేరా, 404వ. పేరాలో - బ్రాన్‌హాం గారు అప్పగించిన బోధకొరకై పోరాడు నిమిత్తము "ది కంటెండర్" అను పత్రికను, యూదా పత్రికలోని 3వ, వచనం ప్రకారము జాక్సన్‌గారు ప్రారంభించి, బ్రాన్‌హాం గారు అప్పగించిన బోధ కొరకు 39 సంవత్సరాలు పోరాడిన అన్యజనుల అపొస్తలుడు జూనియర్ జాక్సన్ గారు. ప్రపంచమంతటిలో బ్రాన్‌హాం గారి వర్తమాన పుస్తకములు వెళ్లిన ప్రతి స్థలమునకు కంటెండరు పంపబడినది. కంటెండరు, అనగా "పోరాడువాడు" అని అర్థం.

★ **E.O.D.H జవాబు:** ఈ కాలపు విశ్వాసము అనేది మలాకీ 4:5-6లోనున్న ఏలియా గారి ద్వారా పునరుద్ధరించబడినది. **ఒకవేళ జాక్సన్ పరిశుద్ధులకు ఒక్క సారే అప్పగింపబడిన బోధ లేక విశ్వాసము కొరకు పోరాడినచో అప్పుడు అతడు ఖచ్చితముగా ఈ కాలమునకు పంపబడిన ప్రవక్త వర్తమానము కొరకు పోరాడియుండేవాడు కదా**

మరియు ఈ కాలపు మనయొక్క దూత యొక్క సిద్ధాంతమును వ్యతిరేకించి యుండేవాడు కదా? కావున జాక్సన్ అనే వ్యక్తి ఏలియా గారి ద్వారా స్థాపింపబడిన లేక పునరుద్ధరింపబడిన విశ్వాసము కొరకు పోరాడలేదు సరికదా ఏలియా గారి ద్వారా స్థాపించబడిన విశ్వాసమును వంకరచేశాడు, జాక్సన్ తన యొక్క స్వంత బోధనలు ఉపయోగించుకొని ఈ కాల వర్తమానికుడు చెప్పినదానికి వ్యతిరేకముగా చెప్పుచూ ఆయన వంకర చేశాడు.

<u>**అయితే మా యొక్క E.O.D.H ఈ కాల వర్తమానికుడైన ఏలియా ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారి యొక్క వర్తమానమును మరియు పునరుద్ధరించబడిన విశ్వాసమును రక్షించుటకు నడుం బిగించినది**</u> అందుకే మేము ఏలియా ప్రవక్త యొక్క వర్తమానమునకు విరుద్ధముగా చెప్పిన జాక్సన్ గారి సిద్ధాంతాలను ఎండగట్టాము.

✶ E.O.D.H అనేది వాస్తవముగా ఈ కాలపు విశ్వాసము కొరకు పోరాడుచున్నటువంటిది అయితే పురుషోత్తం అనునీవు మాకు విరుద్ధముగా పోరాడుచున్నావు **నీ పోరాటము యొక్క ఉద్దేశమేమనగా నీ గురువుగారిని రక్షించుట కొరకు** మరియు వాక్యమును మరియు వర్తమానమును రక్షించుటకు బదులుగా ఒక మనిషిని రక్షిస్తున్నావు.

విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు ఆయన యొక్క ప్రత్యక్షతను ఎన్నడూ జాక్సన్ గారికి ఇవ్వలేదు. ఎందుకనగా జాక్సన్ గారు ప్రవక్త యొక్క ప్రత్యక్షతను తృణీకరించాడు. మరియు ప్రవక్త యొక్క స్థాపించబడిన సిద్ధాంతములయిన సంఘ క్రమము మరియు వివాహము - విడాకులు విషయాలలో జాక్సన్ విభేదించాడు **కావున జాక్సన్ గారు ప్రవక్తకు అవిశ్వాస పాత్రుడు.** "కొంచెములో అపనమ్మకముగా నున్నవాడు ఎక్కువలో కూడా అపనమ్మకముగా ఉంటాడు".

**8) <u>జి.జి. పురు॥ మాట:</u>** ఆగష్టు 1, 1965న జాక్సన్ గారు అన్యజనులకు ముఖ్య అపొస్తలునిగా ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారి ద్వారా నియమింపబడి కంటెండర్ అనే పత్రికను నడిపాడు.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** ఎవరు జాక్సన్‌ని నియమించారు?? ఆగష్టు 1, 1965 న ప్రవక్త ద్వారా జాక్సన్ నియమింపబడ్డాడు అనేది మహా బుద్ధిహీనమైన ప్రకటన. ఎందుకనగా ఆ దినమున ఆయన తన యొక్క తెల్లని గుఙ్రము యొక్క కలను ప్రవక్త వద్దకు తెచ్చాడు మరియు జాక్సన్ తన యొక్క నియామకాన్ని ప్రవక్త యొక్క మరణమునకు ముందు వరకు కలిగిలేడు గానీ మరణము తరువాతనే తనను తాను అలా ప్రకటించుకున్నాడు ఎందుకనగా ప్రవక్త మరణము తరువాత ఆయన ఒక అబద్ధపు కల కని ఆ కలకు తన యొక్క స్వంత అనువాదము జోడించాడు అయితే ఆ అనువాదమును ప్రవక్త ఎన్నడూ ఇవ్వలేదు.

✶ **ఒకవేళ కలలను అనువదించే వరాన్ని జాక్సన్ కలిగి ఉన్నచో మరప్పుడు జాక్సన్ తన కలను అనువదించమని, ప్రవక్త బ్రతికి ఉంటుండగానే ఆ కలను తీసుకొని ప్రవక్త వద్దకు ఎందుకు వెళ్లాడు??**

**9) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ తన కలల ద్వారా గొప్ప పేరు ప్రసిద్ధులు పొందాడు అని బ్రూస్ వ్రాసాడు. కలల ద్వారా గొప్ప పేరు ప్రసిద్ధులు పొందిన వాని గూర్చి తప్పుగా వ్రాయుట ఈ బ్రూట్‌కి తగునా? బ్రాన్‌హాం గారే జాక్సన్ కలలను మెచ్చుకుంటే, వీడికి అనగా డెవిల్‌టన్ బ్రూట్‌కి ఎందుకంత బాధ.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** అయ్యా, నేను జాక్సన్ మీద బాధ లేక అసూయతో లేను అంతేకాదు భిన్నమైన బోధనలు బోధించే ఏ బోధకుని విషయములో కూడా నేను అసూయపడను. అలా అసూయపడిన వాడు ఎవడైనా బుద్ధిహీనుడే. <u>**నీకులా మాట్లాడడానికి నేను ఒక నీచమైన మనిషిని కాదు సార్, నేను నీతిని గూర్చి బోధించే బోధకుడను మరియు నేను నిజాయితీ గల జీవితమును జీవిస్తున్నాను మరియు నాలుగు దశాబ్దములుగా (40 సంవత్సరములుగా) సర్వ ప్రపంచవ్యాప్తముగానున్న నా శత్రువులను ఛాలెంజ్ చేస్తున్నాను.**</u>

నీవు మరలా మరలా అదే బుద్ధిహీనతను వినిపిస్తున్నావు అయితే నేను నీ బుద్ధిహీనతను ఇది వరకే నా ముందు సమాధానాలలో నిరూపించాను. అయ్యా, తమరికి చెప్పుటకు ఏ విధమైన కొత్త విషయాలు లేదా దృఢమైన వాస్తవమైన విషయాలు లేనిచో మీ సహనాన్ని కాపాడుకొని నిశ్శబ్ధంగా ఉండండి. **చెప్పిన విషయాలే మరలా మరలా చెప్పడం ద్వారా నిన్ను నీవే మూఢునిగా చిత్రీకరించుకొనుచున్నావు.** నీవు వర్తమానము యొక్క ఏ నిజ విశ్వాసిని కూడా ఒప్పింపజాలవు ఎందుకనగా సమస్త వర్తమాన చదువరులంతా నీ విషయములో గ్రహించుచున్నదేమనగా <u>నీవు వర్తమానము కొరకు మరియు</u>

వాక్యము కొరకు లేక పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ కొరకు పోరాడుట కంటే జాక్సన్ గారి యొక్క తప్పుడు బోధనల కొరకే పోరాడుచున్నావు. నేను నమ్ముచున్నదేమనగా జాక్సన్ గారే బ్రతికి ఉంటే నీకులా గాక, విభిన్నముగా నా యొక్క బయలుపాటుకు ప్రతిస్పందించి ఉండేవాడు అయితే నీవు ఆయన ద్వారా మోసగింపబడిన ఒక గుడ్డి విశ్వాసివి.

10) **జి.జి. పురు॥ మాట:** జాక్సన్ గారు అనేక పరిశుద్ధ గ్రంథము యొక్క సంగతులను విజ్ఞాన శాస్త్రమును (Science) కు ముడిపెడుతున్నారు కావున ఇతడు 2వ కొరింథీ 11వ అధ్యాయము ప్రకారముగా మోసగాడైన పనివాడని ఈ బ్రూస్ వ్రాసినాడు.

★ **E.O.D.H జవాబు:** నేను వ్రాసినది నీవు అర్థము చేసుకున్నావు ఎందుకనగా ఈ క్రింది లేఖనము బాగా చదువు

***II కొరింథీ 11:13 < ఏలయనగా అట్టివారు క్రీస్తు యొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తలులను మోసగాండ్రగు పనివారునైయున్నారు>***

అయ్యా, క్రీస్తు యొక్క సమస్త మర్మములను బయలు పరుచుటకు మనకు ఈ సంఘకాలములో మన కాలవర్తమానికుడైన ఏలియా గారు అనగా విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు పంపబడ్డారు కావున అతనికి తప్ప మరి ఎవరైనా అతనికి విరుద్ధముగా బోధిస్తే అతడు మోసగాడైన పనివాడే మరియు జాక్సన్ వద్దకు ఎటువంటి దేవుని వాక్యము రాలేదు మరియు అతని బుద్ధిహీన బోధనలైన ఈ సృష్టికి పూర్వము వేరొక సృష్టి మొదలగు విషయాలకు ఎటువంటి ప్రవక్త కొటేషన్‌ల ఆధారమును లేదు.

11) **జి.జి. పురు॥ మాట:** సకల విజ్ఞానశాస్త్రములు బైబిల్‌లో నుండి వచ్చినవి కాదంటారా? భూగోళ శాస్త్రము, ఖగోళ శాస్త్రము, వృక్ష శాస్త్రము, జంతు శాస్త్రము ఈ విధముగా సకల శాస్త్రములు బైబిల్‌లోని మొదటి అధ్యాయములో లేవా? అయితే మరి అప్పుడు జాక్సన్ గారు బైబిల్‌ను విజ్ఞాన శాస్త్రము (Science) కు ముడిపెట్టుట తప్పు అని విమర్శించుట ఈ డెవిల్‌టన్ బ్రూట్ యొక్క అవివేకమే.

★ **E.O.D.H జవాబు:** నీవు నీ యొక్క బుద్ధిహీనతను అత్యున్నతముగా మాట్లాడుచున్నావు? నీవు **నీ యొక్క మనసును స్వాధీనపరచుకొనగల శక్తి ఉన్నచో** ఇప్పుడు అనువంటి బుద్ధిహీనతను ఆపివేయుము. అపుడు నీకు ఎక్కువ గౌరవం వస్తుంది.

సామెతలు 17:28 < ఒకడు మూఢుడైననూ మౌనముగా ఉండిన యెడల జ్ఞాని అని ఎంచబడును. అట్టివాడు పెదవులు మూసుకొనగా వాడు వివేకి అని ఎంచబడును. >

ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా విజ్ఞాన శాస్త్రం (Science) అనేది దెయ్యము నుండి వచ్చినది. జాక్సన్ గారి యొక్క సృష్టికి పూర్వం ఉన్న మనిషిని గూర్చిన సిద్ధాంతం అనేది ఒక మూగ సిద్ధాంతమైయున్నది. మరియు ఈ సిద్ధాంతం ఎలా ఉన్నదనగా విజ్ఞాన శాస్త్రపు సిద్ధాంతమైన మహా విస్ఫోటనం (Big Bang Theory) మరియు పరిణామ క్రమము (Evolution) అయితే ఇటువంటి Science సిద్ధాంతాలు అనేవి పరిశుద్ధ గ్రంథంలో నుండి వచ్చినవా? నాకు సమాధానం చెప్పుము? వాక్యం తెలియని అజ్ఞాని! What nonsense are You Speaking? నీవు నీ యొక్క మూఢ సిద్ధాంతములతో నా యొక్క 4 సంవత్సరముల మనుమరాలను కూడా ఒప్పించలేవు. **నీ కంటే నా మనుమరాలకే ఎక్కువగా తెలును. మరియు ఆమె నిన్ను సిగ్గుమాలిన వాడిగా చేయగలదు. సిగ్గుమాలిన వాడా!** నేను నిన్ను ఒక ప్రశ్న అడుగుచున్నాను, అదేమనగా నీవు ప్రవక్త వర్తమానాన్ని ఎక్కువగా చదువుతావా లేక మీ నాయకుని యొక్క సిద్ధాంతాలనే ఎక్కువగా చదువుతావా?

12) **జి.జి. పురు॥ మాట:** ఖగోళ శాస్త్రజ్ఞులు దేనిని బట్టి బాలుడైన యేసు నొద్దకు వచ్చారు. వారికి లేఖనం తెలియదు గాని (నక్షత్ర శాస్త్రం) ఖగోళ శాస్త్రమును బట్టి వారు ఆయనను నక్షత్రమును చూచి జ్ఞానులు రాలేదా? జ్ఞానులకు ధర్మశాస్త్రము తెలుసుగాని, ఖగోళ శాస్త్రం తెలియదు గదా, మరి ఇక్కడ బైబిల్‌కు ఖగోళ శాస్త్రానికి ముడిపడి ఉంది. దీనికి బుద్ధిహీనుడైన బ్రూట్ ఏమంటాడు. దీనిని బుద్ధిహీనుడా బ్రూస్, తెలుసుకో, జాక్సన్ గారిని విమర్శించటం కోసం ఏవేవో వ్రాతలు వ్రాయవద్దు. జాగ్రత్త బ్రూస్.

★ **E.O.D.H జవాబు:** నీవు మరియు నీ యొక్క వ్రాతలను గూర్చియే ప్రజలు జాగ్రత్తగా ఉండవలసియున్నారు.

ఎందుకనగా **నీ వ్రాతలే పిచ్చి వ్రాతలు. కారణమేమనగా నీ వ్రాతలకు వాక్యాధారం గానీ, వర్తమాన పునాది గానీ లేదు.** మన ప్రభువు ఇలా చెప్పియున్నాడు:

***లూకా: 12:56 < వేషదారులారా , మీరు భూమ్యాకాశముల వైఖరి గుర్తింప నెరుగుదురు; ఈ కాలమును మీరు గుర్తింపనెరుగరేల? >***

సమస్త ఖగోళ శాస్త్రము మరియు సమస్త విజ్ఞాన శాస్త్రము కూడా దేవుని వాక్యముతో విభేదించనంత వరకు అది అంగీకారయోగ్యం. తర్వాత అవి అంగీకార యోగ్యం కాదు. ఉదా॥ విజ్ఞాన శాస్త్రపు సిద్ధాంతాలైన మహా విస్ఫోటనం (ఒక పెద్ద ప్రేలుడు ద్వారా ఈ ప్రపంచం ఆవిర్భవించినదనే ఒక సిద్ధాంతం) మరియు జాక్సన్ యొక్క సృష్టికి పూర్వం వేరొక సృష్టి ఉ ందన్న మరొక సిద్ధాంతం దెయ్యం నుండి వచ్చినవి. మరియు వాటికి దేవుని వాక్య ఆధారం లేవు. ఒకవేళ జాక్సన్ గారు ప్రవక్త యొక్క వర్తమానాన్ని వివేచించియున్నట్లు అయినచో అతడు అటువంటి బుద్ధిహీన బోధన చేసియుండేవాడు కాదు.

<u>**13) జి.జి. పురు॥ మాట:**</u> జాక్సన్ గారు చెప్పిన సిద్ధాంతమైన మీరు ఫలించుడి అనే మాటను తీసుకొని శృంగారం అనేది దేవుని యొక్క నిజమైన ప్రణాళిక (పిల్లలను కనుటకు) అని జాక్సన్ చెప్పిన సిద్ధాంతమును భిన్న బోధగా బ్రూస్ చెప్పాడు. కానీ జాక్సన్ చెప్పినది నిజమే.

✶ <u>**E.O.D.H జవాబు:**</u> ఇది జాక్సన్ గారే తనకు తానుగా తన గత కీర్తి ప్రసిద్ధులకు కంపు తెచ్చుకున్నారు. ఆయన పరిశుద్ధ గ్రంథ లేఖనాలను మరియు దేవుని యొక్క ప్రవక్త చెప్పిన (Reproduction) (నిజ పునరుత్పత్తి కార్యక్రమం)నకు వ్యతిరేకముగా బోధించాడు. కావున ప్రవక్త సత్యం జాక్సన్ అసత్యం.

**14) <u>జి.జి. పురు॥ మాట:</u>** పరిశుద్ధ గ్రంథంలో ఉన్న ఏ ఒక్క మర్మమును కూడా బయలుపరచుటకు జాక్సన్‌కి అధికారంలేదు. అని వ్రాసినాడు. అయితే మత్తయి సువార్త 13వ అధ్యాయంలోని పరలోకరాజ్య మర్మములను దేవుడు జాక్సన్ గారికి బయలుపరచినాడు. అందువలన జాక్సన్ గారు ఆ మర్మములన్నింటినీ వివరముగా బోధించినారు. అయితే జాక్సన్ గారిని విమర్శించుటకు అసలు ఈ బ్రూస్ ఎవడు? బ్రూస్ దేవుడా?

✶ <u>**E.O.D.H జవాబు:**</u> అవును, జాక్సన్‌కు లేఖనములు బయలుపరిచే అధికారం ఏమీ లేదని మరియు మర్మములు బయలుపరిచే ప్రత్యక్షత ఏమీ లేదని నేను ఇదివరకే నిరూపించాను. ఎందుకంటే అటువంటి అధికారమును దేవుడు జాక్సన్‌కు ఎన్నడూ ఇవ్వలేదు. క్రీస్తు లేక **దేవుని యొక్క సమస్త మర్మములను అనగా పరిశుద్ధ గ్రంథంలో ఉన్న మర్మములను బయలుపరిచే అధికారం ఏడవ దూతకు తప్పించి ఇంకా ఎవరికైనా ఉన్నదేమో నాకు ఒక లేఖనమైనా చూపించగలవా??** నీ వల్ల కాదు. నీవు నీ యొక్క బుద్ధి హీనమైన భిన్నబోధతో ఒక్క వర్తమానము యొక్క నిజ విశ్వాసిని కూడా ఒప్పింపజేయలేవు.

**15) <u>జి.జి. పురు॥ మాట:</u>** బుద్ధిలేని బ్రూస్ నీ బుద్ధిహీనతనంతటినీ నీవే బయలుపరచుకొంటివి. బ్రూస్ నీ చేతనైతే, నీవు నిజమైన సేవకుడవైతే మత్తయి 13వ అధ్యాయంలో పరలోక రాజ్య మర్మములను బోధించగలవా? బ్రూస్.

✶ <u>**E.O.D.H జవాబు:**</u> ప్రవక్త మరియు ఈ కాల వర్తమానికుడు మత్తయి 13వ అధ్యాయంలోని మర్మములను అనగా గురుగులు మరియు గోధుమలను గూర్చిన మర్మములను ఇతర అనేక మర్మములను ప్రవక్త ఇదివరకే బోధించాడు. కావున ప్రవక్త గారి యొక్క సంఘకాలముల వాక్య వివరములు చదవండి. మరియు దానిలో విత్తువాని యొక్క దర్శనములు మొ॥ వాటిని గూర్చి ప్రవక్త వివరించారు. <u>క్రొత్త మర్మములు మరియు క్రొత్త ప్రత్యక్షతలు బోధించుటకు ప్రవక్త ఇంకా ఏమీ జాక్సన్‌కి విడిచిపెట్టలేదు.</u>

**16) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ వర్తమానం కోసం 39 సం॥ పోరాడిన యోధుడు. అటువంటి జాక్సన్ గారిని అబద్ధపు అపొస్తలుడని బ్రూస్ వ్రాసినాడు కావున జాక్సన్ గారిపై తప్పుడు వ్రాతలు వ్రాయుటకు సాతాను తన సంపూర్ణ అభిషేకమును బ్రూస్‌కి ఇచ్చినందున ఇతడు అబద్ధపు వ్రాతలు వ్రాయుట ప్రారంభించాడు. కావున బ్రూసే మోసగాడైన పనివాడైయున్నాడు.

✶ <u>**E.O.D.H జవాబు:**</u> జాక్సన్‌కి కొన్ని దశాబ్ధములుగా వర్తమానమును వంకర చేశాడు. ఆయన యొక్క వంకరలను E.O.D.H బయలుపరిచినది. నన్ను సాతానుడు అభిషేకించాడు అని నీవు అంటున్నావు అయితే నేను ఎల్లప్పుడూ తప్పులను

మరియు భిన్నమైన బోధనలను బయలుపరుస్తూ సత్యమును స్థాపిస్తూ ఉంటాను కావున సత్యమును స్థాపించే వ్యక్తిని సాతానుడు ఎలా అభిషేకించగలడు? No! కేవలం సత్యపు ఆత్మ మాత్రమే అలా చేయగలదు. కావున నీవు ఎంతో అంధుడుగా మాట్లాడుచున్నావో?

17) **జి.జి. పురు॥ మాట:** బ్రూస్ జాక్సన్ గూర్చి ఇలా విమర్శించాడు, "ఈయన ఒక క్రొత్త కలను ఉపయోగించుకున్నాడు. మరియు ఆ కలలో కొంత భాగమును అతడే అనువదించుకున్నాడు. అయితే దేవుని ప్రవక్త దానికి ఎన్నడూ అనువాదం చెప్పలేదు. జాక్సన్ గారు అనువదించుకున్న కల భావం ఏమనగా కలలో ఉన్న ఇతని గుజ్జము వాక్యము యొక్క శక్తికి మాదిరిగా ఉన్నదట. మరియు ఆ గుజ్జము అపొస్తలిక పరిచర్యను సూచిస్తున్నదంట మరియు లేఖనములు బయలుపరుచు అధికారం ఉన్నదంట" అని డాల్టన్ బ్రూస్ వ్రాశాడు.

★ **E.O.D.H జవాబు:** ప్రవక్త ఎన్నడుకూడా ఎక్కడా జాక్సన్‌గారికి అపొస్తలికి పరిచర్య అప్పగించినట్లు లేక మర్మములను బయలుపరిచే అధికారం ఇచ్చినట్లుగా అతని కలను గూర్చి ప్రవక్త ఎన్నడూ చెప్పలేదు. ఒకవేళ అలా ఉంటే అటువంటి కొటేషన్ ఇవ్వమని సవాలు చేస్తున్నాను. ఇవ్వగలవా?

ప్రవక్త అలా ఎన్నడూ చెప్పలేదు గానీ జాక్సన్ గారేతనకు తాను కొంత చెప్పుకున్నాడు, "జాక్సన్ యొక్క కలలో జాక్సన్‌కి ప్రవక్త యొద్దనుండి ఒక ఉత్తరము వచ్చినదంట. దానిలో ఒక బోధకునికి ఇచ్చే ఒక లైసెన్స్ పత్రం ఉన్నదంట. దానిలో అపొస్తలుడు అనే పదం ఉన్నదంట. పిమ్మట రేమండ్. M. జాక్సన్ దేవుని చేత పిలువబడి ఇప్పటి నుండి సువార్త ప్రకటించుటకు అభిషేకింపబడ్డాడంట" కావున ఈ యొక్క కలను ఆధారం చేసుకుని జాక్సన్ తన యొక్క అపొస్తలిక పరిచర్యను తన కలలు మీద స్థాపించుకున్నాడు.

**18) జి.జి. పురు॥ మాట:** ఈ డాల్టన్ బ్రూస్ వ్రాసినవన్నీ అబద్ధాలే. కలను జాక్సన్‌గారు స్వంతగా అనువదించలేదు. ఆ కలను బ్రాన్‌హాం గారికే చెప్పాడు. కలలో ఉన్న ఇతని గుజ్జము వాక్యపు శక్తికి ముంగుర్తు అని ప్రవక్త "దానినెరుగదు" అనే వర్తమానంలో చెప్పాడు. అయితే ఇటువంటి అబద్ధాలు వ్రాయటం బ్రూస్‌కి బాగా అలవాటు అయింది.

★ **E.O.D.H జవాబు:** జాక్సన్ గారి యొక్క కల విషయములో ప్రవక్త దేనినైతే చెప్పియున్నాడో ఆ విషయము పట్ల నాకు బాగా అవగాహన ఉంది సార్. మిస్టర్ పురుషోత్తం, మీరు ఒక విషయం గుర్తెరగండి. నేను చెప్పుచున్నవన్నీ వాస్తవాలు. మీరు చెప్పుచున్నవన్నీ అబద్ధాలు. **పురుషోత్తం నీవు ఒక మోసగాడివైన పనివాడవు మరియు నిజాయితీ లేని మనిషివి. ఎందుకనగా విల్లియం బ్రాన్‌హాం గారు జాక్సన్ యొక్క కలను అనువదించి మరియు జాక్సన్‌కి బ్రాన్‌హాం గారే అపొస్తలిక పరిచర్యను అప్పగించినట్లుగా మర్మములను బయలుపరిచే అధికారం ఇచ్చినట్లుగా నీవు తప్పుడు అనువాదం చేస్తూ, తప్పుడు వ్రాతలు వ్రాస్తూ నీ యొక్క చదువరులను మోసగిస్తున్నావు!** ఈ విషయములో నీవు చెప్పుచున్నదేమనగా ప్రవక్త "దానినెరుగదు" అనే వర్తమానంలో ఆ యొక్క అనువాదం చేశాడని చెప్పుచున్నావు. ఒకవేళ నీవు చెప్పుచున్నదే సత్యమైనచో ఆ వర్తమానం నుండి నీవు ఆ యొక్క కొటేషన్‌ను చూపించలేకపోవుచున్నావు? నీవు చూపించలేవు. కావున అబద్ధాలు చెప్పే నీవు మోసగాడవైన పనివాడవు.

★ జాక్సన్ గారే తన కలను తనకు తానుగానే అనువాదం చేసుకున్నట్లుగా చెప్పుకుంటూవుండగా - నీవు దానికి భిన్నంగా మాట్లాడుట విడ్డూరంగా ఉంది.

★ **జాక్సన్ యొక్క మాట:** నేను ఆ యొక్క కలను సహో॥ బ్రాన్‌హాం గారికి చెప్పాను... ఆయన నాతో చెప్పాడు... "సహో॥ జాక్సన్... ఆ యొక్క గుజ్జము వాక్యము యొక్క శక్తి అయి ఉన్నది..." నేను అచ్చటనుండి ఆదినమున వెళ్లిపోయిన తర్వాత నా మనసులో ఒక ప్రశ్న ఉండిపోయినది ఎందుకనగా గుజ్జము అంటే ఏమిటో ఆయన నాకు చెప్పాడు అయితే నేను చేయాల్సినది ఏమిటో ఆయన నాకు చెప్పలేదు.

...కాబట్టి లేఖనములను నేను పరిశోధించుట నేను ప్రారంభించాను నాకు నేనుగా ఆలోచించుకుంటున్నాను, వాక్యము మీద ఏదైనా అధికారము ఉన్నదేమో అని, ఎందుకనగా అది ఐదు విధములైన పరిచర్యతో దానికి ఏదో సంబంధం ఉన్నది గనుక.

**...అపొస్తుని కల.** ఈ కలలో నేను ఉత్తరములు పొందుకొనుటకు నేను నా యొక్క ఉత్తరములు పెట్టె దగ్గరకు వెళు ్లచున్నాను.

..."ఆయొక్క ధృవీకరణ పత్రము పైన బోధకునికి ఇచ్చే లైసెన్స్ సర్టిఫికేట్ అని వ్రాస్తూ అపొస్తలుడు అనే మాట ఉ న్నది. అచ్చట ఇలా ఉన్నది. రేమండ్. M. జాక్సన్ దేవుని చేత ఈ రీతిగా పిలువబడి సువార్త ప్రకటించుటకు అభిషేకించబడి ఉన్నాడు". (అపొస్తలుని యొక్క కార్యాలయము, పేరా - 1977)

✶ కావున మిస్టర్ పురుషోత్తం, నీకు కొంత మారుమనస్సు మోతాదు కావలసియున్నది. ఎందుకనగా నీవు మోసగాడివైన పనివాడవు.

**19) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారికి వచ్చిన కలను దేవుని ప్రవక్త జాక్సన్ గారు చెప్పుకొనుచున్న అనువాదమును ఎన్నడూ ప్రవక్త చెప్పలేదని బ్రూస్ వ్రాశాడు.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** అవును, అది ఖచ్చితముగా నిజమే. ఎందుకనగా దానిని నేను నా పైనున్న సమాధానంలో నిరూపించాను చూడు!

**20) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారికి వచ్చిన గుఙ్టపు కలను దేవుని ప్రవక్త ముందుగా దర్శనములో చూడలేదు. ప్రవక్త దర్శనములో చూచినది జాక్సన్ గారికి వచ్చిన పిరమిడ్ కలను మాత్రమే మరియు జాక్సన్ గారికి వేరొక కల వచ్చినది. ఈ రెండు కలల మధ్య డాల్టన్ బ్రూస్‌కి అవగాహన లేదు.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** నాకు ఆ యొక్క రెండు కలలను గూర్చి కూడా బాగా అవగాహన ఉన్నది నేను నీవు అనుకున్నట్లుగా అంత మూగవాడినేమీ కాదు నీవు మూగవాడివి గనుక జాక్సన్ గారి యొక్క సృష్టికి పూర్వము వేరొక మనిషి మరియు కోకల్లలుగా ఉన్న భిన్నమైన బోధను నీవు వెంబడిస్తున్నావు. దేవుడు ప్రవక్తలకు కొన్ని కలలను మరియు దర్శనములను ప్రవక్తలకు చూపించి వారికి ఆ అర్థాన్ని ప్రజలకంటే ముందుగానే బయలుపరుస్తాడు. ఉదా॥ దానియేలు మరియు నెబుకద్నెజరు యొక్క కలలను జ్ఞాపకము చేసుకో. నేడు కూడా విల్లియం బ్రాన్‌హాం గారితో అలాగే ఉన్నది. మీరు ప్రవక్త యొక్క వర్తమానమును బాగా చదివితే ఇది మీకు అర్థమవుతుంది కావున జాక్సన్ గారి యొక్క కలను దేవుడు అనువాదమునకై ప్రవక్తకు చూపించుట కూడా దేవునికి సాధ్యమే. నా భావము జాక్సన్ గారికి వచ్చిన కల జాక్సన్ గారికంటే ప్రవక్తకు ముందుగానే కల వచ్చినదని అర్థముకాదు ఎందుకనగా కల జాక్సన్‌కి వచ్చినతర్వాతే ఆ కలను దేవుడు ప్రవక్తకు చూపించాడు, ఇది నిజం" గానీ జాక్సన్ గారి యొక్క కలను గూర్చి ప్రవక్తకు జాక్సన్ గారు చెప్పకమునుపే దేవుడు ప్రవక్తకు దర్శనములో చూపించాడు అని అర్థం. (ఈ విషయమును తెలుగు తర్జుమాదారుడు తప్పుగా అర్థము చేసుకొని తర్జుమా చేశాడు ఎందుకనగా నా యొక్క ఒరిజినల్ ఇంగ్లీష్ సెంటెన్స్‌ను ప్రూఫ్ కొరకు నీవు పరిశీలించుకొనవచ్చును. E.O.D.H. BOOK NO: 12 పేజ 270, పేరా 3. The Prophet Saw his Dream by a vision before he gave the interpretation and never said what Jackson is now saying. (ఈ నా వాక్యమును తర్జుమాదారుడు, జాక్సన్ కంటే ముందుగా ప్రవక్త దర్శనములో ఆ కలను చూచాడు అనుకొని మిస్ అండర్‌స్టేండింగ్ చేసుకొని తర్జుమా చేశాడు అంతేగానీ ఈ కలను గూర్చి నాకు అవగాహన లేదు అని నీవు భావించనవసరం లేదు. అయితే తర్జుమాదారుడు తన మిస్‌అండర్‌స్టేండింగ్ కొరకు క్షమాపణ కోరుచున్నాడు)

**21) <u>జి.జి. పురు॥ మాట:</u>** ప్రవక్త తన గుఙ్టము ద్వారా నేరుగా సూర్యునిలోనికి స్వారీ చేసుకుంటూ వెళ్లిపోయాడు అయితే జాక్సన్ తన గుఙ్టముతో సూర్యునిలోనికి తాను కూడా వెళ్లుటకు ప్రయత్నించాడు గానీ, లోనికి వెళ్లలేక భూమిమీదకు తిరిగి వచ్చేశాడు అని బ్రూస్ వ్రాసాడు.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** నేను దానిని గూర్చి చెప్పుచున్నదేమనగా జాక్సన్‌గారి యొక్క తెల్లని గుఙ్టము యొక్క కలను పరిశీలించినచో ఎవరైనను ఒక విషయము బాగా అర్థముచేసుకొనగలరు అదేమనగా అపొస్తలుడైన **జాక్సన్ ఆ యొక్క కలను గూర్చి ప్రదర్శించుకున్నట్లుగా ప్రవక్త ఎన్నడూ అలా అనువదించలేదు.** అయితే ప్రవక్త జాక్సన్ గారి యొక్క కలను ఒక దర్శనములో చూశాడు (ప్రవక్త ఆ కలకు అనువాదము ఇచ్చుటకు జాక్సన్ ఆ కలను చెప్పకముందుగానే ఆ కలను దర్శనములో చూశాడు). అయితే ఆయన ప్రవక్త చెప్పిన అనువాదము గాక వేరొక అనువాదము చెప్పుకున్నాడు. దేవుని ప్రవక్త

మాత్రము ఎన్నడూ అలా చెప్పలేదు. కావున జూనియర్ తప్పు ప్రవక్త ఒప్పు. రెండు తెల్లని గుఱ్ఱములు ఆ కలలో ఉన్నవి అయితే ఒక పెద్ద గుఱ్ఱము మీద ప్రవక్త గారు స్వారీ చేయుచుండగా ఒక చిన్న గుఱ్ఱము మీద జాక్సన్ గారు స్వారీ చేయుచున్నాడు. ప్రవక్త యొక్క గుఱ్ఱము నేరుగా సూర్యునిలోనికి వెళ్లిపోయినది కానీ జాక్సన్ గారు తన యొక్క గుఱ్ఱమును ప్రయత్నించారు గానీ అది తిరిగి భూమిమీదకు వచ్చేసింది.

పిమ్మట ఆయన ఇంకొక కలగన్నాడు మరియు ఆ కలకు మరికొంత స్వంత అనువాదం చేసుకున్నాడు. ఆ కలలో ప్రవక్త అతనికి బోధకుని యొక్క ఒక అంగీకార పత్రం ఇచ్చాడంట. ప్రవక్త ఆ కల విషయములో మౌనముగా ఉన్నప్పటికీ **జాక్సన్ దానిని స్వంతగా అనువదించుకున్నాడు.** ప్రవక్త ఆయనకు చేయవలసిన పనిని అనగా మంచి గానీ లేక చెడు గానీ చెప్పలేదు. ప్రవక్త ఎందుకు అతనికి చెప్పలేదు సరికదా వాక్యముతో నిలిచి ఉండమని చెప్పాడు? **అలా ఎందుకు చెప్పాడనగా జాక్సన్ యొక్క భిన్నమైన బోధనల యొక్క బయలుపాటును మనము చూచినప్పుడు ప్రవక్త ఆ విషయమును ముందుగానే వివేచించి చెప్పినట్లుగా గ్రహించగలము.** మరియొక కలను అతడు అనువదించుకున్నాడు ఆ కలలో ప్రవక్త జాక్సన్ గారిని తన కొరకు వెళ్లి మాట్లాడవలసినదిగా జాక్సన్‌కు చెప్పాడంట. ప్రవక్త ఈ విషయాన్ని జాక్సన్‌కు రెండుసార్లు చెప్పినప్పటికీ జాక్సన్ గ్రుడ్డిగా ప్రవక్తను తృణీకరించాడు మరియు ఆయన వెళ్లి ఈ ప్రసంగాలను నేను చెప్పగలను అని ప్రవక్తకే తిరిగిచెప్పాడు (ఈ ప్రసంగాలు అనగా జాక్సన్ యొక్క ఏడు స్వంత వర్తమానాలు) ప్రవక్త ఆయనకి కలలో అనుమతిని ఇచ్చియున్నట్లుగా జాక్సన్ గారే చెప్పుకున్నాడు గాని ప్రవక్త చెప్పలేదు.

**22) <u>జి.జి. పురు॥ మాట:</u>** బ్రూస్‌కి అసలు బుర్రుందా? బుర్రుంటే అర్థం చేసుకొనేవాడు. ప్రవక్త తన గుఱ్ఱము ద్వారా నేరుగా సూర్యునిలోనికి స్వారీ చేసుకుంటూ వెళ్లిపోయాడు. అనగా మహిమలోనికి వెళ్లిపోవుటయై ఉన్నది. ప్రవక్త పరిచర్య ముగించబడినది మరియు అక్కడనుండే మరియొక చిన్న గుఱ్ఱము జాక్సన్ గారి కొరకు వచ్చినది అనగా బ్రాన్‌హాం గారి తర్వాత జాక్సన్ గారి వాక్య పరిచర్య ప్రారంభం అని అర్థం. అలాంటప్పుడు జాక్సన్ గారు ఎట్లు సూర్యునిలోనికి అనగా మహిమలోనికి స్వారీచేసుకుంటూ వెళ్తాడు. జాక్సన్ గారి అపొస్తలుని పరిచర్య భూమి మీద జరుగవలసి యుండగా, ఎట్లు సూర్యునిలోనికి గుఱ్ఱం వెళ్తుంది.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** నేను బాగా గ్రహన శక్తిని కలిగియున్నాను. ఎందుకనగా కలలకు అనువాదము చెప్పే అధికారము నీకు కూడా లేదు. మిస్టర్ పురుషోత్తం, **ఏ అధికారముతో ఆ యొక్క కలను నీవు అనువాదం చేస్తున్నావు??** ఆ యొక్క అనువాదము జాక్సన్ గారు చెప్పారా లేక నీవే ఒక ప్రవక్తలా భావించి ఆ కలను అనువదిస్తున్నావా? నీవు ఒక అబద్ధీకునిగా ఉండవద్దు మరియు జాక్సన్‌కు సరిపోని ఒక పరిచర్యను ఇచ్చుటకు నీవు ప్రయత్నించుచున్నావు. **<u>నీవు అనుకొనుచున్నట్లుగా జాక్సన్ మరియు ఆయన యొక్క గుఱ్ఱము (WMB) తరువాత కొనసాగించవలసిన పరిచర్య అయినచో "ఇప్పుడు జాక్సన్ మరియు తన యొక్క గుఱ్ఱము ఎక్కడ ఉన్నది?" ఎందుకనగా జాక్సన్ నిద్రించాడు కదా? అయితే ఇప్పుడు ఆ గుఱ్ఱము పరలోకములో ఉన్నదా లేక భూమిమీదనున్నదా?</u>** (Stop Talking Foolish NonSense Sir). సమాధానం చెప్పగలవా?

**23) <u>జి.జి. పురు॥ మాట:</u>** <u>దేవుని ప్రవక్త జూనియర్ జాక్సన్ గారికి మంచిగానీ, చెడుగానీ ఏ విధమైన పనిగానీ</u> చేయమని చెప్పలేదు సరికదా నీవు వాక్యముతో నిలిచి ఉండు అని హెచ్చరించాడు. ఎందుకని? అతని యొక్క భిన్నబోధనలు గూర్చియే అలా చెప్పియున్నాడని బ్రూస్ వ్రాసినాడు.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** జాక్సన్ ఒకవేళ వాక్యముతో నిలిచి ఉన్నచో అతడు ఖచ్చితముగా నిలిచి ఉండేవాడు మరియు ఈనాడు నీవు మద్దతిస్తున్నటువంటి జ్ఞానము లేని ఇట్టి భిన్నమైన బోధనలను బోధించి ఉండేవాడు కాదు.

**24) <u>జి.జి. పురు॥ మాట:</u>** బ్రూస్‌కి ఈ విషయముల పట్ల అవగాహన లేదు ఎందుకనగా అనేకమంది వాక్యమునకు అవతల వైపుకు వెళ్లిపోవుచున్నారు గనుక జాక్సన్, నీవు వాక్యముతో నిలిచి ఉండు అని ప్రవక్త చెప్పాడు దాని యొక్క అర్థము ప్రవక్త జాక్సన్‌ని లేక ఆయన యొక్క బోధనలను గద్దించునట్లుగా అర్థము కాదు. ఎందుకనగా జాక్సన్ గారు ఎన్నడూ ఏ విధమైన భిన్నమైన, తప్పుడు బోధనలను బోధించలేదు.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** నేను మాట్లాడుచున్నటువంటిది సత్యమై ఉన్నది ఎందుకనగా ప్రవక్త బ్రతికి ఉంటుండగానే

జాక్సన్ ప్రవక్తతో కొన్ని సిద్ధాంతాల విషయములో విభేదించి, ప్రవక్తకు విరుద్ధముగా భిన్నమైన బోధనలను బోధించాడు మరియు ప్రవక్త మరణము తరువాత కూడా బోధించాడు. ఇవన్నియూ మేము మా యొక్క (E.O.D.H) పుస్తకాలలో ప్రచురించి ఇదివరకే నిరూపించాము.

**25) <u>జి.జి. పురు॥ మాట:</u>** బ్రూస్‌లో వున్న సాతాను, దైవజనుడైన జాక్సన్ గారి సత్యబోధను, భిన్నమైన బోధలు అని బ్రూస్ చేత వ్రాయించాడు. పాపం బ్రూస్‌కి ఏమీ తెలియదు. తన తండ్రియైన సాతాను ఏమి చెబితే బ్రూస్ దానినే వ్రాశాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** నీ యొక్క ఎగతాళి మాటలను చూస్తుంటే **నాతో పోరాడుటకు నీవద్ద వాక్యము లేదుగనుక ఇక పరిహాసం చేయడమే నీపనిలా ఉన్నది.** సాతాను యొక్క అభిషేకం ఒక మనిషిని నేరుగా వాక్యములో ఉంచలేదు. యేసుచెప్పినదేమనగా, సాతానుడు ఆదినుండి వాడు సత్యమందు నిలిచిన వాడు కాడు నీవు లేఖనములు చదువుచున్నావా? **నేను నీ యొక్క ఆత్మ పట్ల ఎంతో కనికరము చూపించుచున్నాను.** కావున మారుమనస్సు పొందుము. నీకు నీవే బుద్ధిహీనునిగా ప్రదర్శించుకుంటున్నావు.

**26) <u>జి.జి. పురు॥ మాట:</u>** బ్రూస్ వ్రాసినదేమనగా జాక్సన్‌ను, ప్రవక్త హెచ్చరించినప్పటికీ ప్రవక్త మాటలను మొద్దుగా తృణీకరించి పెడచెవినిపెట్టాడు. మరియు తిరిగి ప్రవక్తకే సమాధానం చెప్పి వీటిని నేను బోధించగలను అని చెప్పాడు. (ఆయన యొక్క ఏడు స్వంత వర్తమానాలను సూచిస్తూ) అయితే ప్రవక్త అతనికి సంఘ క్రమాన్ని గూర్చి బోధించమని అనుమతించాడు అని బ్రూస్ వ్రాసాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** నిశ్చయముగా అది వాస్తవము. జాక్సన్ తన యొక్క స్వంత కలకు తన స్వంత అనువాదమును పెట్టుకున్నాడు మరియు ఈ విషయమును ఇదివరకే నేను ఎన్నోసార్లు నిరూపించాను అలాగే మా యొక్క (E.O.D.H) ప్రచురణలలో ఇదివరకే అవన్నియూ భిన్నమైన బోధనలని నిరూపించాము. ఏడు గొప్ప మర్మములుగా చెప్పుకొనుచున్నటువంటి **జాక్సన్ గారి యొక్క ఏడు వర్తమానములు దెయ్యము యొక్క మర్మములైయున్నవి** ఎందుకనగా అవి మలాకీ 4లోనున్న ప్రవక్త విలియం బ్రాన్‌హాం గారికి ఇది వరకే బయలుపరచబడిన వాక్య ప్రత్యక్షతకు పరస్పర విరుద్ధముగా ఉన్నవి గనుక.

**27) <u>జి.జి. పురు॥ మాట:</u>** అసలు బ్రూస్‌కి పై విషయాలపై అవగాహన లేదు. ప్రవక్త ఇతనిని ప్రవక్త కొరకు వెళ్లి మాట్లాడవలసినదిగా ప్రవక్త ఇతనికి చెప్పినట్లుగా ఇతను ఆ కలను స్వంతగా అనువదించుకున్నాడు. అని బ్రూస్ వ్రాసాడు. అయితే ఏ కల ఎప్పుడు వచ్చిందో ఈ బ్రూట్‌కు తెలియదు. ఈ కల వచ్చింది బ్రాన్‌హాం గారు చనిపోయిన తరువాత, 1966 మార్చి నెలలో వచ్చింది.

★ **<u>E.O.D.H జవాబు:</u>** నేను ఆ కల విషయములో చాలా అవగాహనతో ఉన్నాను ఎందుకనగా ఆ కల జాక్సన్ గారికి సాతాను వద్దనుండి వచ్చినది అది ప్రవక్త మరణము తరువాతనే వచ్చినది. ఎందుకనగా ప్రవక్త జీవించిఉండగా ఆ కల అతనికి వచ్చినచో, జాక్సన్ ఖచ్చితముగా ఆ కల యొక్క భావము కొరకు ప్రవక్త వద్దకు పరుగెత్తి ఉండేవాడు **ఎందుకనగా కలలకు అనువాదము చెప్పుటకు జాక్సన్‌కి వరము లేదు గానీ విల్లియం బ్రాన్‌హాం గారికే ఆ వరము ఉన్నదని జాక్సన్‌కు తెలుసుగనుక.** అయితే ఈ కల ప్రవక్త బ్రతికి ఉంటుండగా వచ్చినచో జాక్సన్ చెప్పుకొనుచున్నటువంటి లేఖన విరుద్ధమైనటువంటి అనువాదమును ప్రవక్త చెప్పి ఉండేవాడు కాదు.

**<u>28) జి.జి. పురు॥ మాట:</u>** బ్రదర్ జాక్సన్ గారు తన యొక్క కలను గూర్చి ఈ రీతిగా చెప్పారు "నేను బ్రదర్ బ్రాన్‌హాం గారు చనిపోయిన తరువాత అనగా 1966 మార్చి నెలలో నేనొక కల కన్నాను. ఒక మైదానములో నేను నడుస్తుండగా, బ్రదర్ బ్రాన్‌హాం గారు నా దగ్గరకు నడిచివచ్చారు. ఆయన నా దగ్గరకు రాగానే నాతో ఇలా అన్నాడు సహో॥ జాక్సన్, నీవు వెళ్లి నాకు బదులుగా మాట్లాడు అని చెప్పారు. అయితే నేను వీలుకాదు అన్నాను. ఎందుకు వీలుకాదు అని ఆయన నాతో అన్నాడు? ఎందుకనగా ప్రజలు నన్ను నమ్మరు అని చెప్పాను! మరలా రెండవ సారి ఆయన సహో॥ జాక్సన్ నీవు వెళ్లి నాకు బదులుగా మాట్లాడు అది నా కోరిక అన్నాడు అయితే మరలా నేను వీలుకాదు నేను వెళ్లలేను అని అన్నాను.

★ **<u>E.O.D.H జవాబు:</u>** అయ్యా, ఒకవేళ జాక్సన్ గారే ప్రవక్తకు బదులుగా మాట్లాడే వ్యక్తి అయినచో మరి ఆ

ప్రవక్త లేక వర్తమానికుడు బోధించినదే ఇతడు కూడా బోధించవలసి ఉన్నాడు కదా? జాక్సన్ అలా బోధించలేదు సరికదా సంఘ క్రమము మరియు మిగతా **అనేకమైన సిద్ధాంతాల విషయములలో ప్రవక్తకే వ్యతిరేకమైపోయి అనేకమైన తప్పుడు సిద్ధాంతాలను ప్రచారం చేశాడు. దీనిద్వారా మనకు అర్థమగుచున్నదేమనగా ప్రవక్తకు బదులుగా ఎవరో ఒకరు మాట్లాడాలి గనుక జాక్సన్ అది నేనేనేమో అనుకొని ఊహించుకొని అహంకారముగా ఈ విషయము చెప్పాడు.**

**29) జి.జి. పురు॥ మాట:** "ఈసారి ఆయన స్వరము నాకు చాలా తీవ్రముగా ధ్వనించింది. బ్రదర్ జాక్సన్ నీవు వెళ్లి నాకు బదులుగా ప్రజలతో మాట్లాడు. అంత గట్టి స్వరముతో పలుకగానే నేను ఆలోచించి జేబులోంచి నా పెన్ను తీసుకొని, నా జేబులోనుండి ఒక పేపరు తీసుకొని, దాని మీద ఏడు సంగతులు వ్రాశాను. కలలో నేను వాటిని ఏమిటి అని పరిశీలిస్తే, అవి ఏడు అంశములతో కూడిన ఏడు వర్తమానములని నాకు అర్థమయినది. నేను వ్రాసిన పేపరు ఆయన చేతికి అందించాను. నేను ఆ ఏడు విషయాలు వివరించగలిగితే, వాటిమీద నేను మాట్లాడగలిగితే, అప్పుడు నేను వెళ్తాను, లేకపోతే నేను మాట్లాడను అన్నాను. బ్రదర్ బ్రాన్‌హాం నేను వ్రాసిన పేపరు పరిశీలించారు. పిమ్మట చదివి, ఇది దోషము లేనిది Perfect అన్నాడు. అప్పుడు ఆయన చిరునవ్వు ముఖముతో నడిచి వెళ్లిపోయాడు. నేను అనుసరించటం మొదలుపెట్టాను. మెలకువ వచ్చింది".

★ **E.O.D.H జవాబు:** అయ్యా, జాక్సన్ యొక్క కల మరియు ఆయన యొక్క అనువాదం అనేది దేవుని వాక్యమునకు సరిపోవుటలేదు. **అది పరిపూర్ణముగా నున్నదని మీరు చెప్పుచున్నారు అయితే అది నిజమే అదేమనగా అది బుద్ధిహీనతలో పరిపూర్ణమైనది మరియు భిన్నమైన బోధనలో అది దోషము లేనిది. అంతేగానీ దేవుని వాక్యములో దోషము లేనిది కాదు**. కావున జాక్సన్ గారికి వచ్చిన కల అబద్ధమునకు జనకుడైన సాతాను వద్దనుండి మాత్రమే వచ్చినదని తెలుసుకో!

**30) జి.జి. పురు॥ మాట:** నేను వ్రాసిన వాటిలో మొదటిది సృష్టికి పూర్వమందున్న సృష్టిని గూర్చినది. రెండవది సర్పసంతానము. మూడవది మొదటి పునరుత్థానము. నాలుగవది వెయ్యేండ్ల పాలన, ఐదవది వివాదాస్పదమైన దానియేలు యొక్క డెబ్బై వారముల అంశము. ఆరవది ప్రకటన 12వ అధ్యాయములో ఉన్న సూర్యుని ధరించిన స్త్రీ. ఏడవది డెబైవ వారములో మొదటి సగం మూడున్నర సంవత్సరముల కాలములో ఇద్దరు ప్రవక్తల ద్వారా ముద్రించబడే 1,44,000 మంది.

★ **E.O.D.H జవాబు:** అవునండి, నేను ఈయన గారి యొక్క భిన్నమైన బోధనలను అనగా జాక్సన్ యొక్క ఏడు బయలుపాటు వర్తమానములను భిన్నమైన అబద్ధ బోధనలుగా ఇది వరకే బయలుపరిచాను. వాటిని మీరు ఒక్కసారి చూడండి ఎందుకనగా అవన్నియు ప్రవక్త బోధించిన వర్తమానములకు అత్యంత విరుద్ధముగా ఉన్నవి.

## ★ జాక్సన్ యొక్క ఏడు వర్తమానముల నుండి సేకరించిన కొన్ని "భిన్నమైన బోధనలు" (భిన్నమైన బోధ నెం:463-487)

1) ఈ సృష్టికి లేక చరిత్రకు ముందున్న జీవిని గూర్చి.

2) దేవదూతలు జంతువులను పరిపాలించేవి.

3) జంతువులు ఒకదానికొకటి చంపుకొనుచు భూమి మొత్తము ఖాళీ అయిపోయినది.

4) దానికొరకు దేవుడు దేవదూతలకు తీర్పు తీర్చియున్నాడు.

5) దేవుడు ఆదామునకు ఇచ్చినటువంటి జంతుసామ్రాజ్యము అనేది ఒక పెద్ద బురద గుంట నుండి తయారుచేసి ఇచ్చియున్నాడు.

6) దేవుడు జంతువులను మరలా పునరుత్థానము చేసి ఆదాము వద్దకు తీసుకు వచ్చాడు.

7) నేటి ఆధునిక శాస్త్రవేత్తలు పిలుచుచున్న ఆధునిక మానవుడెవరనగా 90,000 సంవత్సరముల క్రితం ఉన్న సర్పము చనిపోయి, పునరుత్థానమై సమస్త జంతు రాజ్యమునకు అధికారిగా ఉంటూ ఆదామునకు దాసునిగా ఇవ్వబడినది.

8)ఆదికాండము 2:4 అనేది సృష్టి ప్రారంభపు పనికాదు గానీ ఇదివరకే సృష్టింపబడిన ఒక సృష్టిని విమోచించి,

దానిని మరలా వెనుకకు తీసుకువచ్చి ఒక నివాస యోగ్యమైన గ్రహముగా మరలా తయారుచేసి, మరలా ఫలించి అభివృద్ధి పొందే క్రమముగా చేయబడినది.

9) సర్పము అనేది చేతి పనులు కష్టపడి చేసే ఒక దాసునిలాంటి సృష్టిగా ఉన్నది

10) నూతన యెరూషలేము అనేది అక్షరార్థమైనది లేదా వాస్తవమైనది కాదు.

11) ఏదేను వనము అనేది ఆత్మ సంబంధమైనది మాత్రమే.

12) దేవుడు ఆదామును మరియు హవ్వను ఏదేను వనములోనుండి తోలివేసిన పిమ్మట దేవుడు ఆయన యొక్క సన్నిధిని వారి మీద నుండి ఎత్తివేసెను.

13) ఒక స్త్రీని పోలివున్న ఆ గొప్ప పక్షిరాజు యొక్క రెండు రెక్కలు కలిగినది ఏమనగా, అది ఆమె ఆ ఇద్దరు ప్రవక్తల వద్ద నుండి స్వీకరించు వర్తమానమై ఉన్నది మరియు అది ప్రపంచము యొక్క ఒక భౌగోళిక ప్రదేశము అదేమనగా యూదులను దేవుడు రక్షించుటకు సిద్ధపరిచే ఒక స్థలము అనగా మహాశ్రమ కాలములో లేక మూడున్నర సంవత్సరముల కాలములో సిద్ధపరిచే స్థలమే.

14) దేవుడు 1,44,000 మంది జీవితాలను విడిపిస్తాడు లేక వేరుచేస్తాడు (Spare).

15) మొట్టమొదటి పునరుత్థానము అనేది యేసు యొక్క పునరుత్థానము తోనే ప్రారంభమైనది.

మరియు ఇతర అనేకమైన బుద్ధిహీనమైన, భిన్న అబద్ధ సిద్ధాంతాలను జాక్సన్ ప్రవక్తకు వ్యతిరేకముగా స్థాపించాడు.

**31) <u>జి.జి. పురు॥ మాట:</u>** ఇది జాక్సన్ గారికి, బ్రాన్‌హాం గారు మరణించిన తరువాత వచ్చిన కల మరి దీనిని గూర్చి ప్రవక్త బ్రాన్‌హాం గారు నీవు వాక్యముతో నిలిచి ఉండు అని జాక్సన్ గారిని ఎట్లు రెండుసార్లు గద్దించాడు?

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** అది జాక్సన్ గారికి బ్రాన్‌హాం గారు మరణించిన తరువాత వచ్చిన కల అనేది నిజమే అయినప్పటికీ జాక్సన్, దేవుని ప్రవక్త జీవించి ఉంటుండగానే సంఘక్రమము మరియు మొదలగు విషయాలలో వాక్యాన్ని తప్పిపోయాడు గనుక **దేవుని ప్రవక్త తన వివేచనా వరముతో జాక్సన్ యొక్క భవిష్యత్తును ఆయన ప్రచారము చేయబోయే భిన్నమైన బోధనలను గుర్తెరిగి ముందుగానే జాక్సన్‌ను దేవుని ప్రవక్త గద్దించాడు.**

**32) <u>జి.జి. పురు॥ మాట:</u>** బ్రూస్‌కి బుద్ధుందా, ఎందుకనగా, జాక్సన్ గారు, ప్రవక్త యొక్క మాటలను మొద్దుగా తృణీకరించి, పెడచెవిని పెట్టి మరియు తిరిగి ప్రవక్తకే సమాధానం చెప్తూ వీటన్నింటినీ నేను కూడా బోధించగలను అని చెప్పాడు. అని వ్రాయటం బ్రూస్ యొక్క కల్పితం, అబద్ధం మరియు అసత్యం.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** జాక్సన్ గారి యొక్క భిన్నమైన బోధనల బయలుపాటును గూర్చి వాటిని రక్షించుటలో నీవు నీ యొక్క జ్ఞాన శూన్యతను నిరూపించుకున్నావు ఎందుకనగా జాక్సన్ యొక్క తప్పుడు అబద్ధ సిద్ధాంతాలను రక్షించుటకు నీవద్ద దేవుని యొక్క వాక్యముగానీ ప్రవక్త యొక్క కొటేషన్ గానీ లేదు. కావున చేతనైతే వాక్యమును Quote చెయ్యి లేదంటే వర్తమానాన్ని Quote చెయ్యి అలా నీకు చేతకాకపోతే బుద్ధిహీనుడులా ప్రతీ సారి చెడుమాటలు పలుకకు. నేను **వ్రాయటమే కాదు నిరూపించాను కూడా మరలా చెప్పుచున్నాను, జాక్సన్ పెద్ద దేవుని ప్రవక్త యొక్క సంఘక్రమము మరియు వివిధ రకాల సిద్ధాంతాల విషయములో ప్రవక్త మాటను వినలేదు. ప్రవక్త గారు జీవించి ఉండగానే మరియు ప్రవక్త మహిమలోనికి వెళ్లిన తరువాత కూడా జాక్సన్ అనేక కుప్పలు కుప్పలుగా భిన్నమైన, అసత్య సిద్ధాంతాలను స్థాపించాడు.** అయితే అవన్నియూ కాలవర్తమానమునకు విరుద్ధమైనవి.

**33) <u>జి.జి. పురు॥ మాట:</u>** అబద్ధాలు వ్రాస్తూ ఛాలెంజ్ చెయ్యటం బ్రూస్ యొక్క బడాయితనం కాక మరేమవుతుంది బ్రూస్ పూర్తిగా మతి తప్పిన వ్రాతలే అని చదువరులు గ్రహించాలి.... ఇట్లు: వధువు కొనసాగింపు పరిచర్యలో **మీ యొక్క జి.జి. పురుషోత్తం (గుంటూరు).**

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** నేను సర్వ ప్రపంచాన్ని ఛాలెంజ్ చెయ్యడం మాత్రమే కాదుగానీ **నా ప్రతీ ఛాలెంజ్‌లో కూడా ఇంతవరకు విజయం సాధిస్తూ వచ్చాను.** అయితే పురుషోత్తం గారు, మీరు మీ యొక్క కోపము మరియు అన్యుని యొక్క లక్షణములైన వాటితో నన్ను భౌతికమైన పదజాలము ఉపయోగించి అనేకమైన దూషణ మాటలు మాట్లాడారు.

అయితే నేను నిన్ను అలా పిలుచుటకు ఇష్టపడుటలేదు. ఎందుకనగా **నీవు నన్ను పిలిచిన ప్రతీ చెడ్డ మాటకు నేను నిన్ను క్షమిస్తున్నాను** మరియు దేవుడు నీకు మారు మనస్సు దయచేయునుగాక మరియు దేవుడు నిన్ను విడిపించును గాక అనేదే **నా యొక్క ప్రార్థన... ఇట్లు: బ్రదర్. డాల్టన్ బ్రూస్**

## జి.జి. పురుషోత్తం యొక్క Circular No.13 november - 2013కు డాల్టన్ బ్రూస్ యొక్క బయలుపాటు.

**1) జి.జి. పురు॥ మాట:** మిస్టర్ బ్రూస్, జాక్సన్ గారి యొక్క బోధ భిన్నమైన బోధ అని తన యొక్క E.O.D.H జవాబులో 468 (భిన్నమైన భోద నెం: )లో బయలుపరిచారు. జాక్సన్ గారి సిద్ధాంతం <"దేవుడు మన పోలిక చొప్పున మన స్వరూపమందు నరులను చేయుదము అనగా దేవుడు ఇచ్చట తన యొక్క దేవదూతలతో మాట్లాడుచున్నాడు" >.

★ **జాక్సన్ గారి సిద్ధాంతానికి బ్రూస్ యొక్క E.O.D.H జవాబు:** "ఒకవేళ దేవుడు దేవదూతలతో ఈ మాట చెప్పినచో, అప్పుడు ఆయన మన స్వరూపమందు, మన పోలికచొప్పున అని ఏకవచనం వాడక మన స్వరూపములయందు, మన పోలిక చొప్పున అనే బహువచనం సంబోధదాయకం వాడేవాడు. చూడండి, దేవదూతలు దేవుని స్వరూపమందు లేరు. కేవలం మనిషి మాత్రమే ఉన్నాడు. (ఆది॥ 1:26,27) ఏ మానవుడు కూడా సృజించబడక పూర్వము దేవుని ఆలోచనవలన, దేవుని రూపములోనున్న ఒకే ఒక వ్యక్తి క్రీస్తు మాత్రమే మరియు క్రీస్తు దేవుని యొక్క ఆత్మ కుమారుడు (కొలస్సీ 1:15). క్రీస్తు అదృశ్య దేవుని యొక్క దృశ్యరూపము" అని బ్రూస్ వ్రాశాడు.

★ **E.O.D.H జవాబు:** ఇది బ్రూస్‌నైన నా యొక్క సమాధానం కాదు. నేను పైన చెప్పిన సమాధానం దేవుని ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారు చెప్పినది.

మనము మన పోలిక చొప్పున నరులను చేయుదం - లోగోస్, తన యొక్క రూపంలోనికి చేసెను.

★ **ప్రవక్త మాట:** E-65... ఆయన చెప్పెను, "మనము (బహువచనం) నరులను చేయుదము. (బహువచనం) మన పోలిక చొప్పున". ఆయన ఎవరు? ఆయన ఒక ఆతీతమైన వ్యక్తి. అతడు అదృశ్యుడు. తండ్రియైన దేవుడు ఇదివరకు ఎన్నడూ దృశ్యము కాలేదు. మరియు దృశ్యము కాబోడు. ఎందుకనగా ఆయన సమస్త విశ్వమంతా ఉన్నాడు. మరియు ఆయన అచ్చటనున్నాడు. మరియు ఇప్పుడు ఇచ్చట కుమారుడు ఉన్నాడు, **ఆయనే లోగోస్.** అనగా ఆ దేవునిలో నుండి బయటకు వచ్చిన వాక్కు. ఇతడు ఆయన యొక్క రూపములో తయారయ్యాడు. ఆదియందు దేవుడు నుండి వచ్చిన ఒక సహజాతీతమైన వ్యక్తి ఈయనే. (తండ్రిని మాకు కనపరచుము, అది మాకు చాలును, 53-06-10).

నేను ఈ కాల వర్తమానికుడు చెప్పినదే చెప్పుచున్నాను. నీకు రెండు అవకాశాలు మాత్రమే ఉన్నవి. అవి ఏవనగా విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు చెప్పిన దానిని నమ్ముటమా లేక జాక్సన్ గారి భిన్నమైన బోధనలను నమ్మటమా లేక విలియం మారియన్ బ్రాన్‌హాం గారు చెప్పిన దానిని తృణీకరించి జాక్సన్ గారి యొక్క బోధనలు మాత్రమే నమ్మటమా? చదువరులందరూ ఈ విషయంలో మీ యొక్క ప్రతిస్పందన కోసం ఎదురుచూస్తున్నారు. దీనిని బట్టి నీవు వర్తమానము యొక్క నిజ విశ్వాసివా లేక ఒక అవిశ్వాసివా అని వారు తెలుసుకొందురు. దీని విషయంలో అంతకుమించి వేరే మార్గము ఏమున్నది.

**2) జి.జి. పురు॥ మాట:** బ్రూస్‌కి (జి.జి) గ్రేట్ గాస్పెల్ వారి సమాధానం:- జాక్సన్‌గారు చెప్పినది వాక్య ప్రకారమైన సత్యం, ఎట్లు భిన్న బోధ అవుతుంది. దేవదూతలు, అనగా దేవుని కుమారులు, (యోబు 38:7 లో చూడండి) దేవుడు తన కుమారులతో మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము, అని తన దూతలతో మాట్లాడిన మాట నూరుశాతం నిజం. ఇది ఎట్లు భిన్నబోధ అవుతుంది. భిన్న బోధకుడా, బ్రూట్, యోబు 38:7లో దేవుని కుమారులున్నట్లు వాక్యంలో లేదా? ఉంది కదా! దేవుని రూపములో ఉన్న ఒకే వ్యక్తి క్రీస్తు మాత్రమే అయితే, కీర్తన 82:6లో చెప్పబడినట్లుగా, మీరు దైవములనియు మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేను సెలవిచ్చుచున్నాను. అను వాక్య ప్రకారముగా, దైవములైన దేవుని కుమారులున్నారు గదా!

★ **E.O.D.H సమాధానం:** ఇది ఒక భిన్నమైన బోధ ఎందుచేతననగా ఇది దేవుడు విల్లియం బ్రాన్‌హాం గారికి దేనినైతే బయలుపరచియున్నాడో దానికి విరుద్ధంగా ఉన్నది. కావున జాక్సన్ గారి యొక్క సిద్ధాంతం నూటికి నూరు శాతం తప్పు. మరియు ఇది ఒక భిన్న బోధగా కూడ తయారగుచున్నది.

మరియు దీనికి తోడుగా యోబు 38:7ను గూర్చి మీ యొక్క అవగాహన మరియు అనువాదం అనేది తప్పు

మరియు భిన్నమైన బోధ అవుతుంది. ఎందుకనగా యోబు 38:7ను గూర్చి విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు ఈ క్రింది విధముగా చెప్పారు. ఆయన చెప్పినదేమనగా ఉదయ నక్షత్రములు అనగా కెరూబులు అని, దేవుని కుమారులు అనగా మనము అని చెప్పారు. ఆయన ప్రవక్తను నీవు నమ్ముచున్నావా లేదా?

**<u>ఉదయ నక్షత్రములు - కెరూబులు:-</u>**

★ **<u>ప్రవక్త మాట:</u>** 241... ఆ కెరూబులు అనగా ఆ ఉదయ నక్షత్రములు ఏకముగా కూడి పాటలు పాడినప్పుడు మరియు దేవుని కుమారులందరూ జయ ధ్వనులు చేసినప్పుడు, నేను ఇచ్చటకు జీవ ఊపిరి వచ్చేంతవరకు, అచ్చటనున్నాను. నేను ఇచ్చటనున్నాను. ఆయన నన్ను ఇచ్చట తయారు చేశాడు. మరియు నా యొక్క శరీరము ఇచ్చటనున్నట్లు చేశాడు. అవునండీ. (మనమెందుకని ఒక సంఘశాఖ కాదు 58-09-27).

**<u>ఆ యొక్క దేవుని కుమారులు ఎవరు? మీరు:</u>**

★ **<u>ప్రవక్త మాట:</u>** 11-7 యోబు 27లో అచ్చట ఉన్నవారు ఎవరు అని నేను మిమ్ములను అడగవలెనని కోరుకొనుచున్నాను...?... "నేను భూమికి పునాదులు వేసినపుడు నీవు ఎచ్చటనుంటివి. ఉదయ నక్షత్రములన్ని కలసి ఏకముగా కూడి పాటలు పాడినపుడు మరియు దేవుని కుమారులంతా కలసి జయధ్వనులు చేసినపుడు నీవు ఎచ్చటనుంటివి?" జయధ్వనులు చేసిన ఆ దేవుని కుమారులు ఎవరు? యేసు వారితో చెప్పెను, "జగత్తు పునాది వేయబడనప్పటి నుండి మీతో నాకు ఆనందము కలదు". మనము కాలానికి సంబంధించిన జీవులము కాదు గానీ, నిత్యత్వానికి సంబంధించిన జీవులము. (సర్పము యొక్క సంతానము 58-09-28 సా॥ ).

దేవదూతలు దేవుని కుమారులు కాదు, వారు దాసులు. ఇదివరకు విల్లియం బ్రాన్‌హాం గారు బోధించినది. ఒకవేళ ఈ విషయంలో నీ అనువాదం సరైనదైతే అప్పుడు అది హెబ్రీ॥ 1వ అధ్యాయానికి విరుద్ధంగా వున్నట్లే గదా. **ఎందుకనగా దేవదూతలు దేవుని కుమారులు కాదు అని ఇచ్చట చెప్పుచున్నది.**

హెబ్రీ॥ 1:5 & 7 < ఏలయనగా నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను అనియు, ఇదియు గాక నేను ఆయనకు తండ్రినైయుందును. ఆయన నాకు కుమారుడైయుండును అనియు ఆ దూతలతో ఎవనితో నైన ఎప్పుడైనను చెప్పెనా?... తన దూతలను వాయువులుగాను, తన సేవకులను అగ్ని జ్వాలలుగాను చేసికొనువాడు అని తన దూతలను గూర్చి చెప్పుచున్నాడు. >

**<u>దేవదూత అనగా ఒక సేవకుడు (ఒక దాసుడు) - నీవు ఒక కుమారుడవు:</u>**

★ **<u>ప్రవక్త మాట:</u>** 168 ఇప్పుడు కుమారులు మరియు కుమార్తెలు... దేవుని యెదుట ఎవరు ఎక్కువ శక్తి కలిగియున్నారు? దేవదూత అనగా ఏమిటి? "దేవదూత అనగా ఒక దాసుడు". అది నిజమేనా? వారు ఆయన యొక్క సేవకులు. నీవు ఏమైయున్నావు? ఆయనకు కుమారుడవు మరియు కుమార్తెవు. అటువంటప్పుడు పరలోకంలో ఎవరు అధికారం కలిగియున్నారు? కృప ద్వారా రక్షించబడిన ఒక పాపియా? లేక ఆయన కుడివైపు నిల్చొనియున్న ఒక దేవదూతా? పరలోకంలో కృప ద్వారా రక్షించబడిన ఒక పాపి పాపం లేని దేవుని కుడివైపున నిల్చొన్న ఒక దేవదూత కంటే ఎక్కువ అధికారం కలిగివున్నాడు.

**3) <u>జి.జి. పురు॥ మాట:</u>** భిన్న బోధకుడా, బ్రూట్, యోబు 38:7లో దేవుని కుమారలున్నట్లు వాక్యంలో లేదా? ఉ ందికదా! దేవుని రూపములో ఉన్న ఒకే వ్యక్తి క్రీస్తు మాత్రమే అయితే, కీర్తన 82:6లో చెప్పబడినట్లుగా, మీరు దైవములనియు మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేనే సెలవిచ్చియున్నాను, అను వాక్య ప్రకారముగా, దైవములైన దేవుని కుమారులున్నారు గదా!

★ **<u>E.O.D.H జవాబు:</u>** మిస్టర్ పురుషోత్తం గారు, పై లేఖనం ద్వారా నీ ఉద్దేశ్యము ఏమిటో నాకు స్పష్టముగా అర్థము కావటం లేదు కానీ ఒకవేళ కీర్తనలు 82:6 ప్రకారముగా అది దేవదూతలే అని మీరు భావించినచో అప్పుడు మీరు యేసుక్రీస్తును మరియు ఆయన పంపిన వర్తమానికుని కూడా విభేదించినట్లే అని అర్థం. ఎందుకనగా యేసుక్రీస్తు మరియు నేటి మన కాల వర్తమానికుడు చెప్పినదానికి మీరు భిన్నముగా బోధించుచున్నారు. మీరు లేఖనాలను ఎలా చదువుచున్నారు? ఎందుకనగా యేసు మరియు విల్లియం బ్రాన్‌హాం గారు ఈ లేఖనంలో పేర్కొనబడిన దైవములను గూర్చి చెప్పినదేమనగా <u>దేవుని వాక్యము ఎవరి యొద్దకు వచ్చునో వారే దైవములని ప్రవక్తలను గూర్చి చెప్పిరి</u> అంతేగానీ దేవదూతలను గూర్చి కాదు.

ఒకసారి ఈ క్రింది కొటేషన్స్‌ను దయచేసి చదవండి.

***యోహాను 10:34-35 <"అందుకు యేసు - మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండలేదా? లేఖనము నిరర్థకము కానేరదు గదా; దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారే దైవములని చెప్పినయెడల"...>***

**<u>మీరు దైవములని వ్రాయబడియున్నది - వారు ప్రవక్తలు:</u>**

★ **<u>ప్రవక్తమాట:</u>** E-13... పరిశుద్ధ గ్రంథము చెప్పుచున్నదేమనగా మనము ఒక చిన్న దేవుళ్ళమని యేసు కూడా చెప్పెను... ఆయన చెప్పెను, వారు ప్రవక్తలైనచో మరియు పాత నిబంధన నుండి ... యేసు దానిని గూర్చియే చెప్పుచున్నాడు... చెప్పెను, "మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడియుండలేదా? వారే దైవములని చెప్పినయెడల అనగా దేవుని వాక్యము ఎవరికి వచ్చెనో వారే దైవములని... పిమ్మట నేను దేవుని కుమారుడవని చెప్పినందుకు నేను దేవునితో సమానముగా చెప్పుకొనుచున్నానని మీరెందుకు తలంచుచున్నారు?" ఇపుడు, మనము ఒక చిన్న సృష్టికర్తయైయున్నాము. (దైవిక ప్రేమ మరియు సార్వభౌమ కృప 56-08-14).

**4) జి.జి. పురు॥ మాట:** పిచ్చి బ్రూస్, నీకు లేఖనములు సరిగా తెలియదయ్యా. నీయంత అజ్ఞాని జాక్సన్ గారు కాదు. జాక్సన్ గారు దైవజ్ఞానముతో బోధించిన బోధను భిన్నబోధని అనడమే, బ్రూస్ యొక్క భిన్నబోధయైయున్నది.

★ **<u>E.O.D.H</u> <u>సమాధానం:</u>** అయ్యా, నేను చూపించిన లేఖనాలు, ప్రవక్త మాటలు అలాగే **మీరు నన్ను సంబోధించి మాట్లాడే మాటలు ద్వారా ఎవరు పిచ్చి వ్యక్తి అనే విషయము చదువరులే తీర్పు తీరుస్తారు.** నేను పైన ఇచ్చిన సమాధానం అనేది క్రీస్తు ద్వారా మరియు విల్లియం బ్రాన్‌హాం గారి ద్వారా నిరూపించబడుచున్నది గాని నీ యొక్క జాక్సన్ గానీ లేక మీరు గానీ లేఖనాలను బాగా అనువదించలేని బుద్ధిశూన్యులు. మరియు బాగా నేర్వని మనుషులు. కావున భిన్నమైన బోధనలను బోధించుచున్నారు. కావున మీరు మారు మనస్సు పొంది లేఖనమును పట్టుకుంటారా లేక మీ వ్యక్తిత్వమును మరియు మీ భిన్న బోధనలను రక్షించుకొనుటకు పోరాటం చేస్తారా? అయ్యగారూ మారుమనస్సు పొందండి, ఎందుకనగా మీ ఆత్మ నశించిపోతుందని నేను ఎంతో కనికరం కలిగియున్నాను. మరియు మన చదువరులను వాటిని చూచులాగున నా సమాధానాలను ప్రచురించండి అప్పుడు మీరు నిజాయితీగా ఉంటారు.

**5) <u>జి.జి. పురు॥ మాట:</u>** ఏయ్, బ్రూస్ ఇంకా, రోమా 8:29లో చూడు. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లుగా, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను.

★ **<u>E.O.D.H</u> <u>జవాబు:</u>** నీవు ఎంత బుద్ధిహీనముగా మాట్లాడుచున్నావో నేను నీకు చూపించాలనుకొనుచున్నాను. ఆత్మ యొక్క కుమారుని దేవుని యొక్క స్వరూపముగా నీవు తృణీకరిస్తున్నావా? నిన్ను గూర్చి ఇచ్చట ఎంతో ఆశ్చర్యపడవలసిన విషయము ఒకటి ఉన్నది. ఎందుకనగా నీవు వర్తమానములో ఒక మాష్టారుగా చెప్పుకొనుచున్నావు. కొన్ని బయలుపాటులను కూడా బయలు పరుస్తున్నావు. **అయితే దేవుని యొక్క మొట్టమొదటి స్వరూపమును గూర్చి నీకు అవగాహన లేకపోవడం విడ్డూరం. ఆత్మ యొక్క కుమారుడు లోగోస్ అనగా క్రీస్తు మరియు యేసు దేవుని యొక్క కుమారుడు?** ఈ విషయము మీద నీ యొక్క బయలుపాటును చూస్తుంటే నిన్ను నీవే వర్తమానములో నీకు అవగాహన లేదని అర్థమగుచున్నది. నీవు ఈ విషయములో ప్రత్యక్షత లేదు గనుక, ఈ విషయంలో ఈ కాలపు వర్తమానికుడు ఏమి చెప్పాడో నీకు నేను ఇప్పుడు చూపిస్తాను.

**<u>లోగోస్ అనే కుమారుడు ఆయన యొక్క స్వరూపమందు సృజించబడెను:</u>**

★ **ప్రవక్త మాట:** E-65... ఆయన చెప్పెను, "మనము (బహువచనం) నరులను చేయుదము. (బహువచనం) మన యొక్క స్వరూపమందు" ఆయన ఎవరైయున్నారు? అచ్చట ఒక సహజాతీతమైన వ్యక్తి ఉన్నాడు. అతడు అదృశ్యుడు. తండ్రియైన దేవుడు ఎన్నడూ కనిపించలేదు మరియు కనిపించబోడు. ఎందుకనగా ఆయనే సర్వం అయిఉన్నాడు. మరియు ఆయన అచ్చటనున్నాడు. **అయితే ఇపుడు ఇచ్చట ఒక కుమారుడున్నాడు, అతడు లోగోస్ అయి ఉన్నాడు. మరియు అతడు ఆయనలో నుండి బయటకు వచ్చాడు. ఆయన రూపములో తయారు చేయబడ్డాడు మరియు ఆదిలో ఆయనలో**

**నుండి బయటకు వెళ్లిన ఒక అతీతమైన వ్యక్తి ఈయన.** (తండ్రిని మాకు చూపించుము మాకు అంతే చాలును 53-06-10)

**<u>ఆ యొక్క లోగోస్-ఆదిలోనున్న ఆ యొక్క దేవుని వాక్యము శరీరముగా మారి మన మధ్య నివసించెను:</u>**

★ **ప్రవక్త మాట:** E-23... నిత్యత్వంలో వెనుకకు వెళ్లినచో, అచ్చట దేవుడున్నాడు. మరియు పిమ్మట దేవుని లోపటనుండి బయటకు వెళ్లుట లేక దేవుడే తనకు తానుగా బయలుపరుచుకొనుట, అనగా లోగోస్ బయటకు వచ్చుట అదియే దేవుని యొక్క కుమారుడు మరియు దేవుని యొక్క వాక్యము. "ఆదియందు వాక్యముండెను వాక్యము దేవుని యొద్ద ఉండెను మరియు వాక్యము దేవుడైయుండెను. మరియు ఆ వాక్యము శరీరము ధరించుకొని మన మధ్య ఉండెను. అదియే లోగోస్. (సిద్ధపాటు 53-11-11).

కావున పురుషోత్తం, నీవు ఆత్మ సంబంధముగా ఎంతో ఎక్కువగా నేర్చుకోలేని వ్యక్తివి. కావున పరిశుద్ధ యోహాను 1:1-14 ను సరిగ్గా అర్థం చేసుకొనలేకపోవుచున్నావు. ఎందుకనగా ఆదియందునున్న ఆత్మ యొక్క కుమారుడే వాక్యము. మరియు ఆ వాక్యము ఆదియందు దేవుని యొద్ద ఉండెను. మరియు ఆ వాక్యము శరీరము ధరించుకొనెను. అదియే యేసు. నీవు లేఖనములను గానీ లేక వర్తమానము గానీ ఎరుగకయే పొరబడుచున్నావు.

**6) <u>జి.జి. పురు॥ మాట:</u>** బ్రూస్ తాను బయలుపరచిన భిన్నబోధ నెం: 474లో జాక్సన్ గారు చెప్పిన సిద్ధాంతమును విమర్శించాడు. జాక్సన్ గారి సిద్ధాంతం ఏమనగా దేవుడు ఆదామును మరియు హవ్వను వనము నుండి తోలివేసిన తరువాత వారినుండి దేవుడు తన సన్నిధిని ఎత్తివేశాడు. మరియు ఆయన యొక్క పరలోక సంబంధమైన నిర్మాణమును మరియు భూలోక కార్యక్రమాలకు సంబంధించిన వాటిని కూడా వారి మధ్య నుండి తొలగించివేసెను.

**7)** <u>పై దానికి E.O.D.H జవాబుగా బ్రూస్ ఇలా వ్రాసెను:</u> "ఇది ఒక సంపూర్ణ అవిశ్వాసము మరియు వాక్యమును వంకర చేయుటయైయున్నది. ఆదికాండం 3:28. **దేవుడైన యెహోవా అతడు ఏ నేల నుండి తీయబడెనో దానిని సేద్యపరచుటకు ఏదేను తోటలో నుండి అతనిని పంపివేసెను.** వారు వనము నుండి తోలివేయబడ్డారు. అంతేగాని, నీవు (జాక్సన్) చెప్పుచున్నట్లుగా ఏదేను తోట గానీ, లేక దేవుని మహిమగాని వారిని విడిచిపెట్టలేదు. నీ సిద్ధాంతమును నేను (బ్రూస్) పైన ఇచ్చిన లేఖనమునకు సరిపోదు" ఎందుకనగా నేలను సేద్యపరచుటకు ఆదాము వెళ్లెను.

**8)** బ్రూస్ వ్రాసినది జాగ్రత్తగా గమనించండి "వారు వనము నుండి తోలివేయబడ్డారు అంతేగానీ జాక్సన్ చెప్పినట్లుగా ఏదేను తోటగానే లేక దేవుని మహిమ గానీ వారిని విడిచిపెట్టలేదు". ఈ విధముగా రెండు రకాలైన మాటలు ఇతడు చెప్పుచున్నాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** పై మూడు విషయాలకు నేను ఒకే సమాధానం చెప్తాను. ఎందుకనగా అవన్నియూ ఒకే అంశముకు సంబంధించినవి గనుక. దేవుని ప్రవక్త విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు చెప్పినదేమనగా వారు భౌతికమైన ఏదేను వనము నుండి తోలివేయబడినప్పటికీ పిమ్మట వారు మరలా బలులు అర్పించుటకు తూర్పు దిక్కునున్న ఏదేనుకు తిరిగి వచ్చినట్లుగా చెప్పాడు. ఇప్పుడు ఆ విషయంలో దేవుని ప్రవక్త మాటలు చూపిస్తున్నాను.

★ **ప్రవక్త మాట:** E-24 ఇప్పుడు, ఏదేను తోటలో కయీనును చూడండి, అతడు అనగా **కయీను ఏదేనుకు మరల వచ్చాడు,** అప్పుడు అతడు ఎంతో భక్తిగల్గిన వాడిగా ఉన్నాడు. అతడు పుష్పములు మరయు మొదలగు వాటిని తెచ్చి బలిపీఠంపై పెట్టాడు. అతడు పొలము యొక్క ఫలములన్ని తెచ్చి వాటిని అచ్చట అర్పించాడు. (పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగించబడిన విశ్వాసము 55-05-01 సా॥ ).

★ **ప్రవక్త మాట:** E-34 ...ఏదేను వనములో వారు కొట్టబడిన తర్వాత తోలివేయబడ్డారు. అచ్చట పుట్టిన మొదటి బిడ్డ కయీను. ఆ రెండవ వాడు హేబేలు. పిమ్మట వారు మానవ మాత్రులు అని గుర్తించాక దేవునితో మరల సమాధానానికి ప్రయత్నించారు. అయితే ఆ ఇద్దరు కూడా ఏదేను వనము యొక్క తూర్పు భాగమునకు వచ్చి అనగా ఎచ్చటయితే కెరూబులు అగ్ని ఖడ్గములతో ఉన్నవో ఆ గవిని యొద్దకు మరలా వచ్చి ఆ ఇద్దరు అబ్బాయిలు ప్రభువునకు బలిపీఠము కట్టారు. అది ఒక సంఘము. (రక్తము యొక్క సమాధానం ద్వారా సహవాసము 55-06-05).

కావున ఏదేను వనము నుండి తోలివేయబడ్డారు అనేది వాస్తవము ఎందుకనగా భాష తన అర్థాన్ని కోల్పోదు అయితే

నీవు దీనిని అర్ధము చేసుకొనక గొప్ప బుద్ధిహీనతను ప్రదర్శిస్తున్నావు. నా యొక్క 4 సం॥ మనుమరాలు నిన్ను మరియు నీ యొక్క అబద్ధపు అపొస్తలుడుని సిగ్గుపరచగలదు. నీ యొక్క బుద్ధిహీనతకు మరియు పూర్తిగా నేర్చుకోలేని స్థితికి మారుమనస్సు పొందు. నీవు ఒక మనిషిని రక్షించుకొనుటకు లోబడిపోయి భ్రమలోనున్నావు. ఆ భ్రమలో నీవు లేఖనము యొక్క సామాన్యతను కూడా అంగీకరించలేకపోవుచున్నావు. నేను నీ పట్ల దయ కలిగియున్నాను. లేఖనము ఏమి చెప్పుచున్నదనగా...

***ఆదికాండము 2:8 < దేవుడైన యెహోవా తూర్పున ఏదేనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. >.***

దీని అర్ధము ఏమనగా ఏదేను వనము నిర్మింపబడక మునుపే మనిషి జీవిస్తున్నాడు. పిమ్మట దేవుడు ఆ మనిషిని ఆ వనములో పెట్టాడు అయితే మనిషి పతనమైన తర్వాత దేవుడు అతనిని ఏదేను నుండి తోలివేశాడు. ఇది లేఖనములలో చాలా స్పష్టముగా నున్నది. మరియు ఒక బుద్ధిహీనుడు కూడా దీనితో సమాధానం అడుగడు.

**9) <u>జి.జి. పురు॥ మాట:</u>** భిన్నబోధ నెం: 482 లో జాక్సన్ యొక్క సిద్ధాంతమును బ్రూస్ ఖండించాడు. జాక్సన్ యొక్క సిద్ధాంతం ఏమనగా "దానియేలు డెబ్బైవ వారము మధ్య ఆ ఇద్దరు ప్రవక్తలు మృతి చెందిన పిమ్మట 1,44,000 మంది మూడున్నర సంవత్సరములు సకల దేశములకు శాశ్వత సువార్తను చేసి బోధించుటకు గల వారి యొక్క పిలుపును నెరవేర్చుకుంటారు. అదియే ప్రకటన 14వ అధ్యాయములో ఉన్న ముగ్గురు దూతల యొక్క వర్తమానపు నెరవేర్పు.

పై బోధకు E.O.D.H జవాబుగా బ్రూస్ ఇలా వ్రాశాడు. ( ప్రకటన 14:6-12) గమనించండి, ఆ మొదటి దూత సంస్కరణ, లూథర్ సువార్తను బోధించాడు. రెండవ దూత వెస్లీ, శుద్ధీకరణము బోధించాడు. సంఘములో ఉన్న జారత్వమును ఆయన ఖండించాడు. అయితే మూడవ వర్తమానము పెంతుకోస్తు వర్తమానము, అని ప్రవక్త చెప్పినట్లు వ్రాసాడు బ్రూస్.

**10) <u>జి.జి. పురు॥ మాట:</u>** ఇక్కడ జాగ్రత్తగా గమనించండి ప్రకటన 14వ అధ్యాయమలోని ముగ్గురు దూతల వర్తమానం లేక నిత్య సువార్త మొదటి దూత సంస్కరణ లూథర్ సువార్తను బోధించాడు. రెండవ దూత వెస్లీ శుద్ధీకరణను బోధించాడు. సంఘములోనున్న జారత్వమును ఆయన ఖండించాడు. అయితే మూడవ వర్తమానము పెంతుకోస్తు వర్తమానం అనడం ఎంతవరకు సత్యం అవుతుంది. ఇది ఎంతమాత్రము లూథర్, జాన్‌వెస్లీల వర్తమానం కాదు, బుద్ధిలేని బ్రూస్ ప్రవక్త మాట పొంతనలేని మాటలు వ్రాయటం సరికాదు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** ప్రవక్త చెప్పినదానికి నేను ఎక్కడా నా స్వంత అనువాదం ఇవ్వలేదు. ఒకవేళ ఎక్కడైనా నేను అలా చెప్పినచో నాకు చూపించమని నీకు సవాలు చేస్తున్నాను. ఆయన ఏమి చెప్పుచున్నాడో దానినే నేను చెప్పుచున్నాను. నేను ప్రవక్త చెప్పినదానినే కోట్ చేస్తున్నాను. మరియు ఆ యొక్క కొటేషన్‌కి జాక్సన్ గారు చెప్పిన అనువాదం సంపూర్ణంగా విరుద్ధమని నీవు అర్థం చేసుకో. నీవు ఆత్మలో ఖాళీగా ఉన్నావని ఇది చూపిస్తున్నది. **నీవు వినుటకు చెవి కలిగి ఉన్నచో ఈ కాలపు వర్తమానికుని ఆత్మ చెప్పుచున్నది** నీవు వింటావు. ఎందుకనగా ప్రవక్త చెప్పినదానికి ఆత్మ సాక్ష్యం ఇస్తాడు. ఈ విషయం మీద నీకు ప్రవక్త యొక్క కొటేషన్ చూపిస్తున్నాను.

★ **ప్రవక్త మాట:** E-41 ( ప్రకటన 14:6-12 గమనించండి, ఆ మొదటి దూత పునరుద్ధరణ. లూథర్ సువార్త బోధించాడు. రెండవ దూత వెస్లీ శుద్ధీకరణ బోధించాడు. సంఘములోనున్న జారత్వాన్ని అతడు ఖండించాడు. అయితే మూడవ వర్తమానం అనగా పెంతుకోస్తు వర్తమానం అనేది ఒక నిజ వర్తమానికుడు మృగము యొక్క ముద్రను తప్పించుకొనమని చెప్పుచున్నటువంటిది. "ఆ మృగము యొక్క ముద్రను వేయించుకొనువాడు దేవుని యొక్క ఉగ్రత పాత్రలో కలుపబడిన ఉగ్రత మద్యమును త్రాగును". అది ప్రజల మీదికి కుమ్మరించబడబోవుచున్నది. (మృగము యొక్క ముద్ర 61-02-07).

**11) <u>జి.జి. పురు॥ మాట:</u>** భిన్న బోధ నెం: 486 లో జాక్సన్ గారి సిద్ధాంతమును బ్రూస్ విమర్శించాడు అదేమనగా "ఏడవ ముద్ర యేసు కృపా సింహాసనము (బలిపీఠము)ను విడిచిపెట్టుటకు సంబంధించినది. ఎందుకనగా ఆయన భూమికి అందరికి కనిపించునట్లుగా వచ్చుటకు ముందుగానే ఆయన దానిని విడిచిపెట్టవలసియున్నాడు.

పై సిద్ధాంతమునకు బ్రూస్ తన E.O.D.H జవాబులో ఇలా చెప్పాడు "పైన చెప్పబడినది కూడా భిన్నాభిప్రాయమే. ఎందుకనగా ఏడవ ముద్ర ఏడు ఉరుములు అనునవి క్రీస్తు కృపాసింహాసనమును (బలిపీఠమును) విడిచిపెట్టు ముందుగానే బయలుపరచబడవలసి యున్నది. ఎందుకనగా ఆ ఉరుములు వధువుకు ఎత్తబడే విశ్వాసమును మరియు ఎత్తబడే కృపను

ఇస్తాయి. బ్రూస్ వ్రాసినది జాక్సన్ గారు వ్రాసినది రెండు ఒకటే అయినప్పటికీ జాక్సన్ గారి బోధ భిన్న బోధ ఎట్లు అవుతుంది.

★ **<u>E.O.D.H జవాబు:</u>** నీవు నిజంగా సామాన్యమైన అవగాహనలో కూడ పొట్టివాడిగా ఉన్నావు. నేను పైన బయలుపరచినది ఏమనగా ఏడవ ముద్ర అనేది యేసు కృపా సింహాసనాన్ని విడిచిపెట్టడం గూర్చినది అంతేగాని జాక్సన్ అన్నట్లుగా ఉరుములు ఉత్పత్తి చేసినది కాదు. వాస్తవమేమనగా ఉరుములు ఎత్తబడే విశ్వాసమును ఉత్పత్తి చేయును అనే విషయమే ఈ భిన్న బోధను అబద్ధమని నిరూపించ గలదు. ఎందుకనగా ఎత్తబడే విశ్వాసం అనేది ఉరుముల ద్వారా వస్తుంది మరియు అది యేసు బలిపీఠం (కృపా సింహాసనం) ను విడిచిపెట్టుటకు ముందుగానే అది వస్తుంది.

**12) <u>జి.జి. పురు॥ మాట:</u>** అబద్ధపు అపొస్తలుడుగా ప్రకటించుకున్నటువంటి జూనియర్ జాక్సన్ మరియు అతని అబద్ధపు ఉరుముల అనుచరుడైన ఒమొబొరియొవొను గూర్చి కూడా మోసపోకుడి. ఎందుకనగా మోషే తర్వాత రాబోవు యెహోషువాను నేనే అని జాక్సన్ ప్రకటించుకున్నాడు. అయితే నా తర్వాత రాబోవు యెహోషువా ఇతడే అని మన దేవుని ప్రవక్త విల్లియం బ్రాన్‌హాం గారు తన వర్తమానాలన్నింటిలోనూ ఎచ్చటనూ చెప్పలేదు. మరియు ఫలానా వ్యక్తి అనే పేరు కూడా ప్రవక్త ఎన్నడునూ చెప్పలేదు సరికదా జాక్సన్‌ను వాక్యముతో నిలచియుండు అని గద్దించాడు.. అని బ్రూస్ వ్రాసాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** అబద్ధపు అభిషక్తులు అబద్ధపు వాక్యమును తీసుకువచ్చెదరు. అయితే జాక్సన్ మరియు ఒమొబొరియొవొ అను వీరిద్దరు కూడా భిన్నమైన బోధనలే బోధించుచున్నారు. అవేమనగా ఏడు ఉరుములే ఏడుగురు మనుష్యులు లేక ఏడుగురు అపొస్తలులు మొదలగు వాటిని. జాక్సన్ గారే తన తర్వాత రాబోవు యెహోషువా అని మరియు అతనిని వెంబడించవలెనని ప్రవక్త చెప్పినట్లుగా నీవు నాకు చూపించలేవు. **ఒకవేళ ప్రవక్త అలా చెప్పినచో ప్రవక్త యొక్క కొటేషన్ (స్వంత మాట)ను ఒక్కదానినైనా నాకు చూపించమని నేను నీకు సవాలు చేస్తున్నాను. వాక్యముతోనే నీవు నిలిచియుండు అనే విషయము ప్రవక్త జాక్సన్‌కి చెప్పినట్లుగా జాక్సన్ గారే కలను ఈ విషయంలో కనినట్లుగా ఒప్పుకున్నాడు** మరియు నేను బయలుపరచిన జాక్సన్ యొక్క అనేకమైన భిన్నమైన బోధనలే అతడు ప్రవక్తకు విధేయత చూపించలేదు.

**13) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ గారు అబద్ధపు అపొస్తలుడని బ్రూస్ వ్రాయటం చాలా బాధాకరం. అయితే జాక్సన్ గారే అపొస్తలుడని తనకు తానుగా ప్రకటించుకొనలేదు గానీ బ్రాన్‌హాం గారే 1965, ఆగస్టు 1వ తారీఖున జాక్సన్ గారిని ఒక అపొస్తలుడుగా ప్రకటించారు. అయితే బుద్ధిహీనుడైన బ్రూట్‌కి ఈ విషయము తెలియదు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** మిస్టర్ పురుషోత్తం, నీవు చెప్పిన ఆ తారీఖున విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారు, జాక్సన్ గారిని అపొస్తలుడుగా నియమించినట్లు ప్రవక్త యొక్క ఒక్క కొటేషన్ అయినా నాకు చూపించమని అడుగుచున్నాను. **ఒకవేళ నీవు అలా చూపించనిచో అప్పుడు నీ మాటలకు మారుమనస్సు పొందు. జాక్సన్ గారిని బ్రాన్‌హాం గారు ఎన్నడూ ఒక అపొస్తలుడుగా చెప్పలేదు. కావున జాక్సనే తనకు తానుగా అపొస్తలుడుగా ప్రకటించుకున్నాడు.**

**14) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ మరియు ఒమొబొరియొవొ యొక్క ఏడవ ముద్ర మరియు ఏడు ఉరుములు యొక్క కార్యక్రమమును గూర్చి మోసపోవద్దు అని బ్రూస్ వ్రాసినాడు అయితే మాకు ఆమోస్ ఒమొబొరియొవొ గారే ఈ కాలపు నాయకుడు మరియు వర్తమానికుడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** మీరన్నట్లుగా ఒమొబొరియొవొ గారు నిజముగానే ఒక అబద్ధపు అపొస్తలుడు మరియు ఒక అబద్ధపు వర్తమానికుడు. ఎందుకనగా **వధువు ఎత్తబాటులో వెళ్లేంత వరకు జాక్సన్ గారు భూమి మీద బ్రతికే ఉంటారని ఇతడు చెప్పినది ఒక గొప్ప అబద్ధం.** అయితే జాక్సన్ కొన్ని రోజులు క్రితమే చనిపోయారు. ఇటువంటి అబద్ధపు వర్తమానికుడునా నీవు వెంబడించుచున్నది? సిగ్గుమాలిన వాడా. నా సమాధానాలన్నియూ మన చదువరులకు ప్రచురించుము. పిమ్మట నిన్ను నీవు తగ్గించుకొని మారు మనస్సు కూడా పొందుము.

**15) జి.జి. పురు॥ మాట:** అసలు ఉరుములును గూర్చి డాల్టన్ బ్రూస్‌కి ఏమీ తెలియదు. ఏడు ఉరుములు అనగా ఏడు స్వరములు అని ప్రకటన 10:3లో ఉన్నది. "ఆయన ఆర్భాటించినపుడు ఏడు ఉరుములు వాటి వాటి శబ్దములు పలికెను".

★ **<u>E.O.D.H జవాబు:</u>** ఈ విషయంలో దేవుని ప్రవక్త చెప్పినదేమనగా ఏడు ఉరుములు అనగా క్రీస్తు ఆయన

యొక్క రెండవ రాకడలో రావటం. మరియు ఇది ఒక వ్యక్తికి సంబంధించే ప్రత్యక్షత (ఏడుగురికి కాదు) **దేవుని ప్రవక్త చెప్పినదేమనగా ఆ ప్రత్యక్షతను ఒక ప్రవక్త మాత్రమే పొందుకుంటాడు గానీ ఏడుగురు అపొస్తలులు కాదు.** ఒక వ్యక్తి మరియు ఒక ప్రత్యక్షత నీవు ప్రవక్త మాటనునమ్ముచున్నావా లేదా?

★ **ప్రవక్త మాట:** ఆ ఉరుములలో ఏమున్నదో ఎవరికినీ తెలియదు అయితే మనము వాటిని తెలుసుకొనవలసిన అవసరమున్నది. మరియు ఆ ప్రత్యక్షతను పొందుకొనుటకు ఒక ప్రవక్త అవసరం. ఎందుకనగా దేవుడు ఆయన యొక్క లేఖనపూర్వకమైన ప్రత్యక్షతలను బయటకు ఇచ్చుటకు **ప్రవక్త ద్వారా తప్ప** మరియే ఇతర మార్గమూ లేదు. వాక్యము ఎల్లప్పుడూ ప్రవక్త ద్వారా మాత్రమే వచ్చినది. మరియు అలాగే వస్తుంది. ఇది లేఖనములను పరిశోధించుట ద్వారా కూడా ఈ యొక్క దేవుని చిత్తం నిరూపణకాగలదు. (లవొదికయ సంఘ కాలము CAB - 9వ అధ్యా॥ ).

దేవుడు తన యొక్క ప్రత్యక్షతను ఎన్నడూ ఒక గుంపు మనుషులకు పంపి ఒక తరానికి బోధించలేదు. నీవు ఎలా చదువుచున్నావు? **ఏడుగురు మనుష్యులే ఆ యొక్క ప్రత్యక్షతను తీసుకువస్తారు అని మరియు ఏడు ఉరుములు ఏడుగురు మనుష్యులే అని ప్రకటించు ఏ వ్యక్తికి కూడా ఉరుములను గూర్చి అసలు తెలియనే తెలియదు అని అర్థము.** నీవు మరియు ఒమొబొరియొవొ ప్రకటించుకున్నదేమనగా ఏడుగురు మనుష్యులే ఏడు ఉరుములని. **మరియు ఆ ఏడు ఉరుములలో జాక్సన్ అనే ఒక ఉరుము చనిపోయినది.** అయితే మీరు చెప్పిన ఆ ఏడు ఉరుములలో ఒక ఉరుము చనిపోయినది ఇంకా ఆరు మిగిలిపోయినవి. అయితే వారిలో మిగతా వారు వారి మధ్య ఒకరికొకరు పోరాడుచున్నారు. కావున ఇట్టిరకమైన భిన్నమైన బోధనను నమ్ముటకు ఒక నిజవిశ్వాసిని కూడా సంపాదించలేవు. కావున నీవు నీ యొక్క కునుకు మరియు నిద్ర నుండి మేల్కొని వర్తమానము యొక్క సత్యాన్ని అంగీకరించు.

**16) <u>జి.జి. పురు॥ మాట:</u>** ప్రకటన 10:3లో ఏడు ఉరుములు ఏడు స్వరములుగా ఉన్నప్పుడు అవి అబద్ధపు ఉరుములుగా ఉన్నవి అని బ్రూస్ ఎలా చెప్పుచున్నాడు మరియు జాక్సన్ మరియు ఒమొబొరియొవొ కూడా మోసగాళ్ళైన పనివారని బ్రూస్ ఎలా చెప్పుచున్నాడు? ఎందుకనగా డాల్టన్ బ్రూస్ మోసగాడైన పనివాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** ఏడు ఉరుములు ప్రకటన 10:1లో నున్న ఒకే వర్తమానికుని యొక్క గొప్ప శబ్దము నుండి బయటకు వచ్చినవని నీకు తెలియునా? ఒకవేళ ఈ జ్ఞానము లేని నీ యొక్క సిద్ధాంతమే సత్యమైతే అప్పుడు నీవు చెప్పు ఆ ఏడుగురు మనుష్యులు కూడా ఒకే రకమైన ప్రత్యక్షతను గూర్చి మాట్లాడవలెను గదా? గాని వారు అలా మాట్లాడక ఒకరికొరకు పోట్లాడుకొనుచూ ఒకరికొకరు పరస్పర వైరుధ్యముగా మాట్లాడుచున్నారు ఎందుకు? కావున నీవు చెప్పినది తప్పు మరియు ఇది దెయ్యము మరియు నరక అగాధము నుండి వచ్చినది ఇంతకన్నా ఏ సాక్షాధారము కావాలి?

**17) <u>జి.జి. పురు॥ మాట:</u>** జాక్సన్ అనుచరుడైన ఆఫ్రికాకు చెందిన ఆమోసు ఒమొబొరియొవొ అనే వ్యక్తి ఏడవ ముద్రకు సంబంధించి, ఏడు ఉరుములలో ఒక ఉరుమై ఉన్నాడు ఎందుకనగా ఆ గ్రంథమును తినమని ఆ దేవదూత యోహానుకు చెప్పినది గదా కావున ఆ గ్రంథమును తినిన యోహాను మరియు ఉరుము నిశ్చయముగా మా యొక్క ఆమోసు ఒమొబొరియొవొ గారే.

★ **<u>E.O.D.H జవాబు:</u>** ఈ విషయములో నేను బాగా నిశ్చయత కలిగియున్నదేమనగా ఆఫ్రికాకు చెందిన ఒమొబొరియొవొ గారే ఏడు ఉరుములలో మొదటి ఉరుము అని మీ గురువు గారైన జాక్సన్ కూడా ఎన్నడూ చెప్పలేదు. మరియు నీవు ముఖ్య అపొస్తలుడు జాక్సన్ అంటున్నావు మరి ముఖ్య ఉరుము ఒమొబొరియొవొ ఎలా అవుతాడు? నీవు చెప్పే దాంట్లో ఏది నిజం? ఎవరు ముఖ్య అపొస్తలుడు, ఎవరు ముఖ్య ఉరుము? నీ యొక్క బుద్ధిహీనమైన, జ్ఞానము లేని ప్రదర్శన ఏమిటి? వారిలో ఉన్న కొంతమంది అబద్ధపు అపొస్తలులు ప్రవక్త మరణము వరకు బయటకు కనిపించలేదు. ఎందుకనగా ప్రవక్త జీవించి ఉంటుండగా వీరిలో చాలామంది సంఘశాఖలలో ఉండి, అవిశ్వాసులుగా ఉండేవారు కావున ప్రవక్త జీవించి ఉంటుండగానే ఈ ఏడు ఉరుములకు సంబంధించిన ఏడుగురు మనుష్యులు భూమి మీదనే జీవించి ఉండి, అవిశ్వాసులుగా ఉండి మరియు అప్పుడు సంఘశాఖలోనే యున్నారని నీవు చెప్పెదువా? నాకు సమాధానమిమ్ము. నీది ఎంత బుద్ధిలేని మరియు మొద్దుబారిన సిద్ధాంతమయ్యా!

ఒమొబొరియొవొ అను అతడు ఈ కాలపు దైవసంబంధమైన యోహాను కానేకాదు దీనికి నీవు ఏ విధమైన ప్రవక్త

యొక్క కొటేషన్ గాని లేఖనాన్ని గానీ చూపించలేవు. యోహాను దేవుని వాక్యమైన ఆ పుస్తకము తిని అన్ని దేశములకు ప్రవచించవలసియున్నాడు. అయితే మీ యొక్క ఒమొబొరియొవొ మాత్రం అన్ని దేశములకు భిన్నమైన, అబద్ధ బోధలను ప్రవచిస్తూ ఉన్నాడు. ఎందుకనగా ఎత్తబాటు వరకు జాక్సన్ గారు భూమి మీదనే ఉండి మృతి చెందడు అని ఒమొబొరియొవొ ముందు ప్రకటించి, ప్రచురించియున్నాడు అయితే ఎత్తబాటుకు ముందుగానే జాక్సన్ మరణించడంతో ఒమొబొరియొవొ అబద్ధీకుడు కావున అతడు దైవ సంబంధమైన యోహాను స్వరం (John the Divine ) గా ఎలా ఉండగలడు? అతనిది యోహాను స్వరం కాదు గాని దెయ్యపు స్వరమైయున్నది (Voice of the Devil) ఎందుకనగా అతనిపైన దెయ్యపు ఆత్మ పనిచేయుచున్నది. అని తెలుసుకో Mr. పురుషోత్తం.

18) **<u>జి.జి. పురు॥ మాట:</u>** ఏడు ఉరుములలో మొదటి ఉరుము మా ఆమోసు ఒమొబొరియొవొ గారే ఇది 100 % నిజం ఎందుకనగా ప్రవక్త ఏడు ఉరుములను గూర్చి చెప్పాడా? చెప్పలేదు. బైబిల్‌లో వ్రాయబడని ఏడు ఉరుములను గూర్చి ప్రవక్త ఎట్లు చెప్పగలడు అయినా ప్రతీ దానికి ప్రవక్త, ప్రవక్త అనడం సరియైనది కాదని ఈ డెవిల్‌టన్ బ్రూస్ గ్రహించాలి.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** నీ యొక్క సిద్ధాంతం నూటికి నూరు శాతం అబద్ధం ఎందుకనగా ఏడు ఉరుములను గూర్చి దేవుని ప్రవక్త చెప్పలేనప్పుడు, జాక్సన్ గాని, ఒమొబొరియొవొ, రిచర్డ్ గాన్ గానీ మరియు ఇతర ఏ అబద్ధపు బోధకులు కూడా చెప్పలేరు ఎందుకనగా వారు విల్లియం మారియన్ బ్రాన్‌హాం గారి కంటే గొప్ప ఆత్మ సంబంధులేమీ కాదు కదా మరియు నీవు కూడా. కావున ఇది ఒక అసత్య సిద్ధాంతం.

19) **<u>జి.జి. పురు॥ మాట:</u>** మా, ఈ ప్రత్యక్షతలు పాతాళము నుండి మరియు దెయ్యము నుండి వచ్చినవని కావున ఇవి భిన్నమైన బోధనలని ఈ డెవిల్‌టన్ బ్రూస్ వ్రాసాడు. అయితే ఇతడు నేను వేసిన సవాలుకు ఎటువంటి సమాధానం చెప్పక పిరికి వాడిగా మౌనముగా ఉన్నాడు.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** నేను నీ యొక్క బుద్ధిహీనమైన సవాలులు నా దగ్గరకు వచ్చినపుడు వాటన్నింటికీ ప్రతిస్పందించి సమాధానమిస్తున్నాను మరియు భవిష్యత్తులో కూడా ఇస్తూనే ఉంటాను అయితే నీవు ఒక్క విషయం తెలుసుకో, నీ యొక్క బోధనలన్నియు భిన్నమైనవి, బుద్ధిలేనివి, ఆధారములేనివి మరియు అబద్ధాలు, అసత్యాలు. మరియు నేను పిరికి వాడిని కాదు గానీ నేను ఒక విశ్వాస వీరుడను మరియు నీ యొక్క సమస్త సవాలుకు ప్రతిస్పందించి, నీ యొక్క మాటలు అబద్ధమని నిరూపిస్తూ నా యొక్క ప్రచురణలో వీటిని ప్రచురిస్తాను.

20) **జి.జి. పురు॥ మాట:** విల్లియం బ్రాన్‌హాం గారు తెల్లజాతివాడైన యాపెతు సంతానానికి చెందిన వాడు కావున యాపెతు సంతతివాడైన, తెల్లజాతి వ్యక్తియైన జూనియర్ జాక్సన్ గారిని అపొస్తలునిగా నియమిస్తే దానిని కాదనడానికి సాతాను అనుచరుడైన బ్రూస్ ఎవరు?

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** తెల్ల జాతి అయితే ఏంటి అదిమనకు ఏమి చేయబోతున్నది? ఒమొబొరియొవొ మొట్టమొదటి, ముఖ్య ఉరుము అని నీవు ప్రకటించావు అయితే అతడు నల్లజాతి వాడు. మరి అతనిని ఎవరు నియమించారు? ఈ విషయాలను నిరూపించుటకు లేక మాకు జ్ఞానము కలుగజేయుటకు నీ వద్ద ఏమీ లేదు గనుక మారుమనస్సు పొందుము. నీ మాటల ద్వారా నీకు నీవు గానే మూఢునిగా తయారుచేసుకొనుచున్నావు.

21) **<u>జి.జి. పురు॥ మాట:</u>** తెల్లవాడైన జాక్సన్‌గారి ద్వారా, నల్లజాతి, హాము సంతతివాడైన ఆమోసు సేగన్ ఒమొబొరియొవొ గారికి వర్తమానకొనసాగింపును, అప్పగించినది కూడా నూరు శాతం నిజమే. ఇది గ్రుడ్డి వాడైన బ్రూస్‌కి తెలియదు. ఏప్రిల్ 24, 2004 న బ్రదర్ ఆమోసు గారు, జఫర్‌సన్ విల్‌లోనున్న జాక్సన్ గారి ఫెయిత్ అసెంబ్లీలో జరుగుచున్న మీటింగులకు ముందుగా ప్రవచనం వచ్చినది. అది ఆమోసు గారిని గూర్చి వచ్చినది. ఆమోసును నేను ఏర్పరచుకొన్నాను, ఇతడు నా పాత్ర, ఇతని కాలములోనే వధువు ఎత్తబడుతుంది అనే ప్రవచనం వచ్చినది.

⋆ **<u>E.O.D.H జవాబు:</u>** అనుభవాలు అనేకమైనవి ఉండవచ్చు గాని వాటి వెనుక వాక్యము యొక్క మద్ధతు ఉండాలి గదా **ఎందుకనగా వధువు ఎత్తబాటులో వెళ్లేంతవరకు జాక్సన్ గారు బ్రతికివుంటారని ఒమొబొరియొవొ చెప్పలేదా?** మరి జాక్సన్ గారు చనిపోయారు కావున ఒమొబొరియొవొ అను ఇతడు ఒక అబద్ధ అపొస్తలుని ద్వారా, ఒక అబద్ధపు ప్రవచనం ద్వారా నియమించబడ్డాడు గనుక కావున ఒమొబొరియొవొ జీవించి ఉండగా అతని దినాలలోనే ఒకవేళ ఎత్తబాటు

వచ్చినచో ఒమొబొరియొవొ మాత్రం ఎత్తబాటులో వెళ్లక భూమి మీదనే ఉండిపోతాడు (అతని అబద్ధము గూర్చి మారుమనస్సు పొందనిచో) భిన్నమైన బోధనలు అనేవి ఏ వ్యక్తిని కూడా ఎత్తబాటులోనికి తీసుకొని వెళ్లలేవు గానీ వారి యొక్క ఆత్మలను దించబాటులోనికే తీసుకొని వెళ్తాయి.

**22) <u>జి.జి. పురు॥ మాట:</u>** ప్రవచనం వచ్చిన తరువాత, జాక్సన్ గారు లేచి ప్రజలందరి ముందు ఆమోసు గారి భుజములపై చేతులు వేసి, ఆమోసుగారి పరిచర్యను గూర్చి చెప్పి, అపొస్తలుల కార్యముల గ్రంథానికి ముగింపు అధ్యాయం ఇతడే వ్రాస్తాడు. అని చెప్పి జాక్సన్ గారు తన నడుమునకు ఉన్న బ్యాటరీని ఆమోసుగారి నడుమునకు పెట్టి, తన చేతిలో ఉన్న మౌత్ పీస్‌ను ఆమోసుగారికి అప్పగించినాడు.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** అయ్యా పురుషోత్తం గారు, మీరు ఆ తరువాత భాగాన్ని కొనసాగించలేదు **<u>జాక్సన్ గారు ఎత్తబాటు వరకూ జీవించి ఉంటారని పిమ్మట ఆమోసు ఒమొబొరియొవొ గారు చెప్పారు అయితే జాక్సన్ గారు నిద్రించారు. కావున జాక్సన్ గారు తన నడుముకు ఉన్న బ్యాటరీని మరియు మౌత్‌ను ఒక అబద్ధ ప్రవక్తకు (ఒమొబొరియొవొ) కు అప్పగించాడు. .దానితో కథ ముగిసినట్లే.</u>**

**23) <u>జి.జి. పురు॥ మాట:</u>** అప్పుడు బ్రాన్‌హాం గారు 1963 జనవరి 15వ తేదీన ప్రసంగించిన వర్తమానం, "అంత్య దినములలో దేవుని మార్గములను గైకొనుట" అను వర్తమానములో చెప్పినది. వర్తమానము, ఈ దేశము నుండి మరొక దేశమునకు వెళ్తుంది. ఈ జాతి నుండి మరొక జాతికి వెళ్తుంది, అని చెప్పిన ప్రకారము, వర్తమానము అమెరికా దేశము నుండి ఆఫ్రికా దేశమునకు, తెల్లజాతి నుండి నల్లవారి వారికి వర్తమానం వచ్చినది. ఇక్కడ నుండి తెల్లజాతి వారి పరిచర్యముగింపబడి నల్లజాతివారి పరిచర్య 2005 నుండి ప్రారంభం అయినది.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** నీవు చెప్పిన ఈ యొక్క అబద్ధమునకు నీవు చెప్పినట్లుగానే ప్రవక్త చెప్పినచో అప్పుడు ప్రవక్త కొటేషన్‌ను చూపించమని నేను నీకు సవాలు చేస్తున్నాను. మరి మిగతా జాతుల వారు కూడా తాము కూడా ఉరుములమని ప్రకటించుకొనుచున్నారు మరియు ఉరుముల అపొస్తలులమని సింగపూర్ నుండి మరియు ఆసియా దేశము నుండి ప్రకటించుకొనుచున్న వారి సంగతేంటి? అయితే దేవుడు మిగతా జాతీయుల యొక్క ఉరుములను కూడా ప్రారంభించాడని అర్ధమా? నీవు నీ బుద్ధిహీనతను నాకు అంటగట్టావు కానీ నేను నిరీక్షణతో దాని నుండి బయటకు వచ్చాను. అనేక మందిని విడిపించుచున్నాను. నేను సువార్త వర్తమాన పక్షముగా సమస్త ప్రపంచముతోనూ పోరాడుచున్నాను మరియు గత నలభై ఆరు సంవత్సరములుగా వాక్య ఆధారముతో ఏ ఒక్క వ్యక్తి కూడా నన్ను ఓడించలేకపోయాడు కావున నేను ఇంత వరకూ విజయం సాధిస్తూ వచ్చాను.

**24) <u>జి.జి. పురు॥ మాట:</u>** ఈ తెల్లజాతి వారి నుండి నల్లజాతి వారికి వర్తమానం వెళ్తుంది. అని బ్రాన్‌హాం గారు చెప్పారు కదా! బుద్ధిహీనుడైన బ్రూస్ సమస్త దేవుని ప్రవక్త వర్తమానములనుండి గాని ఏ ఒక్క ఆధారము కూడా లేదని చెప్పడం బ్రూస్‌కసలు వర్తమానం తెలిస్తేగదా.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** No, లేదండి, ప్రవక్త అలా ఎన్నడూ చెప్పలేదు ఆయన చెప్పినదేమనగా ఈ సువార్త సకల జనులకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటించబడును అటు పిమ్మట నల్లజాతి కాని మోషే మరియు ఏలియాలకు అప్పగించబడుతుంది.

**25) <u>జి.జి. పురు॥ మాట:</u>** కావున సాతాను అనుమతితో సర్వలోకమోసగాడైన అపవాది కుమారుడైన డెవిల్‌టన్ బ్రూస్ సమస్త వర్తమానమునూ పతనము చేయుటకు అబద్ధాలు ప్రకటిస్తున్నాడు.

✶ **<u>E.O.D.H జవాబు:</u>** నీ యొక్క పత్రికలన్నింటిలో కూడా నేను ఒక్క అబద్ధము కూడా చెప్పినట్లుగా నిరూపించలేకపోయావు మరియు చివరగా నీ యొక్క వ్రాతలే అబద్ధమని నిరూపించబడినవి మరియు సమస్త వర్తమాన ప్రపంచమును నాశనము చేయుచున్నది నేను కాదు గానీ జాక్సన్ మరియు అతని యొక్క వర్తమానమే. ఎందుకనగా ప్రవక్త యొక్క సిద్ధాంతాలైన సంఘక్రమము, వివాహము మరియు పరిత్యాగము మొదలగు ప్రవక్త యొక్క సిద్ధాంతాలను జాక్సన్ ఎదిరించి వర్తమాన ప్రపంచమును నాశనం చేస్తున్నాడు. అయితే నేను ప్రవక్త చెప్పిన సిద్ధాంతాలను పట్టుకొని, ప్రవక్త పక్షమున పోరాడుచున్నాను (ఇప్పుడు చెప్పు ఎవరు వర్తమాన ప్రపంచమును నాశనము చేయుచున్నారో?).

**26) జి.జి. <u>పురు॥ మాట:</u>** యోహాను 21:22 "నేను వచ్చువరకు అతడుండుట నాకు ఇష్టమైతే అది నీకేమి" కావున వాక్య ప్రకారముగా ప్రభువు వచ్చువరకు యోహాను తప్పక ఉండాలి అనగా రెండవ రాకడలో మరలా యేసుక్రీస్తు వచ్చువరకు యోహాను ఉండాలి గదా కావున ఆ యోహాను గారు మా యొక్క ఒమొబొరియొవొ గారే అయితే అది భిన్నమైన బోధ అని దౌర్భాగ్యుడైన డాల్టన్ బ్రూస్ వ్రాశాడు.

★ **<u>E.O.D.H జవాబు:</u>** Mr. పురుషోత్తం నీవు ఒక విషయం గుర్తుంచుకో అదేమనగా ప్రభువు రెండవ రాకడలో వచ్చువరకు ఒమొబొరియొవొ జీవించి ఉంటాడని మరియు ఇది వాక్యము ఇలా చెప్పుచున్నదని నీవు చెప్పుచున్నావు. అయిదే ఇదే విషయము జాక్సన్ గారిని గూర్చి కూడా ఒమొబొరియొవొ ఇలా చెప్పి అబద్ధీకుడని నిరూపించబడ్డాడు.

నీవు చూపించిన ఆ యొక్క లేఖనము యోహాను గానీ లేక ఇంకో వ్యక్తి గానీ క్రీస్తు రెండవ రాకడలో వచ్చువరకు జీవించి ఉంటాడని భావము కాదు. ఇప్పుడు నేను ఇచ్చట ఆ లేఖనాన్ని వ్రాస్తున్నాను అయితే దీనికి నీవు మరియు దైవసంబంధమైన యోహానుగా చెప్పుకొనుచున్న అతడు కూడా తప్పుడు భావము చెప్పి వేరొక భిన్నమైన బోధనలను తయారు చేస్తూ ఉన్నారు.

యోహాను 21:22-23 "యేసు వచ్చువరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమి? నీవు నన్ను వెంబడించుమనెను కాబట్టి ఆ శిష్యుడు చావడను మాట సహోదరులలో ప్రచురణమాయెను. <u>అయితే చావడని యేసు అతనితో చెప్పలేదుగానీ</u> -నేను వచ్చువరకు అతడుండుట నాకిష్టమైతే అది నీకేమని చెప్పెను".

★ ఇచ్చట లేఖనాన్ని జాగ్రత్తగా గమనించావా? ఎందుకనగా చావడని యేసు చెప్పలేదు గాని (**<u>Yet Jesus said not unto him, he shall not die but</u>** ) అనగా ఆ విషయమును శిష్యులు తప్పుగా అర్ధము చేసుకొని (నీవలె) వారికి వారే ప్రచారం చేసుకున్నారు. నీవు ఇప్పుడు చేస్తున్నట్లుగానే. అయితే యేసు అలా చెప్పలేదు గానీ దేవుని వాక్యాన్ని నీవు తప్పుగా అనువదించావు.

**27) జి.జి. <u>పురు॥ మాట:</u>** కావున బ్రూస్ యొక్క వ్రాతలను బట్టి అతనికి పూర్తిగా బోధ తెలియదు కావున చదువరులారా మీరే గమనించండి.

★ **<u>E.O.D.H జవాబు:</u>** నా యొక్క బోధలన్నీ ఈ భూమి మీదనున్న అతి పెద్ద, పెద్ద భిన్నమైన బోధకులను సహితం బయలుపరిచినవి ( నా యొక్క E.O.D.H పుస్తకాలు 1-20 వరకు చూడు). నా యొక్క బోధలు నీ యొక్క గురువును కూడా బయలుపరిచినవి, ఇప్పుడు నిన్ను కూడా మరియు వర్తమానం యొక్క **నిజ విశ్వాసులంతా** నా బోధను చదివాక ఇదే విషయాన్ని ఒప్పుకుంటారు కూడా. అయితే నీవు మాత్రం దీని తర్వాత అందరిముందు సిగ్గుపర్చబడతావు మరియు నీ యొక్క తప్పిదాలను నిజాయితీగా ఒప్పుకొనుటకు బదులుగా మరలా నీవు మరియొక నీ గొప్ప బుద్ధిహీనమైన సువార్త (Great foolish Gospel)ను ప్రచురించుట అనేది నీ యొక్క నిజాయితీరాహిత్యమునుకు గురుతు. మారుమనస్సు పొందుము. ఆమేన్!

**-పాస్టర్ డాల్టన్ బ్రూస్**

..................................................................................................................................

✶ *These Books Are written by the author* ***Pastor Dalton Burce*** *and distributed by* ***Pastor Dalton Bruce****, so please send all your questions and comments directely to the author and not to the translator*

Bethel (The house of God)
Calcutta Road No.2, P.O.Box: 238.
**Freeport, Trinidad, West Indies.**
Fax: 18686360454/ Tel: +18686793281.
E-mail: mountainspring_@hotmail.com
website: www.bethelthehouseofgod.net

-------------------------------------------------------------------

✶ తెలుగులోనికి అనువదించిన వారు:-

**-పాస్టర్: డి. జె. ఎబినేజర్**

ప్రభువైన యేసుక్రీస్తు సంఘం. **పాతబొబ్బిలి** (PO),

**విజయనగరం ( జిల్లా)**, Pin: 535 573

Cell :9494238357